Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

Kavita Series No. 1.

Prabodha Chandrodayam.

Translated into Telugu

By

Akundy Vyasamoorty Sastry,

Senior Pandit, Arts College, Rajahmundry.

015,2a2,1
35B1

COCANADA:

SUJANARANJANI PRINTING WORKS.

1911.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

015,2a2,1 8110
35E1

Akundy Vyasamoorty
Shastri, Tr.
Prabodha Chandro-
dayam.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

015,2a2,1
35E1 8110
Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

015,2a2,1 8110
35E1

Akundy Vyasamoorty Shastri, Tr.
Prabodha Chandrodayam.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

C. 229
जंगमवाड़ी मठ काशी

కవితానుబంధము. 1.

శ్రీకృష్ణమిశ్ర మహాకవి ప్రణీత

ప్రబోధచంద్రోదయనాటకాంధ్రము.

రాజమహేంద్రవర సర్వకళాశాలా సంస్కృత ప్రధానోపాధ్యా
యాకుండి వ్యాసమూర్తిశాస్త్రి
విరచితము.

కాకినాడ,
సుజనరంజనీముద్రాక్షరశాల.
1911
వెల 0-8-0

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

015,2n2,1
35 EL

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. ....8110..................

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ప్రబోధ చంద్రోదయమున వచ్చు పాత్రములు.

సూత్రధారుఁడు—ప్రధాననటుఁడు.

నటి—సూత్రధారుని భార్య.

గోపాలుఁడు—బ్రాహ్మణుఁడు, చేదిరాజ పరాజితుఁడు చంద్రవంశ్యుఁడునగు కీర్తివర్మమహారాజునకు సహాయుఁడై దిగ్విజయము చేసి శాంతినొందికృష్ణమిశ్రవిరచిత ప్రబోధ చంద్రోదయమాడ నాజ్ఞాపయిత.

శూరుఁడగు గోపాలునకుఁ దాపసునకువలె శమ మెట్లుసంభవించెనని యడుగఁ " ప్రకృతి శాంతమగు బ్రహ్మతేజము నిమిత్త వశమున వికృతి నొందినను మఱి సాజమగు శాంతినె పొందును. సముద్రము విలయవాయువునఁబొంగి మిన్నుముట్టినను స్వభావమునె చెందినట్లు పరశురామాదులవలె నారాయణావతారులగునట్టి వారు ప్రయోజనాంతమున సహజ శాంతినె పూనుదురు ,, అను నీసంవాదమున నద్వితీయమగు బ్రహ్మము, మాయ న్వివిధజగముగఁదోఁచినను, స్వతోఽవికృతమెయను కావ్యార్థము సూచితమయ్యెను.

సత్యజ్ఞానానందాత్మకము బ్రహ్మ మవ్యవహార్యము.

అదియే ఈశ్వరుఁడు—పురుషుఁడు

మాయ—ఈశ్వరుని భార్య

మనసు—ఈశ్వరుని కుమారుఁడు

ప్రవృత్తి
నివృత్తి } మనసు భార్యలు.

ప్రవృత్తియందుఁబుట్టినవారిలో మహామోహుఁడు—రాజు

మిథ్యాదృష్టి—మోహునిరాణి

కాముఁడు—మహామోహుని ప్రధానమంత్రి

రతి—కాముని భార్య

నివృత్తిసంతానములో వివేకుఁడు—రాజు

మతి—వివేకుని భార్య

దంభుఁడు
అహంకారుఁడు } మోహుని భృత్యులు.

చార్వాకుఁడు—దేహాత్మవాది

అసత్సంగుఁడు—మహామోహరాజసేవకుఁడు

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

జాల్మ్రుఁడు—మదమానులు మోహరాజునొద్దకుఁబంపినదూత
క్రోధుఁడు } మోహుని భృత్యులు
లోభుఁడు }
హింస—క్రోధుని భార్య
తృష్ణ—లోభుని భార్య
విభ్రమావతి —మిథ్యాదృష్టి సఖి
దిగంబరుఁడు—శరీర పరిమాణాత్మవాది
శ్రద్ధ—తామసి
భిక్షువు—క్షణిక విజ్ఞానాత్మవాది
శ్రద్ధ—తామసియే
కాపాలికుఁడు—బ్రహ్మహత్యాసురాపానాదిపాతకరతుఁడు. శివసారూప్యవాది.
శ్రద్ధ—రాజసి
శాంతి—సాత్త్వికశ్రద్ధకూఁతురు
కరుణ—శాంతిచెలికత్తె
సాత్త్వికశ్రద్ధ; విష్ణుభక్తి; నిష్కామధర్మము; మునులహృదయము లాశ్రయింతురు. వివేకఫలము కలుగును.
మైత్రి—కరుణాముదితోపేక్షలకుఁ జెలికత్తె
వస్తువిచారుఁడు—కామప్రతిపక్షుఁడు-
క్షమ—క్రోధసంహారిణి
సంతోషుఁడు—లోభప్రతిభటుఁడు
వ్యాససరస్వతి—భగవద్గీత, బ్రహ్మసూత్రములు
విరక్తి—నివృత్తి వృత్తి
తర్కుఁడు—ప్రమాణానుసారి యుక్తి
ఉపనిషత్తు—వేదాంతవిద్య
పురుషుఁడు—శారీరకుఁడు
గీత—ఉపనిషత్ప్రవృత్తి
నిదిధ్యాసనము—వేఱుతలంపులచే నడపఁబడని బ్రహ్మముతలఁపు
విద్య—"బ్రహ్మముకలదు" అను నప్రత్యక్షజ్ఞానము
ప్రబోధము—"నేఁబ్రహ్మము" అను సాక్షాత్కారము. అపరోక్షజ్ఞానము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శ్రీ

వ్యాసేశ్వరాయనమః.

ముఖపత్త్రిము.

మ. అనుపాస్యంబు సదేకచిత్సుఖ మనాఖ్యారూపకర్మంబు, మా
యను బ్రహ్మచ్యుత శంకరాంబుచరరామాద్యద్భుతానంతపా
వన దివ్యామల నామరూపములఁ దాల్పఁ, న్నమ్మురక్షింప, మా
కనుసంధానజపస్తవార్చ్యములు కావా ? శక్యమైనంతయేఁ.

శా. ఏమీ శిష్యుఁడ ; మీరుమాకుగురు ; లంచేవారికిందోఁచులా
గామోదంబునఁ బాదసేవకత, వేదాంతాది సంశిక్ష, మీ
నామానుస్మరణ స్వరూప పరిచింతల్మాక కార్యంబులే
శ్రీమద్వేదుల సోమనాథగురుమూర్తీ సాంబమూర్తీనమః.

తే. గీ. కృష్ణదామోదర వరాహకృత్యనామ
రూపములు నెల్లవారల పాపమడఁచు ;
నన్యకృత్యాదు లెట్టివియైనఁ దెలియఁ
గానొనర్చిన కృతియది గాదెవికృతి.

క. శ్రీమత్కేసినకుర్తి పు
రీమందిర బ్రహ్మసూత్రి కృద్వ్యాసేశా
వామార్ధరామ వినుమా
సామప్రియ మత్ప్రబోధ చంద్రోదయముఁ.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శ్రీ

ప్రబోధచంద్రోదయనాటకము.

ప్రథమాంకము.

చ. ద్యుమరుదినాంబు భూమయముదోఁచు జగత్త్రయి దేనియందబో
ధమున, దినాంతగోష్ణ కరధామమున న్జలపూరమట్లు ; త
త్త్వమెదియెఱుంగ, మాల్యమునఁ ద్రాఁచువలె న్మశిమాయు; ముద్ఘనం
బమలము స్వప్రకాశకము నామహసెన్నెద మాత్మరూపమున్.

గ. వెండియు.

మ. ముని, ప్రాణమ్ము, సుషుమ్న, బ్రహ్మసుషిరమ్మున్ దాఁటనడ్పం, బ్రశాం
తినిజెందన్మది, దాస్ఫురించు ప్రమదోత్తేజమ్ము చంద్రార్ధజూ
టుని ఫాలాక్షి నెపమ్మునం బ్రకటితాటోపమ్మునాఁ జెల్లి, యీ
యనృతమ్ము జడమున్వసత్యతఁ జతిన్వ్యాపించుచు న్మించెడిన్.

గ. (నాందిముగించి, సూత్రధారుఁడు రంగముచొచ్చి యిట్లనియె.) సంగ్రహముగ సంభాషించెదను. ఎల్లమండలాధిపతులు తమతలల బొమిడికపు మానికముల వెలుఁగుగుముల నివాళించు నడుగుదమ్ములును, గడిఁదిమార్తుర వెడంద యెడందలం బగిలించుటం బ్రకటంబగు నరసింహరూపంబును, నెఱమగలగు పుడమిఱేఁడుల గమియ

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ను ప్రలయంపుఁగడలి మునిఁగిన ధరనుద్ధరించుట నాదివరాహ రూపంబును, నలుఁగడలను నెగలాండ్రచెవుల రవణంబులగు కీరితి తీవ చివురాకులును, దచ్చికడల యేఁనుగులు కైతాళములంబోలు జాఁనుగులు విసరఁగడువడిఁ బొడముపెనుగాలి నటించి ప్రతాపంపు టగ్గియు, దొరలేని సిరియుఁగల కోపాలుంను నన్నాజ్ఞాపించె, ఎట్లన. « ఇంతదనుక మాకత్యంత మిత్రుండగు నీకీర్తివర్మమహారాజునకు దిగ్విజయమునఁ దోడుపడుట నుద్రేకమునొందిన కామక్రోధాదు లం బలుతెఱంగులగు ననిత్యసుఖము లనుభవించుట, బ్రహ్మానందా నుభవములేమి దినములు మలినములువలె గడచెను. ఇప్పుడు మా కుఁ దీఱుబడియె. ఏల.

సుగంధి. ఈక్షుమేళు దుర్విపక్షులెల్ల సంక్షయింప, స
ద్దక్షమంత్రి రక్ష, భూమి తద్దసౌఖ్యమొంద, భూ
రక్షిమాళి మాల్యపూజ్య రాజ్యమక్షతంబుగా
దీక్షఁజేసి సాజముం దితిక్షఁజెందఁ జెల్లదే.

కావున నేనిప్పుడు శాంతరసప్రధానమగు నాటకమాడించి యుల్లాసము నొందఁగోరుచున్నాను. కాఁబట్టి పూజ్యులగు కృష్ణమిశ్రులురచించి, ముచ్చనీకొసంగిన ప్రబోధచంద్రోదయమను నాటకము నీమహారా జునెదుట నాడుము. ఈమహారాజును సభవారును నానాటకమును జిత్తగింప ముచ్చటపడుచునే యున్నారు. (అని) కనుక నేనిప్పుడింటి కిఁబోయి, యిల్లాలింబిలుచుకొనివచ్చి నృత్తగీతవాద్యములఁ జరపె దను (తిరిగి తెరవంకఁజూచి) సాధ్వీ! యిటురమ్ము. (ఆటకత్తె రంగము చొచ్చి పలుకుచున్నది) ఇదిగోవచ్చినాను. నడుపవలయు పని యా నతిమ్ము.

సూత్ర—ప్రాణనాయికా? నీవె యెఱుఁగుదువు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మ. త్రిజగత్సుప్రథితప్రతాపశిఖిహేతిప్లుష్టవిద్విణ్ణృప
వ్రజసేనావిపినుండు, మైత్రినసిమాత్ర, స్కీర్తివర్మప్రభు
న్నిజరాజ్యస్థిర పట్టభద్రుమరలన్గీలించి, గోపాలుఁడ
ద్విజవర్యుండురుకీర్తికార్తిక సితత్విణ్మూర్తి, పొల్చుఁ ధరన్.

మఱియు.

ఉ. ఆలమునన్ని శాట లలనాహత మర్త్యకపాల తాళసం
మేళనమున్, గుహాయిత సమీరపరిశ్రుభి తేభకుంభ వా
చాలనమునఁ బ్రవంబుగఁ బిశాచికలాడుచుఁ బాడుచుండు గో
పాలుని సజ్జనాలిపరిపాలుని నేఁడును నుస్మదంబునన్.

మరల శాంతిమార్గమవలంబించిన యాఘనుండు చక్కఁగఁ దనకుఁ బొడ్దుపోకకుఁ బ్రబోధ చంద్రోదయ నాటకమాడ మనకు సెలవొసంగె, కనుక వేషములుగట్ట నటులఁ బనుపుము.

ఆటకత్తె—(ఆశ్చర్యముతో) అవురవుర!! ఆర్యపుత్త్రా, ఎతఁడట్లు తన చేయి యుదుటున మగఁటిమినెల్ల నేల తాలుపులగుంపులు వగుల, తెగనిండ దిగిచిన దిటపువింటఁదఱుచుగఁ గురియునంప జడుల సడలుతురికి తరఁగలును, ఎడలేకపడు వాఁడిములుకుల వేనవేలఁ జెదరు పెద్దయేనుంగు నడకొండలును, నెల్లకడలం గనుపట్టుదండి వలకేలు తరిగొండ తాఁకునఁ దిరుగుడువడు కాలఁదినీరునుగల కర్ణునిదడపుఁ బాలకడలిందరిచి వెన్నునివలెఁ గలనిగెలుపు లచ్చింగైకొనియె. నామేటిమగని కిపు, కెల్లజడ దారులుమెచ్చు నిట్టిమొనరుపెట్టుకలిగినది.

సూత్ర—సాధ్వీ! స్వభావమున శాంతమగు బ్రహ్మతేజ, మేదేని కారణముకలిమి, వికృతినొందినను, మరలఁ బ్రకృతినె చెందును. ఏలయన, ఎల్లనేలమేలికలకుఁ బ్రళయకాలానలమువలె వెఱ

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

పుమొలపించు చేదిరాజడంచిన చంద్రవంశపురాజుల దొరతన
ముమరల నిలుపుటకె యీయన కీర్క్రోధావేశము కలిగినది.

తే. గీ. పొంగి పరిశయానిలమున, నుత్తుంగశైల
శృంగసంగత రంగత్తరంగ కలిత
మామహోదధి కెప్పటియట్లె మరల
స్థైర్యమర్యాదలును బ్రసాదంబుఁ గనమె.

ఇంకను—బ్రాణిరక్షణ మొనరింప నైశ్వర్య సంపూర్ణుఁడగు నారాయ
ణుని యవతారములైన యట్టిశౌర్యాలంకారులగు పురుషులు
భూమింబుట్టి, యాపనిముగించి మరల నెమ్మదినె పొందుదురు.
ఇందులకునీవిప్పుడుపరశురాముని నెదృష్టాంతముగఁజూచుకొమ్ము.

చ. ఇరువదియొక్కమాఱు ధరణీశుల స్త్రీశిశువృద్ధయుక్తుల
న్బరుషరటత్కుఠారవినిపాతమునన్విదళించి, భూరిమాం
సరుధిరకర్దమాంబునది స్నానమొనర్చి భృగూద్వహుండు భూ
భరమడఁగించి, శాంతతఁ దపంబులఁ బొందఁడె ? చెందడేకృపన్.

అట్లె యీయనయు నవతార ప్రయోజనము సాధించి యిప్పుడుపశమ
వంతుఁడయ్యెను. ఇంతయేగాక, ఏతఁడు

తే. గీ. కర్ణునిర్జించి బలసముదీర్ణునాజి
జగతి, గోపాలు డద్భుతోత్సాహశాలి
భూపుశ్రీకీర్తివర్మ నభ్యుదితుఁజేసె
మోహుఁగెలిచి వివేకుండు బోధుఁబోలె.

(తెరలో) ఆ. పాపాత్మా. నటాధమా. మేము ప్రాణములతోనుండఁగా
మాపరిభువగు మహామోహుని వివేకుఁడు గెలుచుననుచున్నా
వేమిరా.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

సూత్ర—(భయముతోఁజూచి జ్ఞప్తిఁదెచ్చుకొని)

చ. ఉదుటు పిసాళి చన్నుగవ నొత్తుచు మై, పులకించు చేతుల
న్ముదిత కవుంగలింప రతి, మోహనరూపవిలాస సంపద
న్మదముజగమ్ములొందఁగ, నమంద మదమ్మునఁ గన్నులెఱ్ఱగా
నిదెయరుదెంచెఁ గాముఁడిపుడిక్షుశరాసన సంహితాస్త్రిఁడై.

నానాటకితఁడు గినిసినట్టును గనఁబడుచున్నాఁడు. కావున మనకిందుం
డి తొలంగుటయే మేలు. (అని వెడలిరి. ప్రస్తావన ముగిసెను.)

(తరువాత వెనుక వర్ణించినట్టె, కాముఁడునురతియుఁబ్రవేశించుచున్నారు)

కాముఁడు—కోపముతో ఆ! పాపా! నటాధమా! నేము ప్రాణము
లతోనుండ మాప్రభువగు మహామోహుని వివేకుఁడు గెలుచు
ననుచున్నావేమిరా. (అనివా(కుచ్చి) వినుర. ఓరితుచ్ఛుఁడ.

తే. గీ. ఎంతదడవు నాట విందీవరాక్షుల
చక్షురంతతీక్ష్ణ సాయకమ్ము
లంతతడవె బుధులకైన శాస్త్రిజ్ఞాన
మెడఁదఁగు దిరిదురిత మడఁపనోపు.

చ. పొలుపగుహర్మ్య, మచ్చలలఁబోలు నపూర్వమృగాక్షులు, న్మదా
లులు రొదసేయు తీవపొదలు, న్విరజాజులతావిఁ దన్పుగా
డ్పులు, జలివెల్లువెల్లునిశలు, న్సఫలాస్త్రిము లబ్బనాకు నే
వలన బలే వివేకజయవార్త; ప్రబోధముపుట్టునెందు; పో.

రతి—ఆర్యపుత్రా మహామోహ మహారాజునకు వివేకుఁడు ప్రిబల
శత్రువని తలంచుచున్నాను.

కాముఁడు—ప్రియురాలా ఏలనీకు వివేకునివలన భయము. స్త్రీలకు
భయము సహజముకాన నింతమాత్రమునసనె, కలిగినది. అర
యు మరయుము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

తే. గీ. అమ్ములును విల్లుఁగుసుమమయమ్ము; లైన
నమ్మసుందరి, నాశాస నమ్మమీఱి
నెమ్మదిని జెందలేదీజగమ్ము, సామ
రాసురమ్ము క్షణమ్ము సత్యమ్ము సుమ్ము.

అదియుక్తమె—

ఉ. కాఁడె? విధాత కూఁతు పతి; కాఁడె సురేంద్రుఁడు పుంజహల్యకు;
న్గాఁడె సుధాంశుఁ డాత్మగురుకాంతకు: గాముకుఁ; డింకనన్యుఁడె
వ్వాఁడపథంబు నందిడఁడు పాదము నాభుజశక్తి; నేమిచే
కూడెడు వెట్టిగొల్వ, జనకోటుల, హానిమదస్త్రిపాళికిన్.

రతి—ఆర్యపుత్రా అదినిజమె అయిన, నాయనకు యమాదులైన మహా
బలులగు మంత్రిలున్నట్టువినికి. బలవత్సహాయ సమృద్ధిగల
శత్రువునకు జంకుటమంచిది.

కాముఁడు—ప్రియురాల నీవుబలవంతులని తలంచిన వివేకనృపాలుని
మంత్రులు మేముమార్కొన్న వెంటనె వివేకుని విడువఁగలరు.
నిజముసుమా.

తే. గీ. నాయెదుట బ్రహ్మచర్యాది నామమేమి;
క్రోధుఁ డువ్వెత్తుగ నహింస గోటమీటు
సరకుసేయఁడు లోభుఁడ చౌర్యసూనృ
తాపరిగ్రహముఖుల నత్యమితశక్తి.

యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధారణాధ్యాన సమా
ధులు స్థిరబుద్ధిగలవారికే సాధ్యులు. అగుట వీరినున్మూలించు
ట సుకరమె. మఱియు స్త్రీలె వీరికి సంహారికలు. కావున వీరు
మాకు లోఁబడువారె, ఏల.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

తే. గీ. ఉండనిమ్మటు గాఢరాగోజ్జ్వలతను
వీక్షణాలాప దరహాసవిహృతి వివిధ
చుంబనాలింగ నాదుల సుద్ది; కాంత
తలపునిలఁ జేయు మది వికృతమ్ముచాల.

ఇఁకను విశేషించివీరు మదమాత్సర్య దంభాదులగు మాద్వారమన్నించు శూరులు డీకొనగానె మాత్రేని ప్రధానుఁడగు నధర్మునె యాశ్రయింపఁగలరు.

రతి—అయ్యా. మీకును శమదమవివేకాదులకును జన్మభూమి యొక్కఁడని నేను వింటిని.

కాముఁడు—ఆ ప్రియురాల మాకు జన్మభూమి యొక్కఁడనెదవేమి. అవును. మాకు జనకుఁడే యొక్కఁడు ఎట్లనవిను.

తే. గీ. మాయయందీశుసంగతి, మనసనంగఁ
దనయుఁ డుదయించెనాది; నతండు సకల
మీజగత్త్రియమును సృజియించి, యస్మ
దన్వయమ్ములు రెండు నియ్యవి సృజించె.

ఆమనసునకుఁ బ్రవృత్తి, నివృత్తియని యిద్దఱిల్లాండ్రుగలరు. వారిలోఁ బ్రవృత్తియందు మహామోహ ప్రముఖమగు మాకులమును, నివృత్తియందు వివేకప్రముఖమగు నింకొక్కకులమునుబుట్టినవి.

రతి—ఆర్యపుత్రి. ఇట్లైన మీకు నన్నదమ్ములకు నొండొరులతో నేల యిట్టివిరోధము.

కాముఁడు—

క. ఏకామిష కారణమున
నేకాదె? సహోదరులకు నెసఁగును గలఁతల్

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

లోకక్షయముగఁ జేయరె
భూకారణమున రణమ్ము మునుగౌరవ్యుల్.

ఈజగమంతయును మాతంగ్రిమె గడించెను. అదియంతయును దండి ముద్దుచేయువారమగుటచేత మేమె యాక్రమించుకొంటిమి. వారెక్కడనో పలుచగానుండిరి కావున నీదురాత్ము లిప్పుడు మాతండ్రిని మమ్మునుగూడ నిర్మూలముచేయుటకు నడుముకట్టిరి.

రతి—పాపము శాంతమగుఁగాత. పాపము శాంతమగుఁగాత. అయ్యా పగకలుగఁగానే వారేల యీపాపకార్యము చేయఁదొడంగిరి. పోనిండు ఇందునిమిత్తము వారాలోచించిన యుపాయమేదైనఁ గలదా?

కాముఁడు—ఈవిషయమున నించుక రహస్యమగు సాధనమున్నది.

రతి—అయ్యా! అది తెలుపరాదేమి?

కా—స్త్రీలకుఁ బిఱికితనము ప్రకృతియని యామహాపాతకుల ఘోర కృత్య మెఱిఁగింపలేదు.

రతి—వెఱపుతో అయ్యా! అదియెట్టిది?

కాముఁడు—ప్రాణేశ్వరీ. వెఱవకు వెఱవకు ఇదియంత యానిర్భాగ్యుల యాసమె. ఈపుక్కిటిపురాణము కలదు ఈమనవంశమునఁ బ్రలయకాల రాత్రివలె సర్వసంహారిణియైన విద్యయను రక్కసి పుట్టునఁట.

రతి—భయముతో అమ్మో, అమ్మో, చీ చీ అపురమనకులమున రక్కసి పుట్టునన్న నాగుండెలు కొట్టుకొనుచున్నవి.

కాముఁడు—ప్రియురాల, ఆయంశమున బ్రహ్మ తనపెద్దకొడుకగు నథర్వున కుపదేశించిన ముండకోపనిషద్రూపమయినవాక్కు ప్రమాణము కలదఁట.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ఉ. కూడిక లేని పూరుషుని కోమలి మాయయనంగ; భర్తదన్
వీడినఁ బుత్రుని స్మనసు విశ్వాముఁగాంచె ; మనస్తనూజమై
పాడొనరింపగాఁ గులము, బాలికపుట్టెడు విద్యపేర, నా
యాఁడునిసుంగు మ్రింగుఁదన యన్నలఁ దమ్ములఁ దల్లిదండ్రులన్.

రతి—(బీతునఁ గడువడఁకుచు), అయ్యా రక్షింపు రక్షింపుము (అని పెనిమిటిని కౌఁగిలించుకొనుచున్నది).

కాముఁడు—(తాఁకువలని సుకము కనుపఱుచుచుఁ దనలో).

చ. పడఁతిచెలంగ మైగగురుపాటు, చలింపఁగఁ దారలత్కులన్
గడుబరువౌ నురోజముల గాటపురాయిడి సొంపునింపుచున్ ;
వడిమణి కంకణమ్ముల రవమ్ములరారఁ గవుంగిలింపఁ గ
గ్లైడుఁ బరమప్రమోదమును గేవలమోహవిలీన భావమున్.

(గట్టిగఁ గౌఁగిలించుకొని అందరు వినునట్లు), ప్రియురాలా, జడియకు జడియకుము, మేము బ్రతికియుండ నెట్లు విద్యపుట్టును.

రతి—ఆరాక్షసిజన్మము మీవిరోధుల కిష్టమగునా!

కాముఁడు—సందేహమేమి? ఆవిద్య వివేకునివలన నుపనిషత్తను రాణియందుఁ బ్రబోధచంద్రుఁడను తమ్మునితోఁ బుట్టవలయుఁగదా, ఆకార్యమున, కీశమదమాదులందఱు సమ్మతితోఁ బ్రయత్నింతురు.

రతి—అయ్యా తమ్మునశింపఁజేయు విద్యయొక్క జన్మము కావలయునని యీకూళలేల మెత్తురు?

కాముఁడు—ప్రియా, కులముఁబొలియింపఁ గడంగుపాపకర్ములు దోసముగణియింతురా చూడు.

చ. అనృజు మలీమసప్రకృతి యంతకుఁడయ్యెడుఁ గన్నవారికిం
దనకు, వనానలంబు తరుదాహమొనర్చి శమింపదే, శిఖిన్

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

జననమునొంది ఘూమము ఘనత్వమునొంది, ప్రవర్షణంబునం

బొనరిచి వహ్ని సంక్షయము, వోవదెతాను నష్టిమాయమై.

తెరలో—ఆ పాప దురాత్మా ఏమి మమ్మునే పాపకర్ములని తిట్టుచున్నా

వా ? అవును ఓరీ !

తే. గీ. గర్వితుండయి గురువైనఁ గార్యమిది, య

కార్యమిదియని యెఱుఁగ కనార్యవృత్తి

ధర్మశాస్త్రవిరుద్ధమౌ దారినడువ

సంశయింపక చేయ నాశాసనంబు.

అని పౌరాణికులు పురాణములం బ్రసిద్ధమగుకథ, తెలుపుదురు. అట్లీ

కాముఁడు హంకారముచూపిన దారినడుచు మాతండ్రిమనసు

చే నతనితండ్రియగు జగదీశ్వరునె మొదటఁగట్టించె. ఆకట్టె

మోహాదులును బిగఁదీసిరి.

కాముఁడు—(చూచి) కాంతా, ఇదిగో మనవంశమున నాకంటె బెద్ద

వాఁడగు వివేకుఁడు రాణియగు మతితో నిక్కడకె వచ్చుచు

న్నాఁడు. ఇతఁడిట్టున్నాఁడు.

మ. స్వరసాద్యుద్ధత చారిరాగముఖర ప్రత్యర్థులెల్లం బ్రిభ్ర

హరియింప, న్భయమందురీతి మెయిగార్శ్యంబొంద, మానాఘ్యుడఁ

త్యురుకాలుష్యముఁ జెందు దేవి మతితో నుద్దామనీహారకాం

తరితైణాంకుఁడు గాంతితోఁ బలె విభాత స్వాకృతిందాల్చెడిన్.

కావున మనమిచ్చటనుండరాదు. (అని వెడలిరి. విష్కంభము తరువాత

రాజును మతియును బ్రవేశించుచున్నారు).

రాజు—(ఆలోచించి) ఇంతీ, యీపోగరుఁబోతు పిల్లవాఁడు మనలనె

పాపకర్ములనితిట్టుచున్నాఁడు. విన్నావాయీ గ్రొవ్వుటఱుములు?

మతి—ఆయ్యా లోకులు తమతప్పెఱుఁగుదురా ?

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

రాజు—రమణీ! చూడు.

ఆ. వె. ఆదురాత్ము లగు మ దాదుల హంకారు
లితనిఁ జిత్సుఖాత్ము నీసు స్వప్ర
కాశుఁబ్రచుర పాశ గాఢబద్ధునిఁ జేసి
జ్ఞానహీనదీన గతియొసఁగిరి.

ఇట్టి వీరె పుణ్యము చేయువారఁట ఆయనను ముక్తునిఁ జేయ సమకట్టు మనవెూ, పాపాత్ములమఁట దురాత్ము లందఱకంటె నధికుల మని తమ్మె మెచ్చుకొందురుగదా.

మతి—అయ్యా! ఈయీశ్వరుఁడు సాజమగు నింపును, మాయని వెలుఁగును, ముల్లోకముల నెన్ననగు సంచారమును నను చక్కని స్వభావము గలవాఁడని తొలుపలుకులు దెలుపుచు న్నవిగదా. ఆయన నీచెడుగు లెట్లు కట్టి మహామోహోదధిం బడఁద్రోయఁ జాలిరి.

రాజు—మనోహారిణీ!

శా. కానీ ధైర్యహిమాద్రి, శాంతిధరయుం గానీ, మహీశక్రుఁడుం
గానీ, నీతిగురుండు శుద్ధినిధియు న్గానీ, మహాబుద్ధియు
న్గానీ, జాయల మాయలం బ్రకృతి భం గంబందునిం; దేమొ, మా
యానారీ భజనంబున న్మఱచె నా హా పూరుషుండుందనుక్.

మతి—అయ్యా! మాయ, అట్లు మెఱయు పెద్ద వెలుంగుల సంద్రము నీశ్వరునిఁ దిరస్కరించుట, కటికి చీఁకటి వే వెలుంగును, గప్పుట వలె నున్నది.

రాజు—సుందరీ! ఒయారియగు వెలయాలివలె నవిచార సిద్ధురాలగు మాయ లేని భావములను గనఁబఱుచుచుఁ బరబురుషుని మోస పఱుచును. చూడు. చూడు.

E 2

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

చ. స్ఫటికము వోలె భాసిలు న సంగత విక్రియఁ డాత్మ కేమొ సం
ఘటితము సేసె నీచెడిపె గాఢవికారము; దాన దేవు రు
క్పటలము లేశమున్ జనదు పాడటె; వైన నధీరుఁ జేయఁగాఁ
బటిమ వహించుఁ బూరుషునిఁ బాపపుమాయ విచిత్రసంగతిన్.

మతి—ఆగయాళి యట్టి సచ్చరిత్రుని వంచింపఁ గారణ మేమి?

రాజు—ఒక కార్యమును గారణము నరసియె మాయ ప్రవర్తింపదు తొయ్యలులును దయ్యముల కిది నైజముకదా చూడు.

చ. నరులదయార్ద్రిమానసము నాట విహారము లాచరించి, సం
బరమొనరించి, మేను మఱవన్వలపించుచు వెక్కిరించుచున్
గురుతర దుఃఖవారినిధిఁ గూలుతురబ్జదళాయతాక్షి సుం
దరనయన ల్వెనుం బడరు తామిఁగఁ జేయఁగ నేదియేనియున్.

ఇంకొక కారణమున్నది.

మతి—అయ్యా, అదియేది.

రాజు—ఇట్లీచెడుపడఁతి తలంచె. "నాకిపుడు వయసుచెల్లినది. మిక్కిలి ముసలిదానను ఈతఁడును బురాణపురుషుండు. ప్రకృతిచేతనె సంసారసుఖములన్నఁడల కంటగించువాఁడు కావున నాకొడుకునె పరమేశ్వరుని పదమునం బట్టాభిషిక్తునిఁ జేయుదును" అని. మిక్కిలి సన్నిహితుఁడగుటచే నామెహపపుఁనె పొందినట్లున్న మనసును దల్లియొక్క యాయభిప్రాయము నె యవలంబించి, నవద్వారములగు పురములు నిర్మించి,

క. ఒక్కనినైనను బెక్కులు
ముక్కలుగావించినట్లు పురములనిలిపెన్
జొక్కపుమానికమున బలె
నక్కడఁ దనచేష్టలంత నతఁడొనరించున్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మతి—(ఆలోచించి) అయ్యా తల్లిజాలే పిల్లజాలన్న సామెతయె నిజమైనది.

రాజు—తరువాత మనసుపెద్దకొడుకగు నహంకారుఁడను మనుమఁడు గప్పుఁగిలింప నీయీశ్వరుండును.

చ. తనయుఁడనేను, వీరు తలిదండ్రులగారము, భూమి, విత్త, మంగన, తనయు, ల్గులంబు, చెలికాండ్రు, బలం, బరులంచుఁబల్గలల్గను, బహురూపము; ల్బుధుఁడుఁగానఁడు దేహ, మవిద్య, నిద్రచే తనుబలెఁ జిత్తచంచలతఁ దాల్చువిరుద్ధపుఁ గల్పనంబులన్.

మతి—అయ్యా, ఇటులు గాఢనిద్రచేఁ దెలివికిఁ గడుదవ్వైన పరమేశ్వరునకు మెలఁకువ యెటులు కలుగును?

(రాజు సిగ్గునఁ దలవంచుకొని యుండగా)

మతి—అయ్యా, యేమిట్లింత బరువగు సిగ్గున శిరసువంచుకొని యూరకున్నావు.

రాజు—రామా! మగువలమనములు తెలుచుగ నీసునం బొగులును. కావున నాయందు నేరమున్నటులు దలంచుచున్నాను.

మతి—అయ్యా, ఇష్టోపభోగంబుల గాని ధర్మార్థకార్యముల తెరువునం గాని జరుగు పెనిమిటి మనఃప్రియమునకు విఘాతము చేయువనితలితరలు.

రాజు—దయితా!

ఉ. సంగముగల్గునా కుపనిషద్వనితామణితోడుతన్ జరాసంగజకోపమీర్ష్యయును శాంతిముఖానున యోపలబ్ధి బోనంగన? నీవునిర్విషయవైన మహార్తములోన మేలుకొలుంగల నిద్రలేమి మృగలోచన పుట్టుఁ బ్రబోధ చంద్రుఁడున్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మంత్రి—అయ్యా, ఇప్పనివలనఁ గులపతికి ముడి కడుబిగిసినను గటువిడు
వు గలుగునేని దేవర యామెకూడిక విడువకయె యెప్పుడు
నుండవలెనని గట్టిగనేఁ దలఁచెదను.

రాజు—ఇటులు నీవు కటాక్షించిన యాక్షణముననె బహుకాలము
నుండియున్న మనకోరిక లీడేరినవి. అదియెట్లన,

చ. జగముల కాద్యుని న్విభుని శాశ్వతునొక్కనిఁ బెక్కులంశము
ల్తగ నొనరించికట్టి, పురులంబడఁద్రోసి దురంత మృత్యుపా
లగునటుచేయు బ్రహ్మభిదు లందఱకున్విధిఁ జావుపాచితం
బగలుగ, విద్దెఁ, జేసి, మఱిబ్రహ్మము నైక్యము వీనికిచ్చెదన్.

అట్లగుంగాత. ప్రబోధోదయముకై ప్రస్తుతకార్యము నిర్వహించుటకు
శాంత్యాదుల నియమింతము. (అని వివేకమతులు వెడలిరి.)

ఇది శ్రీమద్ద్వివేదివంశ మౌక్తిక సోమనాథ దేశిక ప్రసాద సమధిగత
తత్త్వశాస్త్రి, సనామ కన్యాపరిణేతౄకుండి వేంకటాంతర్వాణి
పుత్త్రి సీతారామాగ్రజ వ్యాసమూర్తిశాస్త్ర్యంధికృత
శ్రీవ్యాసేశ్వరార్పిత శ్రీకృష్ణ మిశ్రవిరచిత శాంతర
సాసార ప్రబోధచంద్రోదయ నాటకమున
వి వే కో త్సా హ నా మ క మ గు
ప్ర థ మాం క ము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శ్రీ

ప్రబోధచంద్రోదయనాటకము.

ద్వితీయాంకము.

(తరువాత దంభుఁడు రంగముఁ బ్రవేశించుచున్నాఁడు.)

దంభుఁడు—మహామోహమహారాజు నన్ను శాసించె. ఎట్లన? కుమారా, దంభా, వివేకుఁడు మంత్రులంగూడి ప్రబోధు నుత్పాదింపం బ్రతిన వట్టి యాయాతీర్థములకు శాంత్యాదులం బంపినాఁడు. కావున నాసన్నమగు మనయీకులక్షయమును మీరు పరాకుపడక పరిహరించునది. భూమియందన్ని ముక్తిక్షేత్రములలోఁ గాశీనగరముత్తమము. కాన నీవక్కడకు వెడలి నాలుగాశ్రమములవారికి మోక్షవిఘ్నములు గలిగింపయత్నింపుము అని. కావున నిప్పుడు నాచేఁ గాశీపట్టణముచాలభాగము వశపఱుచుకోఁబడినది. రాజుగారియాజ్ఞ సంపూర్ణముగ నిర్వహించితిని. అది యట్లైకదా. ఇపుడు నేనాశ్రయించినవారు-

మ. కలుతావుల్గల వారకామినుల వక్త్రంబుల్ప్రసాదింప, వె
న్నెలరేలంగజుఁ డన్నిత ద్గృహములన్నిచ్చ ల్పవ లుర్వవే
దుల మాధానుల మాహితాగ్నులము చిద్ద్యోతాస్త మోహాంధకా
రుల మున్మానులమంచు ధూర్తులు జగద్ద్రోహంబుగా వింత్రహో.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

(ముందుచూచి) ఇదిగో యెవఁడో యొక బాటసారి భాగీరథిదాఁటి యిక్కడికె వచ్చుచున్నాఁడు, ఇతఁడెట్టులున్నాఁడన.

మ. అభిమానంబున నెల్గునట్లు, జగమేకాపోశనంబొప్ప, గ్రిం
గ భరంబుబూనినయట్లు, మంది, పటువాక్య ప్రోద్భటోద్ధాటినా
త్తభయుల్గానొనరించునట్లు తన భూతజ్ఞానమే మబ్బురం
బు భవిష్యత్స్థితియు స్ఫుటంబని జనంబున్నవ్వ నట్లుండగున్.

ఇతఁడు దక్షిణరాఘవపురమునుండి వచ్చియుండ వచ్చునని, నిశ్చయముగ నాకుఁదోఁచుచున్నది కావున నీతనివలన మన పితామహుఁడగు నహంకారుని వార్తఁదెలిసికొనఁగలను.

(తరువాత, వర్ణించినట్టి యహంకారుఁడు రంగము ప్రవేశించుచున్నాఁడు.)

అహంకారుఁడు—ఓహో లోకములోఁ బెక్కండ్రు మూఢులె. అది యట్లైకా.

మ. వినఁబ్రాభాకర మబ్బ దేరికి, ససంవేద్యంబు భాట్టంబు, శే
షునిభాష్యోదధి సూక్ష్మముం దెలియ, దెచ్చోవ్యాసు వేదాంత ద
ర్శనము న్యోగము నాగమంబులును వాచస్పత్యముం దర్క ము
ల్గన కే సూఁగులమంచు నీన్నృపశువు ల్భ్రాంతింతు రెట్టోకటా.

(ఒకపరిక్కఁజూచి) వీరర్థము లేశము నిశ్చయముగ నెఱుఁగక వేదము పాఠమువల్లించుటయందె యాస్థగలిగి యున్నారు గాన, వేదమును బాడుచేయువారై యగుదురు.

(మఱియు, వేరొకవైపునకు నడిచి) వీరును భిక్షులకొఱకె తలలు గొఱిగించుకొని, సన్యాసివేసములు వేసికొని పండితులమనుకొనుచు వేదాంతశాస్త్రమును గలంచుచున్నారు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

అహాహాహాహా.

తే. గీ. చక్షురాది ప్రమాణగోచరమసత్య;
మప్రమేయము బ్రహ్మమదాత్మసత్య;
మనుచు వదరెడువేదాంతులార్యులైన;
బౌద్ధులవిరుద్ధబోధుల భవ్యులెల్లు.

కాఁబట్టి వీరితో మాటాడినను మహాపాపము వచ్చును. (మఱియొకవంకఁజని) శైవులు పాశుపతులు మొదలగు వీరును గౌతమతర్కము చెడఁజదివిన మొఱకులు వేదబాహ్యులె. వీరితో సంభాషించుటచేతనె నరులు నరకముఁ బడుదురు. కనుక వీరు కనులఁబడకుండ దవ్వుగఁ దొలఁగనలయు. (వెండియు నొండొకచక్కికిం జేరి) వీరును—

చ. అమరనదీమహోర్మిశిశిరాశ్మల సచ్ఛవివిష్టరోప వే
శమునఁ గుశావి భూషితభుజమ్ముల, రమ్యకరండమండలిం
గ్రిమమునఁ బూసయొక్కొకటిరా, గొనవేళ్ళులఁ బావళమ్ముసం
భ్రమమునఁ ద్రిప్పుట స్థనికవంచన సేయుదురౌర, దాంభికుల్.

(మరల నొక్కెడ కేగి) వీరును త్రిదండ సన్యాసివేషములం బొట్టఁ బోసికొనుచు ద్వైతాద్వైతములకు రెండిటికిఁ జెడినవారె. వెండియు నొండుగడకుఁ జని- ఆహా యెవరిదో కాని యీయాశ్రమము ద్వారసమీపమునఁ బాతఁబడిన కఱుఁబొడవగు నెదురుగడల బిట్టుగనట్టువల్లొక్క వేలకొలది యుదికిన తెల్లని సన్నదోవతులు, నిచ్చటనచ్చట నుంపఁబడిన యిట్టీతోళ్లు బూళ్లురోఁకళ్లు సన్నికండ్లు పాత్రములు కట్టుపాత్రములు యూపపుఁ గడియములు మొదలగు యజ్ఞోపకరణములును గలిగి మొడతెగక వ్రేల్వఁ

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

బడిన నేతికమ్మని పొగచే గగనమెల్ల నల్లఁబఱుచుచు గంగ యొడ్డున నెయున్నది. కావునంగానిమ్మతిపవిత్రమైన యీచోటు మనకు రెండుమూఁడుదినములు నివసింపఁదగును. (అని ప్రవేశ మునభినయించుచున్నాఁడు చూచి)

మ. నుదుటం, జెక్కులఁ, జేతుల, న్పెదవుల, న్బొజ్జ, న్మెడ, న్గడ్డమం
దెదపై, వీఁపున, జానులందు, దొడల న్బ్రుద్బిందులొప్ప, న్నవో
ద్భిదము ల్దర్భలువీనుల, న్మెల, శిఖోద్దేశంబున, న్బాణుల
న్బొదల న్దేహముదాల్చు దంభుఁడనఁగాఁ బొల్పారు నీతండహో.

కాన, వీని చేరువకుఁ బోవుచున్నాను. (చేరి) మీకు మేలగుఁగాక.

దంభుఁడు—ఊ. 2 ఊ. 3 (అని నివారించుచున్నాఁడు. ఒకవిద్యార్థి రంగములోనికివచ్చి త్వరతో) ఓబ్రాహ్మణుఁడా పాదప్రక్షాళనము చేసికొనక, యీయాశ్రమములోపలికి, రాఁగూడదు. దూరము గానె యుండు.

అహంకారుఁడు—(కోపముతో) ఆ. ఎన్నఁడురాని స్వాధ్యాయపరులకు యజమానులు ప్రత్యుత్థానాభివందనములును జేయని చెడుతు రక నొంపలోనికిఁ జేరినాము.

దంభుఁడు—(చేతిసైగతో నూరడించుచున్నాఁడు.)

విద్యార్థి—దూర దేశమునుండివచ్చిన మీకుల శీలాదులు మాకు. జక్కఁగఁ తెలియవని మాగురువుగారు సెలవిచ్చుచున్నారు.

అహంకా—ఆ. మాకులశీలాదులు నిప్పుడు పరీక్షింపవలయునా. వినుఁ-

శా. సారం,బీయిల గౌడదేశ ; మచటన్ శ్లాఘ్యంబు రాఢాఖ్యధా
త్రీ రామాతిలకంబు నాఁబురము ; భూరి శ్రేష్ఠి కంబన్గులం
బారాధ్యంబట ; నందుమాజనకుఁ డత్యర్హ్యుండు ; దత్పుత్రులున్
ధీరు, ల్విశ్రుతు ; లందునేఘనుఁడ నెంతేధైర్య శీలాదులన్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

దంభుఁడు—(విద్యార్థివంకఁ జూచుచున్నాఁడు)

విద్యార్థి—(రాగిచెంబుతో నీరుపట్టుకొనివచ్చి) అయ్యా పాదప్రక్షాళన మొనరింపుఁడు.

అహంకా—(తనలో) మునిఁగిపోవున దేమి. అట్లేచేయుదము. (అనుకొని కాళ్ళు గడిగికొని డగ్గరుచున్నాఁడు.)

దంభుఁడు—పండ్లుగొట్రికి గాలినిచెదరి చెమటచినుకులు మామీఁదఁ బడును. దూరముగానె, ఉండు

అహంకా—ఆహా! ఇది క్రొత్త బ్రాహ్మణ్యము.

విద్యార్థి—బ్రాహ్మణుఁడా అవునీబ్రాహ్మణ్య మట్టిదె సంజేహామేమి ఆలోచింపుము

తే. గీ. క్షోణినాథులు చరణము లొసఁకకితని
పాదపీఠ నికటభూమిఁ బరమభక్తి
మతినివాళింతు రాత్మీయ మస్తమకుట
మణిమరీచిప్రదీపికా మాలికలను.

అహంకారు—(తనలో) ఈదేశము దంభమునకుఁ బుట్టిల్లుగా నున్నది. కానీ, ఈపీఁటమీఁదఁ గూర్చుండుదము, (అనుకొని యట్లుచేయఁబోవుచున్నాఁడు.)

విద్యార్థి—ఆ, మాగురువుగారి పీఁటమీఁద నితరులు గూర్చుండఁ గూడదు.

అహంకారు—ఓరిపాపిష్ఠ, దక్షిణరాఢాపురమునం బ్రసిద్ధమైన పవిత్రతగల మేమునయిత మీపీఁటపయింగూర్చుండరాదా, ఓరీ? మూఢా? విను మాఘనతను.

ఉ. వేదవిదన్వవాయజను, బెండిలియాడితి నొక్క కన్నె; నేఁ
గాదటుకుల్య మాజనని; కావుననే నధికుండఁ దండ్రి క
త్యాదరనైన, నన్నచెలియమ్మకుఁ దమ్మునిబిడ్డ, కల్లదు
ర్వాదము పడ్డజడ్డయిది పాడనిభార్యఁ బరిత్యజంచితిఁ.

E 3

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

దంభుఁడు—ఓబ్రాహ్మణుఁడ, అరయనదియల్లై, ఐన, మావృత్తాంతము
ను నీవెఱుఁగవు విను.

చ. అరిగితిఁ బద్మగర్భుని గృహమ్మునకున్మను పందుఁ దాపసుల్
ద్వరడిగి రెత్తుపీఠములు; ధాతయు మా కెదు రేగుదెంచి, యా
దరమున మ్రొక్కి, యొట్టులిడి, తానడుగందొడ యావు పేఁడతో
సరగవిశుద్ధిఁ జేసికొన స్వాంతముఁ గో నటఁగూరుచుండితిన్.

అహంకారు—(తనలో) ఏమి దాంభికబ్రాహ్మణుని యతివాదము,
(ఆలోచించి) కాదు, దంభునిదే. కానీ. ఇపుడిట్లుపల్కెదను,
(కోపముతో నందఱకు వినఁబడునట్లు) ఆ ఏమి యిట్లుగర్వపడు
చున్నావు.

ఉ. ఓరి సరస్వతీవిభుని యోగ్యతయేమి; సహస్రనేత్రునా
చారమెఱుంగ రేరు మునిసంభవము ల్వివరింపు మెట్టివా
సారస సంభవాయుతము, శక్రులలక్ష, మునీంద్రకోటి, మ
త్సారతపోబలమ్మున నధఃపతితమ్ముగుఁ జూడుమ్రేల్మిడిన్.

దంభుఁడు—(చూచి ఆనందముతో) ఓహో ఈయనమనపితామహుఁ
డగు నహంకారుఁడు, అయ్యా! తాతగారు? లోభునికుమారుఁ
డగు దంభుఁడను నమస్కరించుచున్నాను.

అహంకా—నాయనా, దీర్ఘాయుష్మంతుఁడవగుము. చిన్నవాఁడవగు
నపుడె ద్వాపరయుగముతుదనునిన్నుఁ జూచితిని. ఇప్పటికిబహు
కాల మెడమైనందున, ముసలితనము ముంచుకొన్న వాఁడనగు
టచేతనుఁ జక్కఁగ నానవాలు పట్టలేనైతిని, నీకొడుకగు నన్ను
తమునకుఁ గుశలమా?

దంభుఁడు—అవునయ్యా, కుశలమె, మహామోహునాజ్ఞచే, వాఁడు
నిక్కడనె యున్నాఁడు, వానినివిడిచి క్షణమైనను నేను బ్రతు
కనె లేను.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

అహం— మీతలిదండ్రులు తృష్ణాలోభులుకూడ క్షేమముగనున్నారా?

దంభుఁడు—వారు నిక్కడనె యున్నారు, వారినివిడిచి క్షణమైన నుండజాలను. తాతగారిక్కడ కేమిపని తలంచి విచ్చేసినారు?

అహంకా — నాయనా నేను వివేకునివలన మహామోహునకు మహాభయము గలిగినదని విన్నాను, కాన నావృత్తాంతము దెలిసికొనుటకు వచ్చినాను.

దంభుఁడు—అట్లైన మహారాజు నిప్పుడిచ్చటి క్రిందలోకమునుండి వచ్చునని తెలియుచున్నదిగానఁ దాతగారిరాక శుభసూచకముగానె యున్నది. దొరవారు వారాణశీనగరిమె రాజధానిగా నేర్పఱుతురనియుఁ జెప్పుకొనుచున్నారు.

అహంకా—మహామోహునకు యానత్పరివారముతోఁ గాసిమె, ప్రధాననగరిగానుండఁ దలంచుటకుఁ గారణమేమి?

దంభుఁడు—అయ్యా! అవును, వివేకుని ముచ్చటించుటమె. అట్లైకదా.

తే. గీ. పుట్టినిల్లిది విద్యాప్రబోధములకు
బ్రహ్మపురికాశి యవినాశ, పరమపుణ్య
గానఁ గులనాశకరణ దీక్షానువ్యపేక్షు
నుండనిచ్చటనే వివేకుండుగోరు.

అహంకా—(భయముతో) ఆలోచింప నీకాశి యిట్టిదియె, ఈకార్యమునకుఁ బ్రతిక్రియ అసాధ్యమె, ఏమన.

క. కరుణాపరుఁడగు విశ్వే
శ్వరుఁడిచ్చట మరణవేళ పరమపదాజ్ఞల్
నరులకు నంసారభయో
త్తరణమ్ము ప్రబోధమిడక తప్పఁడుసూవే.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

దంభుఁడు—ఇదినిజమె, అయినఁ గామక్రోధాది వశులకు సంభవింప దు. అట్లు తీర్థవాసులు నకాంక్షించుచున్నారు.

క. కరచరణమ్ములు నంతః
కరణము నియమించు నెవఁడు; గాంచునువిద్యా
పరిపూర్తియుఁ జిరకీర్తి యు
వరతపము, నతండె తీర్థఫలముం బడయున్.

తెరలో—ఓహో జనులారా. ఇదిగో మహామోహమహారాజిప్పుడె విజయముచేసినాఁడు కావున.

మ. కలయంబూయుఁ పల్లురాయుగుల నగదంబు జాల్వాఱఁగా
నలుచక్కన్జలధార నిండ్లలర యంత్రద్వారముల్దీయుఁడీ;
చలదర్చి ర్మణిత్తోరణానళులు పెంచ్చంగట్టుఁడీ యెల్లెడన్
బలభిచ్చాపవిచిత్ర కేతు లెగయన్ గైసేయుఁడీ మేడలన్.

దంభుఁడు—అయ్యా మహారాజు చేరువకువచ్చెను గాన మీరెదురుగా నెడలుటచే మన్నింపుఁడు.

అహం—సరి. ఇదిమంచిపనియె, (అని, యిద్దఱును వెడలిరి.) (ప్రవేశకము.) (తరువాత మహామోహుఁడును దేవరపరివారమునురంగముఁ బ్రవేశించుచున్నారు.)

మహామోహుఁడు—నవ్వి. అవుర బుద్ధిహీనులకుఁ బ్రతిబంధకము లేదు. చూడు.

క. కలఁడాత్మ దేహభిన్నుఁడు-
ఫలములతం డనుభవించి పరలోకమునం
దలరుననునాశ మినుతకు
నలరునఁ బృథుమధురతరఫలాశకుఁ బ్రతియా.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ఈవెఱపండితులు తమపుక్కిటిపురాణమె ప్రమాణముగఁ గొన్నిపదా
ర్థములను గల్పించి వాక్రుచ్చుచు నీలోకమును మోసపుచ్చుచు
న్నారు. అగుఁగదా

చ. కలవని లేనివస్తువులె కల్లలుగూసెడువారె యాస్తికుల్ :
పలువురు సత్యవాదులనె పాపము నాస్తికులంచుఁ దిట్టి ; ర
య్యలుగని లేరు గోసి మెయి యందలిజీవుని ; పంచభూతము
ల్గలయిక వీటికెంపుగతిఁ గాంచెడుఁ దెల్వి భళీయెఱుంగుఁడీ.

మఱియును వీరు జగమునెగాను తమ్మును మోసముచేసికొనుచున్నారు?
అట్లేయగును.

మ. సరిగానుండముఖాదులందను వవిశ్వాస్యంబు వర్ణక్రమం ;
బొరుపెండ్లామిది సొమ్ము యవననాయుక్తిన్నిభదంగాన ; మ
ధ్వరహింసాదులు పుణ్యముల్ ; పరులవిత్తంబంద నాత్మేచ్ఛసుం
దరులంబొందనపౌరుషుల్దురిత మన్నంబంశితుండొప్పునే.

(ఆలోచించి.) మెప్పుశో అన్నివిధములచేతఁలోకాయతమె శాస్త్రము
దానిని ప్రత్యక్షమె ప్రమాణము పృథివ్యప్తేజోవాయువులు తత్త్వ
ములు అర్థకామములు పురుషార్థములు భూతములె చేతనము
లగును పరలోకము లేదు మరణమె మోక్షము అను మాభావ
మునను సరించి బృహస్పతిరచించి చార్వాకుని కొప్పగించెను.
అతఁడు తనశిష్యోపశిష్యులమూలముగ లోకమున నీశాస్త్రమును
విస్తరింపఁజేసెను

(తరువాతఁ జార్వాకుఁడు శిష్యుఁడును రంగముం బ్రవేశించుచున్నారు.)

చార్వాకుఁడు——నాయనా యెఱుఁగుదువా దండనీతియెవిద్య కృషిగో
రక్ష వాణిజ్యములు తదంతర్భూతములె ఋగ్యజుస్సామ వేదము
లు మాయికుల వ్యర్థవాదములు చూడు :——

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

క. సోమాసిము జన్నంబును
సోమద్రవ్యములుఁ బోవ సోమాసికిస్వ
ర్ధామము గలిగినఁ గాలిన
భూమిజమున కమితములుగఁ బుట్టును ఫలముల్.

మఱియు.

తే. గీ. జన్నమునఁ జంపు పశువున కెన్న త్రిదిన
సుఖములిష్టము లేని యాసోమయాజి
తత్ఫలప్రాప్తికాంక్షచేఁ దనదుతండ్రిఁ
జంపి బుణము క్తిచే నేల పెంపుగనఁడు.

క. మనుజుఁడు మరణమునొందియుఁ
దనుజుండొనరించు పిండదానమువలనం
జనిసిన మాసిన దీవియ
కొనరించును జనుసు వెలుఁగు యోగము మరల్.

శిష్యుఁడు—ఆచార్యా మనుష్యునకుఁ దినుటయుఁ ద్రాగుటయు నె పర మార్థమయిన నీతీర్థములు సేవి చు వారు సంసారసుఖములు విడిచి యతిభయంకరములయిన యభోజనాకాలభోజనములచే శరీరముల నేల యాయించుచున్నారు.

చార్వాకుఁడు—అసత్యవాదులుచేసిన శాస్త్రములు నమ్మిచెడ్డ యీ మూఢులకుఁ దలంపులడ్డులచేత నె కడుపునిండును- చూడు—

మ. కమలాక్షీ పరిరంభణమ్ము భుజసంఘర్షమ్మున న్బాహుమూ
లములంగ్రమ్ము ఘనస్తనమ్ముల మహోల్లాసావహమ్మైడ మం
దమతుల్గాధుక రోపవాసనియ మోద్దామార్య మాభీశుదా
హములన్మైనివురించు కేడఁ జెడిరాహాధూర్త దుర్భాషల్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శిష్యుఁడు—ఆచార్యా! దుఃఖముతోఁగూడినది గావున సంసారసుఖము విడువవలయునని తైర్థికులు చెప్పికొనుచున్నారు.

చార్వాకుఁడు—నవ్వి ఆ ద్విపాత్పశువుల వెడబుద్ధి యెంత వెలసెడునో.

మ. తరుణీనందన చందనాది సుఖముల్త్యాజ్యంబు దుఃఖాఘసం
భరితత్వంబుననంద్రు మూర్ఖు; లలత్రోవంబోకు; పూజ్యంబులే;
నరుఁడేవాఁడు హితార్థిత్రోయు ననలన్ధాన్యంబు సత్తుంపులో
దరధన్యంబు తుషావఘూతన పరిత్రాసంబునం బుత్రకా.

మహామోహుఁడు—భళీ బహుదివసములకు యుక్తియుక్తములయిన సూక్తులు వీనులకు విందుగావించుచున్నవి. (చూచి ఆనందము తో) ఇదిగో మనప్రియమిత్రుఁడైన చార్వాకుఁడు- ఆహా

చార్వాకుఁడు—ఇదిగో మనమహారాజు మహామోహుఁడుచేరి మహారాజందఱును మీాఱియుండుఁగాత మఱి మహారాజందఱును మీాఱియుండుగాత ఇదిగో చార్వాకుఁడను ప్రొక్కుచున్నాను.

మహామోహుఁడు—చార్వాకా సుఖముగవచ్చితివా ఇక్కడఁ గూర్చుండవయ్యా (కూర్చుండి) ఇదిగో కలి మీాకుసాష్టాంగ ప్రణామము చేయుచున్నాఁడు.

మహామోహుఁడు—కలికి మేలప్రతిహతమెగదా.

చార్వాకుఁడు— దేవరయనుగ్రహమున నెల్లయెడల శుభమె చేయవలయు పనియంతయు ముగించి దర్శనముగోరి ప్రభుపాదచ్ఛాయకు వచ్చినాఁడు ఏలయన—

తే. గీ. మొదలగొని శత్రుసముదయ విదళనమ్ము
పదిగనొనరించి వికసితవదనుఁడగుచు
ముదముపొదలఁగఁ గసనను మోదమంది
ప్రొక్కుధన్యుఁడు ప్రభుపదాంబురుహములకు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మహామోహుఁడు—ఆవచ్చిన కలిచే నెంతపని నిర్వహింపఁబడినది.

చార్వాకుఁడు—స్వామీ—

తే. గీ. ధీరులెల్లర వేదంపుఁ బెరువుమార్చి
యిష్టచేష్టల నెదించి తిందు హేతు
వీవకలిశక్తియేమి నేనెంతవాఁడఁ
బ్రిభుకటాక్షంబె పచరించు బౌరుషంబు.

అందుత్తరదేశములవారిని బడమటిదేశములవారిని వేదత్రయమునే వి డిపించితిమి. శమదమాదులమాట చెప్పనేల ఇతరదేశముల యందును దఱచుగ మూఁడువేదము లుదరభరణార్థముగానె యున్నవి, ఆచార్యుడట్లె చెప్పెను.

తే. గీ. అగ్నిహోత్రము వేదత్రయాధ్యయనము
పాటసంబును దత్కర్మ పరిచయంబు
బూదిపూఁత త్రిదండంబు బుద్ధిపౌరు
షరహితుల వృత్తులని బృహస్పతివచించె.

కావునం గురుక్షేత్రాదులయందు విద్యాప్రబోధ జన్మము నలుగునని దేవరవారు గలలో నేననుమానింపనువలదు.

మహామోహుఁడు—మంచిపని చేసినారు. కడుగొప్పతీర్థమే నిరర్థక ము గావించినారు.

చార్వాకుఁడు— దేవా, మఱియొకటి విన్నవింప వలయునదికలదు.

మహామోహుఁడు—ఏదియది.

చార్వాకుఁడు—విష్ణుభక్తియని పేరుపడిన గొప్పమహిమగల యొకయో గిని కలదు. ఆరయందాని ప్రచారముకలిచేఁ బలుచనయె

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

చేయఁబడినది. ఐన నామె దయగలవారిని మేము కన్నెత్తిచూడనైనఁజాలము. కాన నామెవిషయమై దేవరవారు జాగ్రత్త పుచ్చుకొనవలయును. (అని.)

మహామోహుఁడు—(భయపడి, తనలో) ఆ. అవును. ఆయోగిని మహామహిమ మెల్లయెడల వినఁబడు స్వభావముచేతనె మనయందుఁ బగగలదియు మనకుఁ బరిభవింప నసాధ్యయునగును. కానిమ్ము. (పైకి) భద్ర. ఈభయమేల. కామక్రోధాదులగు విరోధులుండ దీనిపుట్టుక యెక్కడ.

చార్వాకుఁడు—అయినను గడుఁజిన్న పగతుని విషయమేని విజిగిషులేమఱుట పాడిగాదు. ఏల.

క. అలతియుఁబగతుఁడు నృపతికిఁ
గలిగించునుభయము మర్మఘర్షణుఁడగుచుఁ
నలుసంతైననుగాల
న్నులుదలకంటఁగనుఁ జాలనొవ్వడరించుఁ.

మహామోహుఁడు—(తెరవంకఁజూచి) ఇక్కడ నెవరెవరున్నారోయి.

ద్వారపాలకుఁడు—(రంగముప్రవేశించి) అయ్యా సెలవేమి.

మహామోహుఁడు—ఓయీ, ఆపత్సంగా "విష్ణుభక్తియోగినినె మీారందఱు మెలఁకువగలిగి సంహరింపుఁ"డని మాయాజ్ఞను గామ క్రోధ లోభ మదమాన మాత్సర్యాదులకుఁ దెలుపుము.

ద్వారపాలకుఁడు—చిత్తము చిత్తము (అనివెడలెను.)

(తరువాత నొకపురుషుఁ డుత్తరము చేతఁబట్టికొని
రంగము ప్రవేశించుచున్నాఁడు.)

పురుషుఁడు—నేనుత్కల దేశమునుండి వచ్చినాఁడను. అందు సముద్రతీరమున జగన్నాథమను దేవస్థలముగలదు. అచ్చట నధికారు

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

లగు మదమానులు నన్ను మహారాజు సమీపమున కంపిరి (చూచి) ఇది వారాణసి ఇదిగో రాజగృహము. ఇందుఁ బ్రవేశించెదను (ప్రవేశించి) ఇదిగో మహారాజు చార్వాకునితో నేమేమో మాటాడుచున్నాఁడు కావున నితనియొద్దకు వెడలెదను. (చేరి) మహారాజు జయమునొందుఁగాత మఱి మహారాజు జయమునొందుఁగాత మహారాజ ఈపంపఁబడిన పత్రము చిత్తగింపుము.

మహామోహుఁడు—(పత్రమందుకొని) నీ వెచ్చటినుండి.

పురుషుఁడు—నేనుజగన్నాధమునుండి వచ్చినాఁడను.

మహామోహుఁడు—(తనలో) మహాభయమయిన పనియేదో యుండును. (పైకి) చార్వాకా పొమ్ము, నీవు చేయవలయుపనులం బరాకులేకుండునది.

చార్వాకుఁడు—మీరు సెలవిచ్చినట్లె (అని వెడలెను.)

మహామోహుఁడు—(ఉత్తరము చదువుచున్నాఁడు) శుభము, శ్రీవారాణసీపురమునందున్న మహారాజాధిరాజయిన మహామోహపరమేశ్వరుని పాదములకు జగన్నాధముననున్న మదమానులు సాష్టాంగ నమస్కారములుచేసి విన్నవించుచున్నారు. ఎట్లన ఇచ్చటఁ దక్షేమమప్రతిహతము ఇంకొకటి చిత్తగింపుఁడు. శాంతిదేవి తనతల్లియైన శ్రద్ధతోఁగూడి వివేకునకు దూతికయై రేలుం బగళ్ళు నుపనిషద్దేవిని వివేకసంగముకై ప్రోత్సాహపెట్టుచున్నది. మఱియును గామునితోడఁ దిరుగు ధర్ముఁడు వైరాగ్యాదులచే భేదమొందింపఁబడినట్లు కనఁబడుచున్నాఁడు. ఏలయన, కామునినువిడిచి కనఁబడకుండ నెక్కడనో తిరుగు

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

చున్నాఁడు. కాన నీవిశదపఱిచికొనఁబడిన యంశములను జిత్తగించి మహారాజు తర్వాతకార్యము నాజ్ఞాపింపవలయును అని.

మహామోహుఁడు—(ఉత్తరముచదివి). ఆ. ఏ మిట్లతిమూఢులై శాంతికిని వెఱచుచున్నారు. ఇది యెట్లుసంభవించును, అది నిజమే.

ఉ. వాను నజాండభాండములు పద్మజుఁడద్రిసుతోప గూహనా
నూనసుఖ భ్రమన్నయనయుగ్ముఁడు దక్షమఖాంతకుండు నీ
శానుఁడు, శ్రీకపోలవిలసన్మకరాంకిత వక్షుఁడబ్ధిని
ద్రాణుఁడు దైత్య సూదనుఁడు, దాల్తు రిఁకెవ్వరు శాంతిచింతనల్.

(పురుషునిగుఱించి) జాల్మకాముని యొద్దకుఁ ద్వరఁగాఁ జని "ధర్ముఁడు దురభిప్రాయము గలవాఁడని మాకుఁ దెలియవచ్చినది గావున నీవు వానిక్షణమైన నమ్మవలదు. గట్టిగఁ గట్టిపట్టుకొనునది" అని మేమాజ్ఞాపించితి మని చెపుము.

పురుషుఁడు—చిత్తము అని వెడలెను.

మహామోహుఁడు—(తనలోనాలోచించి). శాంతినడంచుట కుపాయ మేమి. పోనిమ్ము, వేరుపాయమేల క్రోధలోభులె యీకార్యమునకంతకుఁ జాలినవారు. (పైకి) ఎవరెవరిక్కడనున్నారోయి.

ద్వారపాలకుఁడు—(రంగము ప్రవేశించి) స్వామి! సెలవిండు.

మహామోహుఁడు—క్రోధలోభులఁ దత్క్షణము పిలిచికొనిరమ్ము.

ద్వారపాలకుఁడు—అయ్యా తమరుసెలవిచ్చినట్లె (అని వెడలెను.)

(తరువాతఁ గ్రోధలోభులు రంగముఁ బ్రవేశించుచున్నారు.)

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

క్రోధుఁడు—శాంతిశ్రద్ధా విష్ణుభక్తులు మహారాజునకుఁ బ్రతికూలము
సేయుచున్నారు అని నాఁచెవిని బడినది ఆహా నేను బ్రతికియుం
డ, వీ రెట్లు చావునకు సాహసించిరి. అల్లెకా.

మ. కనలేకుండఁగఁ గార్యమాంధ్యము, హితోక్తంబుల్విన, న్రాక, యుం
డను బాధిర్య, మొనర్తు; శాస్త్రమున ఘటంబుంజిరాధీతముం
బునరభ్యస్తముఁ జేయఁ బండితుస కేన్పుట్టంగ నీన్బుద్ధి; చే
తనునింజేతనపీడఁ జేయుదును; మత్ప్రాబల్యమింతంతయే.

లోభుఁడు—ఓరీ నేఁబట్టుకొన్న ప్రాణులుకోర్కులను నేళులబంతినే దాఁటలేరు. శాంత్యాదులందలంపరని చెప్పనేల? చూఁడు మిత్రుఁడా.

చ. కలవు కరు ల్మదాంబు కృశగండము లీయవి మాకు; గుఱ్ఱము
ల్గల వతివాయువేగము; లిఁకంగడియించెదఁ బెక్కు; వస్తువు
ల్గలిగె, గడించుచుంటి, ని విఁకంగడియించెద నంచు నెక్కువ
ల్దలఁచుచుఁ జింతలంజివుకులంబడు మర్త్యులకోర్పెదక్కటా.

క్రోధుఁడు—చెలికాఁడా? నాప్రభావమెఱుఁగుదువా.

ఉ. ఋభుపతిచంపెఁద్వష్ట సుతువృత్రుని; నర్ధసుధాంశు మౌళియ
బ్జభవుశిరంబుఁ దున్మెఁగుశజన్మ వసిష్ఠజహంతయయ్యె; గీ
భర్తృతము ల్సదాచరణధీరగతు ల్సు వివేకముల్ప్రితా
పభవనముల్గులంబులు జవంబున నేఁ బొలియింప జాలుదుర్.

లోభుఁడు—తృష్ణా ఇటురమ్ము.

తృష్ణ—(రంగము ప్రవేశించి) అయ్యా సెలవేమి.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

లోభుఁడు—ప్రియురాలా వినుము-

చ. కలిగినదానికంటె నధికంబుగ నాశలవేరి తాళ్ళ బ
ద్ధులయి పొలమ్ములూళ్లు లేతదోఁటలు గోటలు గోరువారికిం
బొలతిరొ తృష్ణ? నీవు దయఁబూని ననుప్పలిపించితేని, ల
క్షలు కమలోద్భవాండములు కల్గినఁబో! శ్రమవార్తయెట్లగుర్.

తృష్ణ—అయ్యా! యీపనియందు నాయంతన నాకె మెప్పుకును గట్టి పట్టు, ఇపుడుసామి సెలవుచేఁ గోటిబ్రహ్మాండములు మ్రింగినను నాకడుపు నిండదు.

క్రోధుఁడు—హింసా? యిటరమ్ము.

హింస—(ప్రవేశించి) ఇదిగోవచ్చినదానను, అయ్యా! సెలవిమ్ము.

క్రోధుఁడు—నీలవేణీ, నీవిల్లాలుగా నుండ, మాతా పితృవధమును మాకు సుకరమె. అవుఁగదా-

చ. ఎవతె పిసాసితల్లి; పితయెవ్వఁడు; సోదరులేరుపుర్వ లిం
దెవ; రిట; బంధువర్గము నిదెయ్యది? జ్ఞాతులు కూళయెమ్మెకాం
డ్రవలెఁజరింత్రునధ్యులె కడంగి (చేతులునలుపుకొని)కులంబిదియెల్ల
బాలురున్మిపులకయుండఁజంపక, శమింపవుక్రోధశిఖిస్ఫులింగముల్.

(చూచి) ఇదిగో సామియిచ్చట నున్నాఁడు, కావున నొద్దకు వెడలుదము. (అందఱు చేరి) జయముజయము మహారాజ.

మహామోహుఁడు—శ్రద్ధకూఁతురగు శాంతి మాకుఁ బగతురాలు దానిని మీరు సంహరింపవలయును. (అందఱు) దేవర సెలవిచ్చినట్టె- (అని వెడలిరి.)

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మహామోహుఁడు—శ్రద్ధయొక్క కూఁతు రని చెప్పుటచేత నింకొక యుపాయమునుమనసునకుఁ దగిలినది. అదిసరియేకా- “శాంతి తనతల్లియైన శ్రద్ధకు విధేయురాలు కావుననే దే నొక వెరవున నుపనిషత్సమీపమునుండి శ్రద్ధను బాగుగఁ దొలఁగింపవలయును. అంతఁ దల్లి నెడఁబాయుటనగువంతచే నానాఁటికి దిగనాటి యతిసుకుమారియగు శాంతియంతము నొందును. శ్రద్ధనాకర్షించుటకు నెఱయూరియగు మిథ్యాదృష్టియె కడుంబ్రాఁధురాలు” అని, కావున నాపనికామెనె నియోగించెద- (ప్రక్కకుఁ జూచి) విభ్రమావతీ ? మిథ్యాదృష్టిని శీఘ్రముగా బిలుచుకొనిరమ్ము.

విభ్రమావతి—దేవర సెలవుప్రకారము (అని, వెడలి మిథ్యాదృష్టితో రంగము ప్రవేశించుచున్నది.)

మిథ్యాదృష్టి—సఖీ బహుకాలమునుండి దర్శనమునకు వచ్చుచుండలేదని నెపపెట్టునేమో నేను మహారాజు ముఖమెట్లు గనుఁగొందును.

విభ్రమావతి—సఖీ ? నీముఖముచూడఁగానె, మహారాజెడలె యెుంగఁడు. నీనేరము లెంచుట యెట్లు.

మిథ్యాదృష్టి—సకియా ? నాసౌభాగ్య మసత్యముగా నెంచి యపహాసము సేయుచున్నావా.

విభ్రమావతి—ఇపుడె నీసౌభాగ్యముయొక్క యసత్యత్వముంగనుఁగొందును మఱియొకమాట విను ప్రియసఖీ కన్నులునిద్దురకు వాఁచినట్లున్నవి. నిజముగా నీకన్నులకట్టి జాగరమునకుఁ గారణమేమి ?

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మిథ్యాదృష్టి—ఒక్క వల్లభుఁడున్న స్త్రీకైన నిద్రదొరకుట కష్టము. లోకులెల్ల వల్లభులైన మాకది వాకొన నేల.

విభ్రమావతి—ప్రియసఖికి వల్లభు లెవరు.

మిథ్యాదృష్టి—మహారాజు, ఆపయిఁగాముఁడు, క్రోధుఁడు, లోభుఁడు, అహంకారుఁడు పోనిమ్ము వారు వీరని యెన్నికయేల ఈకుల మునఁబుట్టినవారెల్లఁ బిల్లవాఁడుగానీ, పడుచువాఁడుగానీ, ముసలివాఁడుగానీ నన్ను హృదయమున నుంచికొని రేయుంబగలు నభిరమించుచుందురు.

విభ్రమావతి—కాముసకు రతియుఁ, గ్రోధునకు హింసయు, లోభునకుఁ దృష్ణయు నని కడునలచిన లలన లున్నారని యీలోకమునఁ జెప్పుకొనుచున్నారే, నీవు మగలతో నెప్పుడు రమింపవారోర్తురా.

మిథ్యాదృష్టి—ఓర్వ రనెదవేమి- వారంద్రును నన్నువిడిచి నిమిష ముండలేరు.

విభ్రమావతి—సఖీ? మగలు నిన్నెంతోవలతురు, కావుననె, మొదలెరియ సవతులునయితము నీయనుగ్రహమునకు నిరీక్షించెదరు- దానసె నీకుద్దియగు ముద్దియ పుడమిపయిఁబుట్టదని పలికితి- సఖీ మఱియొక్కటి వక్కాణించెద, ఇట్లు కునికిపాట్లతో మనము పరవశమై తడబడునందెల సందడిసడయాడుచు మహారాజునకుఁ గాన్పడి ప్రియసఖి యాయనను మన ... న ననుమానపడఁజేసెదనని తలఁచెదను.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మిథ్యాదృష్టి—దీనిసనుమానమేమి- మేము మహారాజునాజ్ఞచేతనె యిట్లుహద్దుమీఱి తిరుగుచున్నాముగాదా- మఱియు నోసఖీ కంటఁబడఁగానె పరమానుగ్రహాభరితులగు పురుషులయెడఁ జడియం బనియేమి.

మహామోహుఁడు—ఓ ప్రియురాలు మిథ్యాదృష్టియప్పుడే వచ్చినదే; ఈమె యెట్లున్నదో-

చ. బలుపిఱుఁదు ల్ననడ న్జడను పర్వఁగ నించుకజాఱుమాల్యముల్దల సవరించు టక్కన విలాసమున న్భుజమెత్తి చంట లక్కుఁ లుగనఁజేసి కప్పుతొఁగగుత్తపుదండలఁ బోలువాలుచూపుల మదిర్ఘుల్లన, న్గడియముల్ఘలుఘల్లనఁ జేరవచ్చెడిన్.

విభ్రమావతి—అదిగోమహారాజు ప్రియసఖి చేరంజనుము.

మిథ్యాదృష్టి—(చేరి) జయముజయము మహారాజ.

మహామోహుఁడు—మత్తకాశినీ.

మ. పగులంజన్నుల గోటిగీఱలు పరిష్వంగంబు గావింపు మింపుగబీనోరు మదూపపీఠగతవై ? పాల్పొందు మీఁశాంకభూమిగశీతాచలనందని విలసన్నోన్మేషంబు నన్నుబ్బకాశుగసంతప్తిస్త కురంగలోచన ? శరచ్ఛుభ్రాంసు దీపాగినా.

మిథ్యాదృష్టి—చిరినవ్వుతో నట్లుచేయుచున్నది.

మహామోహుఁడు—(ఆలింగన సుఖము నభినయించుచు) అహాప్రియురాలు కౌఁగిలించుకొనుటవలన నెలజవ్వనము మరల నవతరించినది. కాకేమి.

చ. మునుదొలుజవ్వనంపుఁ బసఁబుటి మదిన్నలఁగించి యొండు బాపునుగనసీని యింపుననుముంచె మనోజవికార మేదినన్ ; ఘనమగు నెమ్మినీవిపుడు కౌఁగిటఁ జేర్పన దేమొ క్రొత్తయోయన నెదలోఁ దలంపుల నహాకను మాటుపడంగఁ జేసెడిన్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మిథ్యాదృష్టి—మహారాజా నేనిప్పుడు క్రొంబరువంబుంబొందితిని మనసులుగలిసిన మక్కువ యెన్నఁటికిని మాసిపోదుగదా? దేవరవారికి నాతలంపేకారణమునఁగలిగినదో సెలవిండు.

మహామోహుఁడు—ప్రేయసీ!

క. కదళీస్తంభనిభోరు?
మదిరాక్షి? బహిస్థితంబు మదికిస్స్మృతి కా
స్పదముగద ; నీవు నాదగు
హృదిభిత్తిని బొమ్మవోలె నెసఁగుదుగాదె.

మిథ్యాదృష్టి—మహానుగ్రహము. ఐన సెలవిమ్ము మహారాజా.

మహామోహుఁడు—నీవన్నిచోట్ల ననయవముల నాచ్ఛాదించుకొనకయె, తిరుగుచుఁ బనులుజరపునది. ఇంకొకటి. బానిసబిడ్డయగుశ్రద్ధ వివేకునితోనుపనిషద్దేవ్యషనుగూర్చుటకుదూతికయైనది. కావున—

క. కులముచెడఁబుట్టె, నవినయ
ముల పుట్టినయిల్లుపలుచ, ములుచల నెంటన్
వలచితిరుగు నలఘుండను
బలిమిన్నిగ లాగి త్రోయు పాషండులలోన్.

మిథ్యాదృష్టి—ఈపాటిపనికి నేలికకింత యాగ్రహమేల? మీ యానతి వినగానె శ్రద్ధదాసివలె వశురాలగును. నేనామెతో "ధర్మము సత్యము. మోక్షముకల్ల. వేదమార్గము దబ్బఱ. శరీరసుఖమునకు విఘ్నమొనరించు శాస్త్రవాదములు బొంకు. స్వర్గాశను గలిగించు యజ్ఞవిద్యయును నమ్మఁదగదు." అని వివరింపం దత్క్షణము వేదమార్గమె విడుచును. ఉపనిషత్తును విడుచునని వేరె చెప్పవలయునా. మఱియు విషయసౌఖ్యమునకు విరుద్ధ

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మయిన మోక్షమున దోషములు ప్రకటించి శ్రద్ధ కుపనిషత్తు నందుఁ బ్రేముడి యుడిగించెద.

మహామోహుఁడు—ఇట్లైనం బ్రియురాలు నేమకు నొనడినపని చక్కఁగా సాధించినదియె. (అని మరలం గౌఁగిలించుకొని ముద్దుపెట్టుకొనుచున్నాఁడు)

మిథ్యాదృష్టి—ఆహా! యిట్లందరుచూడ, భర్త యిట్టి పనులకుఁ దెగించుటచే నేను సిగ్గుపడుచున్నాఁను.

మహామోహుఁడు—అయినం గానిమ్ము. కేళీగృహమె ప్రవేశింతము.

(అనుడు నందఱు వెడలిరి)

ఇది శ్రీమద్ద్వివేదివంశమౌక్తిక సోమనాథదేశిక ప్రసాద సమధిగతతత్త్వశాస్త్రిసనామకన్యాపరిణేత్రాకుండి వేంకటాంతర్వాణి పుత్రి సీతారామాగ్రిజ వ్యాసమూర్తిశాస్త్ర్యాంధ్రీకృత శ్రీవ్యాసలింగేశ్వరార్పిత శ్రీకృష్ణమిశ్రవిరచిత శాంతరసా సారప్రబోధ చంద్రోదయ నాటకమున మహామోహవిలాస నామకము ద్వితీయాంకము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శ్రీ

ప్రబోధచంద్రోదయము.

తృతీయాంకము.

(తరువాత శాంతియుఁ గరుణయు రంగము బ్రవేశించుచున్నారు)

శాంతి.—(కన్నులనీరుపెట్టుకొని) అమ్మా! అమ్మా! ఎక్కడ నున్నావు నాకన్నులకుఁ బండువుఁ జేయుము. ఏలయన,

చ. అభయచరన్మృగాటవులు, హరి ఝరాచలపాళి, పుణ్యదే
వభవనపఙ్క్తి, సంతత తపస్స్థిరతాపసు, లేమెప్రీతికి
న్నభిభవము ; లట్టినీవెటులు ప్రాణముఁదాల్చెదు వేదబాహ్యదు
ర్విభుతకు లోఁగుచుం గటికవేశ్మముఁ జేరుగవోర్ధముంబలెన్.

బ్రతికియున్నదని యూహింపనుసైతము గూడదు. ఏమన,

తే. గీ. నన్నుఁగానక, శ్రద్ధ, తానంబుఁ జేయ;
దారగింపదు; మంచినీరాన; దర్ధ
నిమిషమేనియుఁ బ్రాణంబు నిల్పనేర
దొడల; నెటువచ్చెనో దైవయోగ మకట!

కాఁబట్టి శ్రద్ధనువిడిచి యల్పకాలమైన శాంతి బ్రతుకుటనగుఁబాటె సఖీ! కరుణా! నాకై సొదఁ బేర్పుము. శీఘ్రముగానె యగ్నిప్రవేశముఁజేసి యామెను జేరుకొందును.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

కరుణ—(కన్నుల నీళ్ళు తెచ్చుకొని) సకియా! యిట్లు కనకనలాడు నిప్పుమంటలవలెఁ జెవులెరియించు మాటలాడుచు నన్నివిధముల నాప్రాణములకు హానిజేయుచున్నావు. అట్లుగాక మహామోహునకు వెఱచి యెక్కడనైన దాఁగియున్నదేమో. ఇచ్చటచ్చట భాగీరథీతీరముల మునిజనులు తఱుచుగ సంచరించు తపోవనములయందు నేర్పుతో వెదకుదనుక నాయందు ననుగ్రహము న నించుకతడవు ప్రాణములు నిలుపుకొమ్ము.

శాంతి—చెలియా! వెదకుటయేల.

ఉ. తిన్నెలనివ్వరుల్నెఱవు తీరములొప్ప నదుల్ప్రవస్థసం
ఛన్నము, లాహితాగ్నుల నిశాంతము లధ్వరహేతువస్తుసం
పన్నము, లాశ్రమంబులెట బాగుగఁగాంచితి నాల్గు నెండునెం
డెన్నిక; శ్రద్ధవార్తయును నేయెడ విన్నదిలే దయో చెలీ.

కరుణ—సఖీ! నేనొక్కటి వక్కాణించెద. ఆ సాత్త్వికశ్రద్ధయే జీవించియున్నయెడ నామె కట్టిదుర్గతి సంభవింపదని యూహించెద. అట్టి మహాపుణ్యాలిట్టి పడరాని పాట్లు పడుదురా.

శాంతి—కర్మము చాలకున్నఁ బడరానిపాట్లేవి.

మ. ఉనిచెజ్ఞానకి, లక్ష్మి, లంకను నుదశాస్యుం, డాశరులుర్త్రక్ష్మద్రయీ
వనితంజేర్చిరి నాగలోకమునకు; న్బాతాళకేతుండునా
దనుజేంద్రుండు మదాలసంగొనియె గంధర్వాత్మజన్మాయచే
త; నయాశేవిషమమ్మలు స్గుటిలముల్దైవార్థ సంకల్పముల్.

కావునం, గానిమ్ము. పాషండుల యిండ్లయందే బాగుగా వెదకుదము.

కరుణ—అట్లు కావింతము. (అని నడచుచున్నారు.)

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

కరుణ—(భయముతో) సఖీ! రాక్షసుఁడు. రాక్షసుఁడు.

శాంతి—ఏడీ! రాక్షసుఁడు!

కరుణ—సకియా! చూడుమిదిగో వీఁడో డిగిల్లుమలపుటడుసునం బడన గుట గోతకుం బుట్టిన యిల్లయి చూడఁగూడని యొడలు, ను న్మార్జింపఁబడిన వెంట్రుకలును, దిసమొలయును, జేత నెమిలి కుంచెయును, గలిగి మనకెదురుగనె వచ్చుచున్నాఁడు.

శాంతి—సఖీ! వీఁడు బలహీనుఁడుగానెయున్నాఁడు. గాన రాక్షసుఁడు గాఁడు.

కరుణ—అట్లయిన వీఁడెవ్వఁడై యుండును?

శాంతి—సఖి! పిశాచమని తలంచెదను.

కరుణ—మెఱయు బలువెలుంగుల తండములచే లోకము నెడమునం గంటికి చీఁకటి యడఁగింపం బ్రచండమగు మార్తాండ మండలంబు గాజ్జ్వలంనుండంబిశాచముల కవకాశమెట్లు.

శాంతి—అట్లయిన నవ్యవధానముగానె నరకద్వారమునుండి వెలువడిన నారకియెవ్వఁడో కానవచ్చును. (చూచి ఆలోచించి) ఆ తెలిసినది. మహామోహ ప్రవర్తిత సిద్ధాంతుఁడగు దిగంబరుఁడు. కావున వీనిజూడకుండ, నన్నివిధముల దూరముగాఁదప్పుకొనవలయును. (అని మొగము ద్రిప్పుకొని నిలుచున్నది.)

కరుణ—సఖీ నేనిందు శ్రద్ధను వెదకుదనుక నించుకతడవు నిలువుము. (ఇద్దఱు నట్లునిలిచిరి)

(తరువాతఁజెప్పినట్టులె దిగంబరుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

దిగంబరుఁడు—అర్హ్వవంతులకు నమస్కారము. తొమ్మిదిద్వారముల గల గృహమ్మునడుమ నాత్మదీపమువలెఁ బ్రజ్వలించు చు

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

న్నాఁడు. ఇది శ్రేష్ఠుఁడగు బుద్ధునిచేఁ జెప్పఁబడిన పరమార్థము మోక్షసౌఖ్యప్రదమగును. (కొన్నియడుగులు నడిచి, ఆకాశమునఁ జెవిపెట్టి) ఓరోరి శ్రోతలారా! వినుండు.

క. మలబుద్బుదంబు మేను! స
కలజలముల దీనికెట్లు గలుగుశుచిత; ని
ర్మలశీలుఁ డాత్మః తెలియ
న్వ్రాలయునుల మతమదుఋషుల పరిచరణమునన్.

ఏమి! ఋషులపరిచరణమెట్టిది అనుచున్నారా! అట్లయినవినుండు.

క. దూరమున మ్రొక్కి పదములు
గారవమునఁదనియఁబెట్టి కలమాన్నంబు
న్వారు రమించుచునుండఁగ
నారులమదినీసువదలి నడవఁగవలయున్.

(తెరవంకఁజూచి) శ్రద్ధా! ఇటరమ్మ. ఇటరమ్మ.

(తరువాతవానివేసముంబోనివేసముగల శ్రద్ధరంగముప్రవేశించుచున్నది)

దిగంబరుఁడు—శ్రోతృసంఘము నొకక్షణామైన విడునకుండునది.

శ్రద్ధ—రాజకులము సెలవిచ్చినట్లె (అని వెడలెను.)

కరుణ—అనుఁగుంజెలీ! ఊరడుము. నేనహింసవలనం బాషండులకును దమస్తనూజయగు శ్రద్ధయున్నదని విన్నాను. కాఁబట్టి యిది తామసశ్రద్ధ కాఁదగును.

శాంతి—(ఊఁటడిల్లి) సఖి! అవు నిదినిజమె. సరిగదా.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

క. చెడునడతగలిగి, కన నల
జడి నించెడు నీ దురాశ చక్కనినడతం
గడునింపుఁగులుకు కన్నా
బిడ నెటు పోలంగఁగాంచవిన్నాణంబుల్.

కావునం గానిమ్ము. సౌగతులం దీమెను వెదకుదము.

(అని శాంతికరుణలు నడుచుచున్నారు)

(తరువాత బుద్ధాగమానుసారియగు భిక్షువు చేతంబుస్తకముపట్టికొని ప్రవేశించుచున్నాఁడు.)

భిక్షువు—(ఆలోచించి) ఓయోయుపాసకులారా!

చ. కలవలెనెందుఁ గల్పితము గావున లోనివెయయ్యువస్తువుల్
నెలియవివ్వాలెఁ దోఁచు క్షణవిప్లవ శీలములే యతత్త్వముల్
వెలయుచునున్నదా తెలివి వెల్లియె యిష్టలవాటులన్నియుం
బొలియుటఁ బట్టిగోచరము పొందికఁబాయుటఁ గేవలాత్మమై.

(కొంచెమునడచి. వెండియుబాగడికతో) అవురవుర సౌగతమతమునం దు సౌఖ్యమును మోక్షమును గలదు గాన నిదియె ప్రశస్తము అవుగదా?

మ. మనసున కెక్కుభూమి, గృహమధ్య నివాస, మభీప్సితల్పాణి
గ్వనితలు, దోఁచినప్డు తినవచ్చును రుచ్యము. నున్నుపాన్పుల
న్నెసరున జవ్వనుల్గొలువ నిద్దపురాతిరి వెండబైళ్ళఁజుం
బనపరి రంభణోత్సవన మంచితసౌఖ్యవిహారమబ్బెడిన్.

కరుణ—సఖీ ? ముద్రితాడువలెఁ బొడవైన పీఁడేవాఁడు. (వ్రేలంగావి ప్రావలువలుగట్టి జుట్టులేకుండ గొరిగినతల కాయతో నిచ్చటికె వచ్చుచున్నాఁడు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శాంతి—సఖీ ? వీఁడుబుద్ధాగమాభిమానియగు భిక్షువు.

భిక్షువు—(ఆకాశముం గాంచి జోరఁబెట్టి) ఓయోయుపాసకులారా? భిక్షువులారా? భగవంతుఁడగు సుగతుని వాక్యామృతము వినుఁడు. (పుస్తకముచదువుచున్నాఁడు) నేనుదివ్యదృష్టిచే లోకుల సుగతి దుర్గతుల జూచుచున్నాను. క్షణికములు పదార్థములు. అన్ని యుసుద్ధినొందింపఁ బడును. స్థిరుఁడైనయాత్మలేదు. కాబట్టి భిక్షువులుభార్యలనంటికొన్న నోర్వామిం జెందరాదు. ఓర్వామి యను నది మనమ్ములను మలినమ్ముంజేయును. (తెరకెలనికిం జూచి) శ్రద్ధా! ఇటురమ్ము. (రంగముప్రవేశించి)

శ్రద్ధ—రాజకుల మానతియొసఁగుతను.

భిక్షువు—ఉపాసకులను భిక్షువులను నెప్పుడుఁ గౌఁగిలించుకొని యుండునది.

శ్రద్ధ—రాజకులము సెలవిచ్చినట్లె. (అని వెడలెను)

శాంతి—సఖీ! (ఇదియుందామసశ్రద్ధయే.)

కరుణ—ఇది నిజమె.

దిగంబరుఁడు—(భిక్షువునుఁజూచి అబ్బురముతో) ఓరోరి భిక్షుఁడా! ఇటు రా. ఏదియో అడిగెదను.

భిక్షువు—(కోపముతో) ఆ! పాపా! పిశాచరూపా! ఇటు వేరెలద వేలరా ?

దిగంబరుఁడు—ఓరీ! కోపముమాను. శాంతివిషయ మడిగెదను.

భిక్షువు—ఓరి దిగంబరా! శాస్త్రముమాటకూడ నెఱుఁగుదువా. కానీ తెలివి తెల్లమెయగును. (దగ్గఱకు వెడలి) ఏమడిగెదవు ?

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

దిగంబరుఁడు—బాగుగఁ జెప్పుము. ఉత్తరక్షణమున నశించు నీవెవని కొఱకీవ్రతము చేయుచున్నావు?

భిక్షువు—ఓరీ విను అహంవృత్తి ప్రవాహమునఁబడిన యొకక్షణికమైనఁ విజ్ఞానము క్షీణవాసనమై ముక్తి నొందును.

దిగంబరుఁడు—ఓరిమూఢుఁడా! ఏదోయొక మన్వంతరమున నెవఁడో యొకఁడు ముక్తినొందిన, నిప్పుడు నశించిననీకు వాఁడేమి యుపకారము చేయును. మఱియొకటి కూడ నడిగెదను. ఎవఁడు నీ కిట్టిధర్మముపదేశించెను?

భిక్షువు—సర్వజ్ఞుఁడు భగవంతుఁడునయిన బుద్ధుఁడె యీధర్మముపదేశించెను.

దిగంబరుఁడు—అరే బుద్ధుఁడు సర్వజ్ఞుడైనటు ప్రమాణమేమి.

భిక్షువు—ఓరీ? ఆయనశాస్త్రమువలననె బుద్ధుఁడు సర్వజ్ఞుఁడని ప్రసిద్ధుడయ్యెనురా.

దిగంబరుఁడు—ఓరి బుద్ధిహీనుఁడా! వానిమాటచేతనే వాఁడు సర్వజ్ఞుడని నమ్మితివేని యప్పుడు నేను సర్వమెఱుఁగుదును. మాకు నీవు, మీనాయనయు, మీతాత మొదలిరువదియొక తరముల దనుకను దాసులరు, అని నామాటవలనను నమ్ముము.

భిక్షువు—(కోపముతో) ఆ. పాపా. పిశాచహాపా. మలపుటదుసుదాల్పా నీకు నేనుదాసుఁడనురా.

దిగంబరుఁడు—ఓరీ? పడపుఁజేడెల కోడెకాఁడా? చెడుబోడా? నేనిది ఉదాహరణము గనఁబర్చినానురా. నీకిది మంచిదిగావున నమ్మకముగఁ జెప్పెదను విను. బుద్ధమతమును విడిచి, యర్హన్మతమును నమ్మి, దిగంబర వ్రతమె ధరింపుము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

భిక్షువు—ఆ. పాపా. నీవుచెడి, యితరులను సయితము చెఱుపఁగోరు చున్నావా?

కం. వదలి స్వతంత్రత్వమనం
ద్రిదివ ప్రభుఘనసుఖంబనిందితుఁ డెవ్వం
డెదఁగోరుఁ బిశాచత్వముఁ
బదరంజనులెల్లనీవు బలెపాపాత్మా?

మఱియు—అర్హంతుని ధర్మోపదేశమును మాత్ర మెవఁడునమ్మును.

దిగంబరుఁడు—చంద్రసూర్యగ్రహణములు, గ్రహనక్షత్రచారములు, గురుశుక్రుల యుదయాస్తమయములు చంద్రుని వృద్ధిక్షయాదులును శాస్త్రమునం జెప్పినట్లు ప్రత్యక్షము లగు చుండుటవలన భగవంతుఁడగు నర్హంతుని సర్వజ్ఞత్వము నిర్వహింపఁబడును.

భిక్షువు—(నవ్వి) అనాది గావచ్చు జ్యోతిషశాస్త్ర సంబంధియగు నతీంద్రియజ్ఞానమున వంచింపఁబడిన నీచేత నతికష్టమైన యీవ్రతము ధరింపఁబడినది. సత్యముగా!

చ. అగునుశరీర మెంతటిది, యంతటిజీవుఁడు ముజ్జగంబు లే
పగిదినెఱుంగఁ జాలెడిని, (బల్కుము) సంగతిలేక, నేయి వ
త్తిగలుగఁగుండ యందిడిన దీవియకుం గొడిమాయకున్న, మ
ధ్యగృహగతంబులైనను బదార్థములం బ్రకటింప శక్యమే.

కావున నిహపరలోకములకు దూరమైన యార్హత మతము కంటె ధర్మము వినాగా, సుఖమునిచ్చుసుగతమతమె యతిసుందరమని యెన్నుచున్నాము.

శాంతి—సఖీ! మఱియొక నైపుణకుఁ బోదము.

కరుణ—సరియే.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శాంతి—(చూచి) ఇదిగో యెదుటఁగాపాలికుఁడు. కాన, యిక్కడసు గనుపెట్టెదము.

(తరువాత సోమసిద్ధాంతానుసారియగు కాపాలికుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

కాపాలికుఁడు—(కొన్నియడుగులునడిచి)

చ. అమరుతుభూరి భూషలు నరాస్థులపేరులఁ దత్కపాలపా
త్రమున భుజింతు; నుందునెనరన్బితృకానన భూమియందు; యో
గమనెడు కాటుకన్గనులఁ గాంచెదఁ దత్త్వము; భిన్నమయ్యు లో
కము దమలోన నీశ్వరునికంటె నభిన్నము విశ్వసింపుఁడీ.

దిగంబరుఁడు—అహో. ఈపురుషుఁడు కాపాలికవ్రతస్థుఁడు. కావున వీనినైతమడిగెదను. (చేరి) ఓరోరి! మానిసి యెంపసొమ్ముల దాల్చు కాపాలికా? నీధర్మమెట్టిది? నీమోక్షమెట్టిది?

కాపాలికుఁడు—ఓ దిగంబరుఁడా! ముందుమాధర్మము తెలిసికొనుము.

శా. మస్తిష్కాక్తనసాభిఘారితమహామాంసాహుతు ల్వేల్తు; స
ద్యస్త్రీక్షాసి నికృత్తకంఠ విగళద్రక్తో రుధారోల్బణా
న్యస్తాంచత్పురుషోపహారబలుల న్నాధున్మహా భైరవు
న్విస్తీర్ణాత్మునిఁగొల్తు పిప్పుపుటియ స్బిల్తున్సు రాపారణన్.

భిక్షువు—(చెవులుమూసికొని) ఔరౌర ఈధర్మానుష్ఠాన మతిదారుణముగా నున్నది.

దిగంబరుఁడు—అర్హంతుఁడ అర్హంతుఁడ ఎవఁడో మహాహింసకుఁడీ తుచ్ఛుని వంచించెను.

కాపాలికుఁడు—(కోపముతో) ఆ. పాపా. పాషండాధమా తలవెంద్రుకలుత్సూరించుకొన్నములుధా! చండాలవేషా, ఓరీ పదునాలుగు

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

లోకములకు సృష్టిస్థితిప్రలయ కర్తయు నుపనిషత్సిద్ధాంత ప్రసిద్ధ మహిముఁడును బార్వతీపతియునగు పరమేశ్వరుఁడు వంచకుఁడురా. అట్లయిన నీ ధర్మముయొక్క మహిమను గనఁబల్చెదము.

మ. అరుదేరంబొనరింతుఁ; జూడు; హరిశర్వాంభోజ గర్భాదికా
మరుల ; న్మింటఁజరించు చుక్కలుగతుల్మానన్నిరోధింతు, నీ
పురతర్వద్రిధరన్ధరస్సలిల సంపూర్ణంబు గావింప, స
త్వరమత్తోయము సర్వమున్మరలనేఁ ద్రావంగనుంజాలుదుఁన్.

దిగంబరుఁడు—ఓరి కాపలికుఁడా! కావుననె యెవఁడో నైంద్రజాలికుఁడు మాయగనఁబర్చి వంచించెనని పలికితిని.

కాపాలికుఁడు—ఆ. పాపా. మరలం బరమేశ్వరు నైంద్రజాలికుఁడని దూషించుచున్నావా? కాఁబట్టి నీదౌర్జన్యము సహింపరాదు (కత్తియొఱ నెఱకి)

చ. కఱకగు నీ యసిన్నఱకఁ గంఠపునాళమునుండి మింటికి
న్బఱచు సఫేనబుద్బుద నవక్షతజౌఘకణముల న్గమాయి వా
చఱచుటఁ బుట్టుడాండ పటుశబ్దమునంజనుదెంచి భూతము
ల్తఱచయికొల్చు భర్గవనితం బరదేవతఁ దృప్తి పర్చెదన్.

(అని కత్తి యెత్తుచున్నాఁడు.)

దిగంబరుఁడు—(భయముతో) మహారాజా? "అహింసాపరమోధర్మ" యని భిక్షుని శరణుఁజొచ్చుచున్నాఁడు.

భిక్షువు—(కాపాలికుని నివారించుచు) మహారాజా! ముచ్చటగా వచ్చినవాగ్వాదముంబట్టి యీదీనునింజంపఁదగదు.
(కాపాలికుఁడు కత్తియొఱలో వేయుచున్నాఁడు.)

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

దిగంబరుఁడు—గుండెలు పదిలపఱచుకొని మహారాజా ? భయంకర మగు కోపపరవశత్వ ముడిపినం దరువాతనేనేమైన నడుగఁ గోరెదను.

కాపాలికుఁడు—అడుగుమడుగుము.

దిగంబరుఁడు — మీపరమధర్మము విన్నాము. మోక్షమెట్టిదో ?

కాపాలికుఁడు—విను.

మ. కన మెచ్చో పనితాదుల న్విడిచి సౌఖ్యంబెప్పు డానందవే
దనహీనంబగు జీవునున్కి యుపలత్వంబెట్లు ప్రార్థ్యంబు ; మా
నిని పార్వత్యుపమాన సంతసమునన్ జేయన్సమాలింగన
మ్మును గ్రీడించును జంద్రచూడతనుఁడై ముక్తుం, డి టీశుండనన్.

శాంతి—పాపమడఁగు తన్పాసమడఁగుత ఆహా యీమతశాస్త్రమున కును భగవానుఁడగు పరమేశ్వరుఁడు కర్త యూ. చిత్రము దురాత్ము లందఱకంటె నధికులమని తమ్మె పొగడుకొందురు.

భిక్షువు—మహారాజా వైరాగ్యములేనివానికి మోక్షముకలుగునన్న నమ్మరాదు.

దిగంబరుఁడు—ఓరి కాపాలికుఁడ ? కోపపడకున్న మాటాడెదను. శరీర ధారియు సకాముఁడును ముక్తినొందునన్న వేద మొప్పదు.

కాపాలికుఁడు—(తనలో) ఓ వీరిద్దఱ యంతఃకరణము నశ్రద్ధచే నిరసిం పఁబడినది. కానీ యిప్పుడిట్లుచేసెదను. (అందఱు వినునట్లుగా) తెల్లవంకఁజూచి శ్రద్ధా ? ఇప్పుడిటరమ్ము.

(తరువాతఁ గాపాలినీరూపముధరించిన శ్రద్ధ రంగమునకు వచ్చుచున్నది.)

కరుణ— రజఃపుత్రియైన శ్రద్ధను గనుంగొనుము. ఇది యెట్టిదన—

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

క. మానిసిమెుమ్మల పేరులఁ
బూని, శరీరమ్మనిండ భూషలఁ, గుచభా
రానత నితంబినిమృగాం
కాననపంకజనయన యెుయారిమెఱసెడిఁ.

శ్రద్ధ—(కొన్ని యడుగులునడిచి) ఇదిగోవచ్చితిని దేవర ? యానతిమ్ము.

కాపాలికుఁడు—ప్రియురాల కాని పట్టుపట్టు నీభిక్షుని మొదటఁ బట్టుకొమ్ము.

శ్రద్ధ—(భిక్షుని గౌఁగిలించుచున్నది.)

భిక్షువు—(సంతోషముతో) గౌఁగిలించుకొని గగుర్పాటు గనుపఱుచుచు (గొందఱువినునట్లుగా) అవురా! కాపాలినీస్పర్శమెంత యానందము గలిగించుచున్నది. అవుగదా-

మ. ఒనరింపంబరిరంభ మొత్తుచును బీనోరోజులప్రండల
స్ఘనరాగాంధల నెందఱిఁ గుఱుల లక్ష న్బుద్ధుల న్హింసనే
సిన పాపంబగుఁగాతఁ గల్లయయిన ; న్సేవింపఁగాపాలినీ
స్తనముల్గౌఁగిటఁ జేర్పఁ గల్గుసుఖవిస్తారంబు నేనెన్నఁఁడుఁ.

ఓహో కాపాలికుని చారిత్రము మెచ్చఁదగినది. ఆహా సోమసిద్ధాంతమెంత మేలైనది ఈధర్మమద్భుతము. ఓమహారాజా మేమెల్లవిధముల బుద్ధమతమును విడిచి పరమేశ్వర సిద్ధాంతములోఁ బ్రవేశించినాము. కావున నీవాచార్యుడఁవు. నేను శిష్యుఁడను. నన్నుఁబరమేశ్వరదీక్షం జొరబెట్టుము.

దిగంబరుఁడు—ఓరీ భిక్షూ! నిన్నుఁ గాపాలినియంటికొనుటం జెడితివి కావునందవ్వుగందొలఁగుము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

భిక్షువు—ఆ. పాపా. కాపాలిని యాలింగన మహాసంభ్రిమమున మోసపోతివి.

కాపాలికుఁడు—ప్రియురాలా ? దిగంబరు నంటికొనుము.

(కాపాలిని దిగంబరుని గౌఁగిలించుచున్నది .)

దిగంబరుఁడు—గగుర్పాటుతో ఓయర్హంతుఁడ. ఓయర్హంతుఁడా. అహా కాపాలినిస్పృశించుటం గలుగునానందము. తరలాక్షీ ? మరల నొకమాటిపుడు గౌఁగిలి యొసంగుము. (తనలో) అరే దుర్వారమైన యింద్రియవికారము సంభవించినదిగదా. ఇపుడు దీని మాటికొననేమి సాధనమున్నది. ఇక్కడఁ దగినదేది. కానీ నెమిలికుంచె యడ్డము పెట్టుకొనుచున్నాను. (అట్లుచేసి.)

క. బలవద్వ్యాథశరవ్యా
కులబాలకురంగనయన ? కోకస్తని ? నీ
వలరించినఁ గాపాలిని
యలబుద్ధశ్రద్ధ యేమి హానియొనర్చున్.

ఆహా కాపాలిక శాస్త్రమొక్కటియె సౌఖ్యమోక్షసాధనము. ఓఆచార్యా ! నేనునీకిప్పుడు భృత్యుడనయినాను. నాకునయితముమహా భైరవదీక్షం బ్రసాదింపుము.

కాపాలికుఁడు—కూర్చుండుఁడు.

(ఇద్దఱుంగూర్చున్నారు.)

కాపాలికుఁడు—(కోరంగొనివచ్చి ధ్యానము నభినయించుచున్నాఁడు.)

శ్రద్ధ—సామీ. కోరకల్లుతోఁ నింపఁబడినది.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

కాపాలికుఁడు—(చూచి త్రాగి మిగిలినదానిని భిక్షుదిగంబరులకిచ్చు చున్నాఁడు.)

తే. గీ. భైరవుఁడు సెప్పె ఘోరసంసారరోగ
వారణముపాశ విచ్ఛేదకారణమ్ము
త్రావుఁడీయమృతము దురితవనవీతి
హోత్రమునునాత్మ పశుభావ ముడిపికొనఁగ.

(ఇద్దఱు సంశయించుచున్నారు.)

దిగంబరుఁడు—మాయార్హ్మత మతమునం గల్లు ద్రావుటలేదు.

భిక్షువు—కాపాలికుఁ డెంగిలిచేసిన కల్లెల్లుద్రావుదుము.

కాపాలికుఁడు—(ప్రియురాలు మాత్రము వినునట్లు) ఓశ్రద్ధా? సందేహపడెదవేమి· వీండ్రకు నేఁడును బళుత్వ ముడుగదయ్యె. కావున మాముఖసంబంధము వలన సుర కపవిత్రత్వదోషము కలిగినదని తలంచుచున్నారు· కావున నీముఖమద్యముతోనించి వీరికొసంగుము· ఏలయన, తైర్థికులు "స్త్రీముఖంతుసదాశుచి" యని వచింతురు.

శ్రద్ధ—సామి సెలవుప్రకారమె (అని కల్లుకోరంగొని త్రాగఁగా మిగిలినదానిం దాపునకుఁ దెచ్చుచున్నది.

భిక్షువు—(మహానుగ్రహమని కోరంగొని గ్రోలుచున్నాఁడు.) ఓహో కల్లుతావి ?

మ. సుముఖాంభోజలు త్రావి యీఁబొగడపూజొంపంపుఁదావిం బ్రశ
స్యమురోచానలతోడ మాటికిని మద్యంబానసే ? దానసే
మమశాఘంబు కపాలినీవదన మద్యామోద మాధుర్యము
ల్గమకూడనుధ. మీఁదివాంఛ. విడు నిస్సందేహమేఁ జాలెదఁ.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

దిగంబరుఁడు -- ఓరిభిక్షూ ? అంతియుఁ ద్రాగివేయకు. కాపాలిని నోటి
ఎంగిలికల్లు నాకొఱకును గొంతయిమ్ము.

భిక్షువు—(దిగంబరునికి గిన్నెయందిచ్చుచున్నాఁడు.)

దిగంబరుఁడు—(త్రాగి) ఆహా కల్లుతీయందనము! అవురా రుచి! అద్ది
రా తావి! అహహా తనివి! బహుకాల మార్హాత మతమునం
బడియుండి కల్లుద్రావంగానక మోసపోతిని. ఓరీభిక్షూ! నాయొ
డలు తిరుగుచున్నది. కాఁబట్టి నిద్రించుచున్నాను.

భిక్షువు—అల్లు చేయుదము (ఇద్దరు పరున్నారు.)

కాపాలికుఁడు—నెలఁదీ వెలపెట్టి కొనకుండ నిద్దఱుదాసులు దొరకి
నారు. కావున నిప్పుడాడుదము. (ఇద్దఱు నాడుచున్నారు.)

దిగంబరుఁడు—ఓభిక్షూ! యీకాపాలికుఁడు లేక మనయాచార్యుఁడు,
కాపాలినితో జక్కఁగా నాడుచున్నాఁడు. కావున వీనితోడ
మనము నాడుదము.

భిక్షువు—ఇట్లొనర్తము. (కైపునందడఁబడుచు నాడుచున్నారు.)

దిగంబరుఁడు—బలవద్వ్యాధ శరవ్యా కుల బాలకురంగనయన ? కోక
స్తని ? (యను పద్యము జదువుచున్నాఁడు.)

భిక్షువు—ఆచార్యా! ఈమతము మహాద్భుతము. దీన ననాయాసము
గ నభీష్టసిద్ధులు కలుగును.

కాపాలికుఁడు—ఇదియెంతవింత చూడు-

మ. కమనీయాఖిల భోగము ల్విడకయే గౌరీమనోనాయకో
త్తమ సాప్తినిగల్గు నీమతమున నత్త్వజ్ఞ సంప్రార్థ్యలై
న మహాసిద్ధులు; మూఢసిద్ధులిఁక నశ్యత్క్షోభణోచ్చాటనా

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 8110
CC-0. Jangamwadi Math Collection. Varanasi

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

క్రమణాకర్షణ మారణాదులగు యోగధ్వంసిను ల్పాిర్థ్యలే.

దిగంబరుఁడు—ఓరికాపాలికా! (ఆలోచించి) ఓరి ఆచార్యా! లేక రాజకులమా (అని యూఁగులాడుచున్నాఁడు.)

భిక్షువు—పాప మీదిగంబరుఁ డలవాటులేనివాఁడు గాన మిక్కుట ముగఁ గల్లుద్రావుటంగడుఁదిక్క యెత్తియున్నాఁడు. కాన వీని కై పుడువవలయు.

కాపాలికుఁడు—(అట్లేకానిమ్మని తననోటి యెంగిలివిడెమును దిగంబ రునికిచ్చు చున్నాఁడు.)

దిగంబరుఁడు—(స్వస్థపడి) ఆచార్యా! ఒకటియడిగెదను. మీకుఁ గల్లు తెప్పించుటయందెట్టిశక్తిగలదో యట్టిశక్తి స్త్రీలనుగాని పురు షులనుగాని తెప్పించుటయందుఁ గలదా.

కాపాలికుఁడు—ఏమి విశేషముగా నడిగెదవు.

క. సురనాగయక్షవిద్యా
ధరసుతల న్వారి సతులఁ ద్రైలోక్యమునం
దరయఁగ మదిష్టమెల్లను
దిరమగు మంత్రంబుబలిమిఁ దెచ్చెదలీలన్.

దిగంబరుఁడు—అయ్యలారా! మనమందఱమును మహామోహుని భృత్యులమని నేను గణితముచేఁ దెలిసికొన్నాను.

భిక్షు కాపాలికులు—దీర్ఘాయుష్మంతుఁడవగు నీవుగనుగొన్నది నిజమే.

దిగంబరుఁడు—కావున రాజకార్య మేదైనఁ జింతింపుఁడు.

కాపాలికుఁడు— ఏదది.

దిగంబరుఁడు—సత్త్వపుత్రియైన శ్రద్ధను మహారాజు నాజ్ఞచే నాక ర్షింపుము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

కాపాలికుఁడు—చెప్పు. ఆబాలిక కూఁతురెచ్చట నున్నది. ఇదిగో నేను మంత్రబలంబున దానిం దత్క్షణమె రప్పించెద.

దిగంబరుఁడు—అట్లయిన నే గణితమున నెఱింగి కనఁబర్పఁగలను. (అని కణిక పుచ్చుకొని) ఏకము. దశము. శతము. (అని సంఖ్యా స్థానములు గణించుచున్నాఁడు.)

శాంతి—సఖీ! ఈదురాశు లమ్మనుగూర్చి మాటాడుచున్నట్టు విన వచ్చుచున్నది. కానఁ బరాకుమాని యాలింతము.

కరుణ—సఖీ యట్లుచేయుదము (ఇద్దఱునట్లు వినుచున్నారు.)

దిగంబరుఁడు—ఆ.గీ. లేదు సలిలమందు లేదు భూతలమందు
లేదు గిరులయందు లేదు నాగ
భవనమందు విష్ణుభక్తితో నాయక
గలదు మునుల హృదయకమలమందు.

కరుణ—(సంతోషముతో) సఖీ! శ్రద్ధ, విష్ణుభక్తి దేవియొద్దనున్నదని వినగంటిమి. మంటిమి ఎంతపున్నెము చేసికొంటిమి.

శాంతి—సంతసము గనఁబర్చుచున్నది.

భిక్షువు—కాము నెడఁబాసిన ధర్ముఁడెచ్చట నున్నాఁడు.

దిగంబరుఁడు—(మరల గణించి)

ఆ. గీ. లేఁదు సలిలమందు; లేఁదుభూతలమందు
లేఁదుగిరులయందు లేఁదునాగ
భవనమందు, విష్ణు భక్తితో నాయన
కలఁడు మునులహృదయ కమలమందు.

కాపాలికుఁడు—(వగపుతో) అయ్యో మహారాజున కెంతకష్టము వచ్చినది. అవుఁగదా-

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ఆ. గీ. విష్ణుభక్తి దేవి విజయమునకుమూల
మగును ; సత్త్వపుత్రియైన శ్రద్ధ
నియతినామెఁగొల్వ, నిష్కామధర్మంబు
కలుగనగు వివేకుకార్యసిద్ధి.

అయిన నిప్పుడు ప్రాణములాశింపక స్వామికార్యము సాధింపవల యుఁ గావున మహాభైరవియను విద్యను ధర్మశ్రద్ధల నాకర్షింపం బంపెదము. (అని వెడలిరి.)

శాంతి—సఖీ! మనము నీదురాశుల ప్రయత్నములను విష్ణుభక్తి దేవికి విన్నవింతము. (అని వెడలిరి.)

ఇది శ్రీమద్ద్వివేది వంశమౌక్తిక సోమనాథ దేశిక ప్రసాద
సమధిగత తత్త్వశాస్త్ర సనామకన్యా పరిణేత్రాకుండి
వేంకటాంతర్వాణిపుత్ర సీతారామాగ్రజ వ్యాస
మూర్తి శాస్త్ర్యాంధ్రీకృత శ్రీవ్యాసలింగేశ్వ
రార్పిత శ్రీకృష్ణమిశ్ర విరచిత శాంతరసా
సార ప్రబోధచంద్రోదయ నాటక
మునఁ బాషండ విడం
బ న నా మ క ము
తృతీయాంకము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శ్రీ

ప్రబోధచంద్రోదయము.

చతుర్థాంకము.

(తరువాత మైత్రి రంగము ప్రవేశించుచున్నది.)

మైత్రి—అనుఁగుఁ జెలియగు శ్రద్ధను ధర్మ్మని మహాభైరవిగ్రసింపఁగనుం భగవతియగు విష్ణుభక్తి రక్షించె నని ముదితవలన వింటిని కావునం గడు ముచ్చటపడు మదితో నెచ్చెలి నెచ్చటంజూడఁగందునో! (యనినడచుచున్నది)

(తరువాత శ్రద్ధ రంగము ప్రవేశించుచున్నది)

శ్రద్ధ—(నలుఁగెలంకులుం బరికించి భయమున వడఁకుచుఁ జదువుచున్నది)

మ. అనలజ్వాలపిశంగకేశవికరాళాకార, ఘోరారవా
స్య; నటన్మర్త్యకపాలకుండలఁ ది) దృగ్వ్యాకీర్య మాణాశురో
చిని, దంష్ట్రేందుకలాంకురాంతరలలజ్జిహ్వా న్మహా భైరవి
న్గనుచున్నట్టిపు[illegible]రవామది పతాకారీతి నల్లాడెడిన్. 64

మైత్రి—(తనలో) ఓసహో. ఇదిగో నా ప్రియసఖియగు శ్రద్ధ యలుకు దుడుకులం గలంతపడు నెడఁదతోఁ గాలింగదలు ననఁటి కంబములవలె నూఁగునంగములతో నేమేమోమాటాడికొనుచు నెదుటికి వచ్చినను నన్నుఁగానకున్నది కాఁబట్టి యిప్పుడు మాటాడించెదను. (పైకి) ప్రియసఖీ శ్రద్ధా!! ఏమి నీవుమనస్తాపమున నెదుటనున్న న

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

న్నుంగానవు.

శ్రద్ధ—చూచి నిట్టూర్పుతో నాప్రియసఖి! మైత్రీ!

తే. గీ. అంతరాత్రికరాళదంష్ట్రాంతరాళ
పతితనై జీవితాపేక్షఁ బాయునేను
సకియ? యీజన్మముననె యాశ్చర్యముగను
సుకృతమున మఱి యానిన్నె చూడఁగంటి. 65

కావునరమ్మ, నన్ను గౌఁగిలించుకొనుము.

మైత్రి—కౌఁగిలించికొని, సఖి! అట్లువిష్ణుభక్తిదేవి మహాభైరవిమదమడంప నీకేమి నేఁడు నొడలువడఁకు చున్నది.

శ్రద్ధ—అనలజ్వాలపిశంగ కేశవికరాళాకార, (మొదలగు పద్యముఁ జదువుచున్నది)

మైత్రి—(వెఱపుతో) అవురా! చూడనడలుగలిగించు దీనియాశ, నాశమొందెనుగా అదివచ్చియేమిచేసినది.

శ్రద్ధ—విను.

తే. గీ. వేగభైరవిపైబడి, డేగవోలెఁ
బట్టివలకేల నారెండుపదము, లెడమ
చేత ధర్మంబు, కొనగోళ్ళఁ జెలఁగుమాంస
పిండములుగల గృధ్రినా వింటిఁ కెగసె. 56

మైత్రి—అయ్యో. అయ్యో. సీ. సీ. (అనిమూర్ఛిల్లి పడుచున్నది)

శ్రద్ధ—సఖీ. ఊఱడుమూఱడుము.

మైత్రి—(ఊఱడిల్లి) తరువాతఁ దరువాత.

శ్రద్ధ—తరువాత.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మ. అదినూఱించుల వాలుచేతఁ దిల లంతౌ కొండపద్మ్కంబలె,
జ్జైదర స్వే తల యాంపపెంచికలు, త్కోణింగూాల, భ్రూభంగ భీ
ప్రసక్తోపాతిశ యాతిపాటలితదృగ్వక్ర ప్రసారంబుచే
సి, దయార్ద్రాంతర,విష్ణుభక్తిపాలియించెన్నామొ తాలించుచుర్.

మైత్రి—బెబ్బులినోటఁబడిన లేడివలె పుణ్యమునందప్పి ప్రియసఖి బ్రతుకుకాంచె. పైఁబై, పిమ్మట, దేవి పట్టుదలతో "నిదురాత్ముఁడగు మహామోహుఁడను చెడుపీసుఁగు నన్నుంగణింపకున్నాఁడు గాన వీనిదుంపదెంపుదు" ననివాక్రుచ్చి మఱియు నన్ను శాసించె. ఏమనిన. నీవు వివేకునొద్ద కేగిచెప్పుము. కామక్రోధాదుల గెలువ సమకట్టునది. దానిచే వైరాగ్యము పొడమును. నేను సమయమెఱింగి ప్రాణాయామాదులం బోషించుచు మీదండునకుఁ దోడుపడఁగలను. ఋతంభరాదులగు రాణులును శాంత్యాదుల విజ్ఞానమున నుపనిషద్దేవింగూడిన దేవరకుఁ బ్రబోధోదయముగా, సాయపడుదురు. అని. కావున నేనిప్పుడు వివేకునొద్దకు బయలుదేఱినాను. నీవేమి చేయుచుదినములు గడుపుచున్నావు?

మైత్రి—మేమక్క సెల్లెండ్రము నలువురమును విష్ణుభక్తిదేవి యాజ్ఞచే వివేకునకుజయము గలిగింప మహాత్ముల మనములనున్నాము.

మ. కలుషంబయ్యును నంతరాత్మ యిది రాగ ద్వేష లోభాదులౌ
బలవద్దోషముల బ్రసన్న మగుఁ జెల్వారి భోగులందున్నను,
న్విలపన్మానవపాళియందుఁ గరుణ న్వేదోక్తసద్ధర్మచ
ర్యలయందు న్ముదిత న్గుబుద్ధియెడ గర్హోపేక్ష యుందాల్పఁగన్.

కాఁబట్టి యిట్లుమే మస్వాసెల్లెండ్రము నలుగురమును వివేకున కభ్యుదయము గలిగించుపనితోనే వాసరములు త్రోసెదము. ప్రియసఖి

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

యిపుడెచ్చట మహారాజు దర్శనముచేయఁగలదు.

శ్రద్ధ—విష్ణుభక్తిదేవియిట్లువక్కాణించె. రాఢయను నధిష్ఠానముగల దు. అచ్చట భాగీరథిదరికలంకారమగు చక్రతీర్థమున మీమాంసచే ననుసరింపఁబడిన, మతి, యతిప్రయత్నమునఁ బ్రాణములు నిలుపఁ గలఁత నొందినమదితో వివేకుఁ డుపనిషద్దేవి పొందుగోరి పగలు రేయును దపముసేయుచున్నాఁడు. అని.

మైత్రి—కావునం బ్రియసఖి! పొమ్ము. నేనును నాపని నెఱవేర్చు చున్నాను.

శ్రద్ధ—ఇట్లుకావింపుము. (అని వెడలిరి. విష్కంభము.)

(తరువాత రాజును ద్వారపాలికయు రంగముం బ్రవేశించుచున్నారు)

రాజు—ఆ. పాపా. మహామోహుఁడను చెడుపీనుఁగా! నీవన్నివిధము ల నీశిష్టుల భ్రష్టులనొనర్చితి. అట్లైకా.

మ. నతరంగాధికశాంతనిర్మలచిదానందామృతాంభోధివా
ర్గతుఁడయ్యున్జనుఁ డించుకానఁ; డపసారంభా మరీచ్యంబురా
శితరంగంబులఁ బామరుండలసియు, న్జేయున్విహారంబు, లా
దృతిఁ దానం బొనరించుఁ గ్రోలు, మునుఁగున్దేలున్గడు న్లోలుఁడై.

పోనిమ్ము. సంసారచక్రమును నడుపు మహామోహున కవిద్యమూల ము దానికిఁ దత్వజ్ఞానము నాశనిదానము. ఏల.

తే. గీ. భూమిసంసారభూజ మబోధమూల
ముద్ధరింపఁగ వేరుతో నొం డుపాయ
మెన్న నేదియులేదు విశ్వేశ్వరార్చ
నోత్థమగు తత్వబోధంబునుజ్జగించి. 100

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మరియు న్యాయవర్తులు నిర్వహించుపనులకుఁ దలుచుగా దేవతలు దోడుపడుదురని తత్త్వజ్ఞులు వాక్రుచ్చుచున్నారు. అట్లై, విష్ణుభక్తి దేవి కామాదుల జయింపంబూను కొనవలయును. నేనును మీకార్యమునకు సహాయుశాల నగుదుననియు సమాచారము పంపె. వారిలో మొదటి శూరుఁడగు కాముని వస్తువిచారుఁడే గెలుచును, కనుకఁ గానీ మొదటఁ గామునిఁ గెలువ వానినె యాజ్ఞాపించెదను. వేదవతీ! వస్తువిచారుని రావింపుము.

ద్వారపాలి— దేవర సెలవు. (అని వెడలి, వస్తువిచారునితోఁ బ్రవేశించుచున్నది.)

వస్తువిచారుఁడు—అవురా. అరయని జక్కదనఁపు గరువమునఁ బెరుఁగు కాముఁడను పాడుశవముచే, లేక చెడుమదిగల మహామోహుని చేతనే యీలోకము చెడినది. అగుఁగజా.

మ. కమనీయాకృతి, కల్వకంటి, మహిచక్రప్రక్రియశ్రోణిభార, మహోదంచదురోజ, చంద్రముఖి దీర్ఘస్మారచాపభ్రువం
చుమహాపండితుఁడుంగనుంగొని, మదించు,న్పొంగుఁగ్రీడించు, న
మ్ముమదిం, గాస్పదుమైలతిత్తి నతివ న్మోహంపుఁజె య్యాద్దిరా. 101

మఱియునున్నది యున్నట్లెయరయ గొప్ప తెలివిగలవారును స్త్రీనం జూఁడను నడును మేఁగిన యెమ్ముల పంజరమునుఁ గంపుకలిమి నేవగింపఁదగు వేసముగలదియు నని యుడుగుటలేదు. కావున దీనియందన్యగుణముల నారోపించుట యతిస్పష్టమె.

మ. నిడుపౌ ముత్తెపుఁ బేర్లు, గల్ల నెడు మాణిక్యంపు గుంపొప్పు పా
న్గడియంబు, ల్వారకుంకుమారుణిమ, సద్గంధస్రగోఘంబు, ను
న్నైడఁ గున్మెల్లిగిపట్టుపుట్టమును బై నీట్ఫేయ నజ్ఞుండు గ

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

న్నిడు; హా లోఁగను వారికిన్నరకమే సృష్టంబునారాఖ్యాఖ్యచేఁ.
ఆకాశమునం జెవియొగ్గి ఆ. పాపకామచండాలా ? ఏమిట్లాధారము లే
కయె పుట్టుచున్న నీవు జనులను గలంచుచున్నావు! వీఁడిట్టుతలం
చుచున్నాఁడు.

మ. నను నీబాలిక చూచుఁ బార్వికనిశానాథాస్య; నీలోత్పలా
క్షీ, ననుంగోరెడు; మక్కువన్గురుకుచాశ్లేషంబుగావించెడున్

(ఓరిమెసుపోతా!)

కను ని న్గోరు నెవర్తు స్త్రీ మెదడు త్వక్క్రవ్యాస్థు, లిం దేది గో
రును; గోరంగలవాఁడు పూరుషుఁ డమూర్తుండీశరీరంబునన్.

ద్వారపాలిక—ఇటరమ్ము మహాత్మా, (ఇద్దఱు నడుచుచున్నారు)

ద్వారపాలిక—ఇదిగోమహారాజు కూర్చున్నాఁడు కావున నీవుడ
గ్గఱుము.

వస్తువి—చేరి. జయముజయము మహారాజ. ఇదిగో వస్తువిచారుఁడు
మ్రొక్కుచున్నాఁడు.

రాజు—ఇచ్చటఁ గూర్చుండుము.

వస్తువి—(కూర్చుండి) దేవా! ఇదిగో నీ బంటు వచ్చినాఁడు దయచేసి
యాజ్ఞయొసంగుము.

రాజు—మహామోహునితో మనకుఁ బోరాడ నవసరమయినది. కాఁబ
ట్టి, యాతనిమొనలో మొదటి బిరుదుమగఁడగు కామునికి నిన్నుఁ
బ్రతివీరుఁడుగా నిర్ణయించినారము.

వస్తువిచారుఁడు—దేవర యింతమన్నింప నెంతపున్నెము సేసికొంటిని!

రాజు—నీవేయాయుధములచేఁ గామునిఁ గెలువఁగలవు?

వస్తువిచారుఁడు—అయిదె మొలుకుల నలరువిల్లునుగలకాముని గె

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

లుచుపనికి సయితము కయిదువు పట్టఁగోరవలయునా! చూడు.

చ. లలనలు గానిపించినఁ దలంపునఁ బాఱిన, దాలగట్టిగాఁ
దలుపుబిగించి, రోఁత వనితాతను, వంతమునందసుచ్యము
ల్సొలఁతుల పొందులం చని శమున్దలఁపించి బిత్తానఁగామని
ర్దలన మొనర్పకున్న నభిధానము నాకుమఱొండు పెట్టుఁడీ. 104

రాజు—మేలు మేలు.

వస్తువిచారుఁడు—మఱియు.

మ. ఎప్పుడు న్యాగులు నడ్డ నున్న నగురాలింపారుకొండ, ల్సుపా
దపసాంద్రాటవు, లేళ్ళ పెన్పులినము, ల్ద్వైపాయనోక్తు, ల్సమా
ధ్యుపపత్తు, ల్సుగుహాపసత్తులును సద్యోగంబు నబ్బ, న్వసా
సపలాత్మ ల్చపలాక్షు లేడ మరుఁ డేజాడం బ్రసక్తించెదుర్.

స్త్రీ యనునది కాముని ప్రధానాస్త్రము. కాఁబట్టి యామెం జయించిన నాత నిసహాయులందఱును నిరర్థకప్రయత్నులై పరాజయము నొందఁ గలగు.

అక్లైగదా.

ఉ. ఇందుఁడు, గంధ, మిందురుచి హెచ్చగు శేలు, మిళిందబృందము
ల్సందడిసేయు నందనపు సన్నిధులు న్మధువాసరంబులు
న్మందకదంబవాయువులు మంద్రనినాద ఘనోదయమ్ములా
నందరసాది మాన్మథులు నారివినిర్జితగా వినిర్జితుల్. 106

కావున నతివిలంబమేల. దేవర! సెలవిమ్ము.

తే. గీ. పరిగతవిచార శతములఁ బరబలంబుఁ
బరిభవించుచుఁ బరిమార్తుఁ బంచశరుని
శరపరంపరఁ గురురాజుసైన్యమెల్లఁ

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

దరలగాండీవ ధనుఁడు సైంధవునిఁ బోలె. 107

రాజు—(అనుగ్రహముతోఁ) కనుక నీవు శత్రుజయమునకు సన్నద్ధుఁడ వగుము.

వస్తువిచారుఁడు—దేవర సెలవిచ్చినట్లు. (అని (మొక్కి వెడలెను)

రాజు—వేదవతీ క్రోధుని గెలుచుటకు క్షమనె పిలువుము.

ద్వారపాలిక—చిత్తము (అని వెడలి క్షమతోఁ రంగము ప్రవేశించు చున్నది)

కమ. తే. గీ. క్రోధతిమిరవికటతర భ్రుకుటివీచి
భీముఁడుదయారుణారుణప్రేక్షణుండు
నయివిపక్షుఁడు పదర, నచ్ఛాప్రకంపి
తాంబుధిగభీరధీర బృందంబు సైచు. 108

(పారిగడికతోఁ దన్నుఁజూచుకొని)

తే. గీ. నోరునొవదు, బలుతలనొవదు లేదు,
హృదయమెరియదు; గాదు మై మృదిత; మధిక
హింసనప్రముఖానర్థ మింత లేదు
క్రోధుజయమున మెప్పుగైకొందు నేన. 109

(ఇద్దఱు నడుచుచున్నారు)

ద్వారపాలిక—ఇదిగో మహారాజు శాపునఁ బ్రియసఖి చేరఁగాత.

క్షమ—(చేరి) జయముజయము మహారాజ. ఇదిగో దేవరదాసీక్షమ సాష్టాంగ ప్రణామము చేయుచున్నది.

రాజు—క్షమా, ఇక్కడఁ గూర్చుండుము.

క్షమ—కూరుచుండి. సెలవిమ్ము మహారాజ. ఏపనికై దాసిని బిలువబంపినారు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

రాజు—ఓక్షమా. నీవుయుద్ధమునందు, దురాత్ముఁడగు క్రోధుని గెలువవలయు.

క్షమ—దేవరయనుగ్రహమున మహామోహునె గెలువఁజాలుదును. వానిసేవకుఁడగు క్రోధునె గెలుచుట యెంతపని. కాననేను శీఘ్రకాలములోనే.

తే. గీ. పాపహేతు సహేతునిర్భగ్నపంచ
యజ్ఞదానతపఃక్రియు నక్షినిర్య
దగ్నికణగణు నాక్రోధు నాక్రమించి
యము నతిథిఁజేతు మహిషుఁ గాత్యాయనివలె. 110

రాజు—క్షమా! క్రోధుని గెలుచునుపాయమంతయు వినిపింపుమా.

క్షమ—సామీ. విన్నవించెద.

మ. కనియుంగ్రొంజిరు నవ్వుమోమున నధిక్షేపించి, యావేశముం
గన, లాలించుచుఁ దిట్టినంగుశలమాఁ గాకంచుఁ, గొట్టంగొలల్
సనె మాఁ నంచును బొంగుచున్మనము గెల్వ న్లేకయాపన్నుఁడై
జనుఁ డన్నన్మతి నూను పుణ్యునకు రోసంబెచ్చటన్బట్టెడున్. 111

స్వామీ! క్రోధుని గెలుచుటచేతనే హింసాపారుష్యమానమాత్సర్యాదులను సయితము గెలిచిన వాఁడనె యగుదును.

రాజు—కనుకనీవు గెలువఁబయనమ్ముగమ్ము.

క్షమ—దేవర సెలవిచ్చినట్టె. (అని వెడలుచున్నది.)

రాజు—వేదవతీ. లోభునికిఁ బ్రతివీరుఁడగు సంతోషుని రావింపుము.

ద్వారపాలిక—చిత్తము (అని వెడలి సంతోషునితోఁ బ్రవేశించుచున్నది)

సంతోషుఁడు—(ఆలోచించి. దయతో.)

చ. వలసినయన్ని పండ్లు వనవాటుల నబ్బునలంతలేక ; వాఁ

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

కలఁజలినీయనీవలఁ గల్మషముల్దలఁగంగ నెల్లచోఁ
దలిరులనౌఁ దలాజ మృదుతల్పము నైనను గల్గువారియి
ల్లిలుదిరుగుండ్రలోభి ధనతృష్ణను, హేతువదేమొ దుఃఖిగాన్.

ఆకసమునంజెవియొగ్గి. ఒరి తెలివిమాలిన పిసినవాఁడా యీనీనెత్తిపుదు
ర్నఁదరముగాదుగదా. అట్లైకా.

ఉ. ఈ విఫలప్రవృత్తి జనిహేతు ధనార్కమరీచికాబ్ధి నీ
ర్ధాప్తిఁగ నీప్రయత్నములు దగ్ధములయ్యెను ముగ్ధయెన్ని మా
ర్గీవుదురాశ వేఁకును జయింపవు; నీమది వేయివ్రక్కలై
పోవదు; వజ్రముల్గరఁచిపోసెను బ్రోఁతవిధాత యాఢిగాన్.

పిసిడితనమను కటికిచీఁకటింబడి చెడినసీపనియిది నామదికచ్చెరువొనరిం
చుచున్నది.

ఉ. వచ్చెధనంబుమున్నదిది వచ్చును నేఁడది రేపువచ్చుఁ, బై
వచ్చునువడ్డివాని, కదివడ్డికి వడ్డియటంచుఁ బై పయి
న్వచ్చుధనమ్ము నెంచెదిదిభావమునంగన, వొక్కముద్దగాఁ
జెచ్చెరమ్రింగునాశయను చెడ్డపిశాచితమోవృతున్నినున్.

మఱియు.—

మ. అతియత్నంబున నబ్బుసొమ్మయిన నీకౌదద్వియోగాప్తి దు
స్థితియెుక్కమ్మడినొక్కమంబుననొ నిశ్శేషత్వమందందఁగా
ఖితిమీఁజంగను నీకనార్జవమెుక్కో మేలర్థనాశంబొ దుః
ఖితుఁ జేయుంగదుహానియంతయగునే ఖేదంబసంపాదనన్.

ఇంకను.—

మ. తలపైనాడెకుమిత్తిమెప్డు జరయన్ ద్రాచప్పళించున్నిను
న్బలిమిన్నిమ్రింగఁ గళత్రపుత్రులను కాబందల్గ్రసించున్జన

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మ్ములబోధమ్మునుసేట లోభజరజమ్ము ల్మోహాఃమ్ములన్స
న్బలుసంతోషసుధాబ్ధినించుకసార్ధ సౌఖ్యంబునిదాఁజూసూ.

ద్వారపాలిక—ఇదిగో ప్రభువు. కాన మహాత్మా యాయనయొద్దకు వెడలుము.

సంతోషుఁడు—(అట్లుచని) జయము. జయము. సామి! ఇదిగో సంతోషుఁడు మ్రొక్కుచున్నాఁడు.

రాజు—ఇక్కడఁ గూర్చుండుము. (అనితనయొద్దఁ గూర్చుండఁ బెట్టుకొనుచున్నాఁడు)

సంతో—(అడఁకువయొసంగంగూర్చుండి) దేవరా! యీసేవకునికాజ్ఞ యొసంగుము.

రాజు—నీప్రభావము ప్రసిద్ధమె కావున నిక్కడఁ గాలయాపనమేల. లోభునింగెలువం గాశీనగరమునకుం గదలుము.

సంతో—సామి. చిత్తము. నేను.

తే. గీ. త్రిజగతీ జెత్రు బహుముఖు దేవవిప్ర
బంధవధ లబ్ధవర్ధనుఁ బాపులోభు
రాక్షసేశ్వరువలె, రఘు రామమూర్తి
సిండిసేయుదు వసమఱఁ జెండిబలిమి.

(అని వెడలెను) (తరువాత వినయమొనరువేసముగల మానిసిరంగము ప్రవేశించుచున్నాఁడు)

మానిసి—సామీ గెలుపుఁ బయనంపుసామ్ములు సంతరింపఁబడినవి. జ్యోతిశ్శాస్త్రజ్ఞులు తెలిపిన సుముహూర్తసమయమును సన్నిధానము నొందినది.

రాజు—ఇట్లయిన దండునడిపింప దండనాథులకు మాయానతి వి

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

నుపుము.

మానిసి——సామి సెలవు. (అని వెడలెను)

తెరలో.

సీ. ఘటియింపుఁ డిభముల గండభిత్తిచ్యుత
మదమదిరామత్త మధుకరముల
క్షణవినిర్జితమరుచ్చండవేగంబులఁ
దురగమ్ములను బూన్పుఁ డరదములను
అసిలసత్పాణులై యసములుసాదులు
నడతురుగాత రణస్థలికిని
గుంతంబులను గకుబంత రాళంబుల
నీలోత్పలవనంబు లీలఁ జేయు
తే. గీ. కాలరులు నిర్గమింతురుగాత విలయ
జలధిగంభీర భేరి ప్రచండరవము
లడరునిజసైన్య హర్షావహమ్ములురిపు
గర్భనిర్భేదనమ్ములుగాఁ గ సరగ.

రాజు——సరియె. మంగళాచారము నడపి వెడలుదము. పారిపార్శ్వకుని బూర్చి యుద్ధార్హమైన రథముసన్నద్ధముచేసి చేర్పుమని సారథికిమా యాజ్ఞ ప్రకటింపుము.

పారిపార్శ్వకుఁడు——చిత్తము. (అని వెడలెను)

(తరువాత సట్టిరథమును నడిపించుకొని సారథిప్రవేశించుచున్నాఁడు)

సారథి——దేవా. ఇదిగో సరదమాయితము చేసితిని. కనుకనో యాయు ష్మంతుఁడా! యారోహణము నలంకరింపుము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

రాజు—(మంగళాచారమునెరపి రథారోహణము నభినయించుచు న్నాఁడు.)

సారథి—రథవేగమును బ్రకటించి యాయుష్మంతుఁడా! చూడు చూడుము.

క. ఎగయురజమ్మున నెఱుఁగం
దగగిట్టలకొనల నేలఁ దాఁకుచుఁ బఱచున్
గగనమున రథ్యములు మం
థగిరిప్రక్షుబ్ధజలనిధానధ్వనిగాన్.

ఇదిగో నించుక దవ్వున ముజ్జగంబులం బావనమ్ముల నొనర్చు వారణసీ నగరమ్ము నేత్రగోచరమగుచున్నది.

మ. జలయంత్రస్థలదంబు ఝంకృతులె గర్జల్గాశశాంకాంశురో
చులుదుంగమ్ములు సౌధశృంగములివే చూడంగనౌ శారదా
దులమేఘమ్ములమాడ్కి జెక్కు; లటఁదన్మాణిక్యచిత్రధ్వజా
వలియాఁ మబ్బులఁ గ్రేవలన్మెఱుఁగు దీవల్గాంచు శ్రీవిన్ననున్.

మఱియు నిదిగో నెల్ల మొగడలం బొదలు తుమ్మెదల దిమ్ములరొదలవద రుచు, ముమ్మరముగ విరియు నెడం గురియు పూఁదేనియలముసుఁగుకొని యలరులందనియించుచుఁ దఱుచగు పసరుటాకుల నెడ తెగని నీడ లుగల చెట్లనొప్పు వీటిదరి నేలలు వీనియందీవాయువులును బాశుపత వ్రతముపట్టిన మౌనులవలెఁ గానంబడును. అదిసరిగదా.

ఉ. వేలుపుటేటినీటితడి వేడుకసేయుచు, ధూళిఁ దెల్లనై
రాలిన పూల శంకరుశిరంబునఁ బూజలొనర్చునోయనం
జాలి, సమీరము ల్భ్రమరఝంకృతిగీతములన్నుతింపుచున్
జాలనటించెడున్నదులు చక్కనితీవల పేరిచేతులన్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

రాజు—(సంతోసముతోఁ జూచి)

మ. ఇదెయాయిందుకలాపభృద్వసతియాకృష్ణాత్మమైలోఁదమం
బదల న్విద్దెనలె స్స్వవేద్యమగుసౌఖ్యంబున్మదిన్నించుచా
స్పదమౌమ్ముక్తిసందుజాహ్నవిధరాశ్యామాగళాలంబిహా
రదళంజెన్నుచునవ్వనుస్వాలను వక్రీదారకారాట్కలన్.

సారధి—(కొంచెమునడిచి) ఆయుష్మంతుఁడా! చూడుచూడు విశ్వేశ్వరుఁడను త్రిలోకతారకోపదేశకుఁడు మహానుభావుఁడునగు మహాదేవునియొక్క వేలుపుఁబేటిదరికి మండనమ్మును త్రిభువనమ్ములకుఁ బావనమ్మును విదితమ్మునగు నాలయమ్మిదిగో.

రాజు—(ముదముతో) ఔ.

తే. గీ. మునులుపాసరింత్రు దేవునీతనిఁ బురాణ
విదులుక్షేత్రాత్మయని కడువినుతు, నిందు
బొందిఁ దొఱఁగెడుకృతమహాపుణ్యమనుజ
బృందమీతని సాయుజ్యమొందఁగాంచు.

సారధి—ఆయుష్మంతుఁడా! చూడుచూడు. ఈకామక్రోధలోభాదులు మనలం జూడఁగానె యిచ్చటినుండి యెడగలుగఁ దొలంగుచున్నారు.

రాజు—నిజమె. కావునఁ గానిమ్ము. ఆలయములోనికేగి మనయిష్టసిద్ధికై మహాదేవుని సేవింతము. (రథముదిగి లోనికిఁజనిచూచి) జయము జయము. సర్వేశ్వరా! ప్రసన్నుండవగుము

తే. గీ. అయ్యనిర్మలబోధాత్ముఁడౌపనిషదుఁ
డాత్మపదపద్మభక్తుల కర్థసిద్ధిఁ
జేయుఁ జంద్రార్ధ భూషితకాయమొనర
మాయఁ దాలుచు వేల్పునమస్కరింతు.

(అని మ్రొక్కుచున్నాఁడు)

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

సారథి—అనాదియు జగములకాదియుఁ బూర్ణుండును భువనైకగురుండునగు కేశవుని యాలయమిదిగో.

రాజు—కావునరమ్ము. (అనివెడలి యాదికేశవదేవునివలగొని) జయము. జయము. భగవానుఁడా!

దండకము.

పరమపురుష యుష్మదుత్తుంగ సౌవర్ణపీఠంబు శక్రాదిదేవాళిసేనాశిరో
నూత్నరత్నప్రభామాలికాదీపికాశ్రేణినీరాజితో పాంతపాదాంబుజ
ద్వంద్వరాజన్నఖద్యోతఖద్యోతకిమ్మీరితం బీవునేనంచు భేదంబునం
దప్పు తెల్వినసదాతాపములొందు పుణ్యాత్మసంసారమన్నిద్ధురన్బాప
శక్తుండవీవేకదా! తొల్లి యేకార్ణవామగ్నభూమండలంబుద్ధరింపన్వ
రాహావతారుండవై కోఱలన్ నేలచక్రంబులన్ జీరుచున్ వీరతన్
హేమనేత్రాసురుంజంపితో యచ్యుతా! వామనాకారముందాల్చి
దైత్యేంద్రునింజేరి మూఁడడ్గులన్నేలయాచించి త్రైలోక్యమీవైతివో
శ్రీహరి! నిజసవభంగసక్రోధదేవేంద్రసంప్రేషితా కాలధారాధర
క్రూర పాషాణవర్షమ్ము నన్నింజెలింజెందుగోపాలుగన్గోపులన్గావ గోవ
ర్ధనక్షోణిభృద్వర్యమున్గోష్ఠగాఁబట్టి దిట్టంబులౌబాహులన్ దేహు
లెల్లన్ గడున్ విస్మయంబొందఁగాఁ జేసితో నాథ! దేవారినారీశిరో
జాళిసిందూరపుందూళి తొల్సంజ నెల్లుల్లొలంగించు వేనెల్గయోహా
నృపంచాస్యరాకాసితేఁ డాత్మసూనున్విధూతాత్మదేహాభిమానున్భ
ఎత్పాదభక్తిప్రధానున్గడున్ బాధలంబట్టి నన్బట్టునన్ దిట్టఁడై యొందు
నేఁ గందుఁగోవింటు సందేహమొందన్బరీక్షింపు మంచుం బ్రసంగించు
ప్రహ్లాదు గెల్పింపను గరుణననుగొల్పు కంబంబునన్బుట్టి నన్భీషణాత్మా

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ద్భుతాకారముం జూచి భీత్యార్తమార్తున్బలాత్కారమారన్భుజంగా
నిఫుంబట్టుపక్షీంద్రుమాడ్కి న్వడింబట్టివక్షఃకవాటంబు భేదింపవజ్రంబు
లన్బోలుగోళ్లొప్పుపాణిద్వయిన్నెలకున్వ్రాల్లువల్గట్టురక్తాంబుధిం మూ
డులోకమ్ములన్ముంచిత్రోయాదినారాయణా! విష్టపానిష్టకృత్కైటభా
ఖ్యాసురద్వేషి పెన్గట్టులంబోనికంఠాస్థిసంఘమ్ము నంజక్కశాణమ్మునం
బోలెనుత్తేజితంబై కడున్వ్రెల్గుచక్రంపుం దేజమ్మునన్మించు వజ్రంపుం
గంబంబులంబోలు తీవంచచేతుల్ప్రకాశించునో కేశవా? చంద్రమః
ఖండకోటీరమిత్రా భుజగశయ మహాబలోద్దండమౌ బాహుదండం
బుల న్మంథశైలంబు కవ్వంబుగాం బాలమున్నీరుతర్వంగ నావిర్భవం
బందు శ్రీదేవిదోర్వల్లులం గాంగిలింపంన్ఘనోరోజపత్రావళీలాంఛన
మ్ము ద్విరాజిల్లువక్షస్స్థలంబొప్పుదేవా? మహామౌక్తికోదార హార
ప్రభామండలిన్సుందరంబై దరంబుందరంబందగాం జేయుకంఠంబు
చెన్నొందువెన్నుండ సచ్చిత్సుఖాత్మా? జగద్రక్షకై లీల దివ్యావతా
రమ్ములం బెక్కులందాల్తు వైకుంఠభక్తాలికిన్మోహమూలమ్ముసంసార
వృక్షమ్ము ఛేదించు దివ్యప్రబోధోదయమ్ముం బ్రసాదింపు దేవా జోహా
రోహరీ శ్రీనివాసా! యనంతా! నమస్తే॥

అని సాష్టాంగముగం బడి నమస్కరించి వెడలుటను గనుపర్చి మరియా లోకించి ఇదేమనము నివసింపందగుమంచిచోటు కావున నిచ్చటనే సేనానివేశము కావింతము అనియిద్దఱును వెడలిరి.

గద్యము—ఇది శ్రీమద్ద్వివేది వంశమౌక్తిక సోమనాథదేశిక ప్రసాదసమధిగత తత్వశాస్త్రిసనామ కన్యాపరిక్షేత్రాకుండి వేంకటకాంతర్యాణి పుత్రసీతారామాగ్రజ వ్యాసమూర్తి శాస్త్ర్యాంధ్రీకృత శ్రీవ్యాసలింగేశ్వరార్పిత శ్రీకృష్ణమిశ్రవిరచిత శాంతరసాసార ప్రబోధచంద్రోదయ నాటకమున వివేకోద్యోగనామకము చతుర్థాంకము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శ్రీ

ప్రబోధచంద్రోదయము.

---o---

పంచమాంకము.

(తరువాత శ్రద్ధరంగము ప్రవేశించుచున్నది.)

శ్రద్ధ—ఆలోచించి ఇదియంతయు నెఱింగినమార్గమెకద-ఏల.

క. జ్ఞాతులవిరోధమున సం
జాతంబగుకనుకకులము సర్వమువాత్యా
ధూతమహాతరుఘర్షో
ద్భూతంబగు వహ్నివనముఁ బోలెదహించున్.

కన్నిటికిలో అయ్యో సోదరులమరణమువలనఁగలుగునలజడి యగ్గియరయ
కమబ్బులు వేనవేలచేతనైన నడంగదు-అవుఁగదా.

చ. అవనిసరిద్ధరాబ్ధులకు నంతమవశ్యముగల్గునన్నఁ జె
ప్పవలెనె చీకుపూచికలపాటి మనుష్యులయంతవార్తయై
నవిషమమేమొ బంధులవినాశమున న్జనియించు శోకమ
న్దవముఁవివేకముంగలఁచి తద్దదహించెడు నంతరంగమున్.

కావునసనంతమస్వభావులెయయినను గామక్రోధాది సోదరులు కథాశే
షత్వముంబొందఁగా.

క. పెనుమంటలెగయ శోకపు
టనలముగోయు నోకొగిళులంతఃకరణ
మ్మునుబసుమముగావించునొ
తనువెండఁగఁ జేయునో కొ- దారుణమయ్యెన్-

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

పరికించి. విష్ణుభక్తి దేవినన్నిట్లుశాసించె నెట్లు. అమ్మాయీ. శ్రద్ధా! నేనిక్కడంబీనుంగుఁ బెంటలగు పొలికలనింజూడనోల్లను కావునంగాశీనగరమువిడచి సాలగ్రామనామకంబగు దివ్యక్షేత్రమునం గొంతకాలముగడపెదను నీవోయిచ్చటజరిగినది మెల్ల నెఱింగివచ్చి నాకెఱింగించునది అనిరికాస నేనామెయొద్దకేగి యీయుద్ధవృత్తాంతమంతము విన్నవించెదను (కొంచెమునడిచిచూచి) ఇదిగో నాచక్రతీర్థము ఇచ్చట సంసారసాగరము దాఁటించునోడకు చుక్కానుకాఁడగు దేవుఁడు శ్రీహరివెలయును (మ్రొక్కి) ఇదిగో మహానుభావురాలు విష్ణుభక్తి దేవి శాంతితో నేమోమాటలాడుచున్నది. (నేనుంజేరుదునని నడుచుచున్నది)

(తరువాత విష్ణుభక్తియు శాంతియు రంగముంబ్రవేశించుచునారు.)

శాంతి—దేవీ! మీరెంతయో చింతనంతరంగంబు గలంతపడినట్టు గనుపట్టుచున్నారు.

విష్ణుభక్తి—అవునమ్మా. యీనెఱమగల రూపడంచు కయ్యమ్మున బలవంతుఁడగు మోహునితోఁ డీకొన్న కుమారుఁడగు వివేకునివృత్తాంతమెట్టిదో వినఁబడదయ్యెఁగాన నామదికుదటఁబడకయె యున్నది.

శాంతి—ఈవిషయమున విచారమేల! మీరనుగ్రహించినఁ దప్పకవివేకనరపాలునకె విజయమగునని నేనూహించెదను.

విష్ణుభక్తి—పుత్రీ! న్యాయమాలోచించినందఱుచుగ విజయమునిర్ణయమగుచునేయున్నది. అయినను మనస్సుమిత్రుల యనిష్టమునే విశేషము గ సెంచును పైగా శ్రద్ధరాక మసలుటచే స్వాంతముసంశయాక్రాంతమగుచున్నది.

శ్రద్ధ—(ఒద్దకేగి) దేవీ! మ్రొక్కెదను.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

విష్ణుభక్తి—శ్రద్ధా! మేలురాకయా.

శ్రద్ధ—మీయనుగ్రహమువలన.

శాంతి—అమ్మా! నమస్కారము.

శ్రద్ధ—కూఁతురా! నన్నుంగవుంగలించుకొనుము.

శాంతి—(అట్లుచేయుచున్నది.)

శ్రద్ధ—విష్ణుభక్తి దేవికటాక్షము కలిమిని మునిజనుల మనస్సును భవన
మ్ముంబొందుము.

విష్ణుభక్తి—తరువాత నచ్చట నేమిజరిగినది?

శ్రద్ధ— దేవికిఁబ్రతికూలముగా నడుచువారికిఁ దగినది.

విష్ణుభక్తి—అదినవిస్తరముగ నెఱిగింపుము.

శ్రద్ధ—దేవీ! అవధరింపుము. దేవి యాదికేశవాలయమునుండి వెడ
లఁగానే లోకప్రకాశకుఁడగు సూర్యుఁడించుక పాటలవర్ణముజ్జగింప,
విజయవాద్యఘోషము వీనులంబడన్వాడలు పెక్కుదండి మగలప్రబ
ల సింహనాదంబుల దిక్కులుచెవుడుపడ నెడతెగని తేరివారువముల
కడువాఁడిగిట్టలం బెండియగుభూమండలము నుండియెగయు పెంట్టు
మ్ముదిమ్ములవే వెలుంగు మాసుంగు నడనాము టేనుంగుల కైతాళంబు
లబ్బోలు చెవులుతటతటగొట్టుటం బైకెగయు కుంభములసింగారంపుఁ
జెందిరమునఁ బదిదిక్కులు సంజవడినట్లుండం బ్రళయకాలంపు మబ్బు
లయురుమువలె వెఱపుగొలుపు నిరువీడుకడలు లొండొంటిందలపడఁ
బోవుచుండ, వివేకమహారాజు మహామోహ మహారాజు నొద్దకు
నైయాయికుని రాయబారిగానని పె. అతఁడునుంబోయి మహామో
హునితో నిట్లు హెచ్చరించె.

మ. చనుమీవెన్నునిగుళ్లు నేళులవరుల్సత్కానంబుల్తపో
ధనచిత్తంబులు వీడిమ్లేచ్ఛులను జెందన్నేనతోనట్లుగా

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

దనఁదీక్ష్ణాసులఁజీల్చినీతనువుఁబ్రత్యంగంపుఁబెన్నెత్తుధా
రనుబీల్చునివ్వృతాస్యరంధ్రములఁగ్రూరధ్వానముల్పేరువుల్.

విష్ణుభక్తి—తరువాతఁ దరువాత.

శ్రద్ధ—తరువాత దేవీ! మహామోహుండు గోపావేశంబున నొసట నె గుడుదిగుడుగ బొమలెగురవేయుచు, నీదుర్నయాతిశయముయొక్క ఫలమును వివేకుఁడను చెడుపీనుఁగనుభవించుఁ గావుతమని తాను బాషండాగమములను బాషండతర్కములను ముందుగా యుద్ధమున కాజ్ఞాపించెను.

ఈనడుమ మన సేనాముఖమునందును.

సీ. వేదముల్నాల్గు ఋగాదులాయుర్వేద
ముఖములౌ నుపవేదము లిరుజోడు
లారుశిక్షాదివేదాంగము ల్పదునెన్మిదగు
పురాణములు మాహాత్మ్యాదికములు
మనుముఖధర్మశాసనములు మూఁడారు
లితిహాసములును భారతముఖములు
సిరియొసఁగింపఁగు శేశయధారిణీ
హారహీరామరాహార హరప

తే. గీ. టీరమందార ఘనసార పారదశర
హిమకరామరవాహిన్యహీశకాశ
కలశవారాశి శారదఘనశరీర
శారదయతర్కితముగ సాక్షాత్కరించె.

విష్ణుభక్తి—తరువాతఁ దరువాత.

శ్రద్ధ—పిదప నోదేవీ! వైష్ణవశైవ సౌరాదులగు నాగమములన్నియు సరస్వతీదేవి సన్నిధికే వచ్చెను.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

విష్ణుభక్తి—తరువాత తరువాత.

శ్రద్ధ—అటుపిమ్మటను.

మ. త్రయియన్గన్నులు మూఁడుధర్మమను చంద్రశ్రీమదాస్యంబు దీ
ప్తియుతన్యాయ సహస్రబాహులు దెసల్వెల్గింప మీమాంసభా
ష్యయుతన్యాయకణాద సాంఖ్యముఖ శాస్త్రిమ్ముల్దనుంగొల్వఁ దా
నయి వాగ్దేవికి ముందుదుర్గవలెయుద్ధారబ్ధికిన్డీకొనెన్. 6

శాంతి—అహో స్వభావవిరుద్ధములగు నాగమములకుఁ దర్కములకు నైక్యమెట్లుగలిగినది.

శ్రద్ధ—పుత్రీ!

క. కులమున నొక్కటఁ బుట్టియుఁ
గలతలుదమలోన దాముగాంచునరులక
న్యులుపరిభవించునప్డే
గలిగినమైక్యంబు చాలఁగావించుసిరుల్. 7

ఏలయన వేదమూలములగు నాశాస్త్రిములకు నొండొంటితో విరోధమున్నను వేదమున్నాభిషింపను నాస్తికపక్షమున్దూషింపను మైత్రియె కలదు. వేదములతత్త్వమెరింగినవారికవిపరస్పర విరుద్ధముకాని యర్థమునె తెలుపును. సరియెకా.

మ. అజమేకంబుప్రశాంతమంత రహితంబౌ వెల్గుమాయాగుణ
ప్రజవిస్తీర్ణత బ్రహ్మవిష్ణు శివరూపంబందు శైవాదివే
దజశాస్త్రావలికీజగత్పతియె తాత్పర్యంబు నగ్గమ్యుఁడ
బ్ధిజలౌఘంబులకు న్బలెన్బహుపథాప్తిన్వంకరల్వోయినన్. 8

విష్ణుభక్తి—తరువాతఁ దరువాత.

శ్రద్ధ—ఓదేవీ! పిదపనొండొరులపైఁ జతురంగబలము లెడతెగని యంపజములమును రెసఁగింపఁ దొమ్మికయ్యంబు ప్రవర్తిల్లె దానంజేసి.—

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మ. ప్రవహించెన్ బహురక్తతోయలతిసాంద్రక్రవ్యపంకల్సరా
ఘనిదీర్ణోన్నతహస్తిశైల హతవేగల్ఛత్త్ర హంసావతం
సవిచిత్రల్తరసాస్పృగాత్ర విజఘత్సాసంచరత్కంకము
ఖ్యవిహాయస్సముదాయలౌనదులుపెక్కాయుద్ధరంగంబునన్.

భయంకరమగు నామహాయుద్ధమున నుత్తమాధమాగమ విరోధులగుట చేఁ బాషండాగమములు ముందుంచుకొన్న లోకాయతికతంత్ర మొండోరుల దండులత్రొక్కుడుల మడిసెను. పిదపఁ బాషండాగ గములు నిర్మూలములగుటచే వేదమూలాగమ సాగరప్రవాహము ల దేహముంచాసె. సౌగతులో సింధుగాంధార పారశీక మగ ధాం గవంగ కళింగాదులైన మ్లేచ్ఛప్రాయములగు దేశములం బ్రవేశించి రి. పాషండదిగంబర కాపాలికాదులు పెక్కుమూర్ఖులుగల పాంచా లమాళవా భీరావర్తసాగర కచ్ఛములం దలచూపక తిరుగుచున్నా రు. న్యాయాది. సహకృతయగు మీమాంసగట్టిగఁ గొట్టంగీళ్ళుసడల, నాస్తికతర్కము లాయాగమముల వెంటనెపోయెను.

విష్ణుభక్తి—తరువాతఁ దరువాత.

శ్రద్ధ—అటుసిమ్మట వస్తువిచారుఁడు కామునింబరిమార్చెను. క్షమక్రోధ పారుష్యహింసాదుల హింసించె. సంతోషుఁడు లోభతృష్ణాదైన్యా నృతవాదపైశున్యస్తేయపరిగ్రహులను నిగ్రహించెను. అనసూయ, మాత్సర్యమును సముత్సారించె పరోత్కర్షసంభావన, మదము సద మదముచేసె. పరగుణాధిక్యము మానుని దేహహీనునింజేసె.

విష్ణుభక్తి—సంతోషముతో మంచిపని జరగినది. మహామోహుఁ డే మాయెను.

శ్రద్ధ—దేవి! మహామోహుఁడును యోగోపసర్గులతో నెక్కడనోయ డఁగియున్నాఁడఁట కానరాఁడు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

విష్ణుభక్తి—అల్లైన గొప్పయనర్థమింకను మిగిలియేయున్నది. ఇది తప్పక పరిహరింపవలయును.

క. నిప్పుమిగులప్పుమిగుల, ట్లొప్పనినరుమిగులుగూడ దొప్పరికింప
నొప్పసిరిగోరువాసికి, దప్పకయొప్పగిదినైనఁ దగునడఁగింపన్.

మనసుపని యేమయినది చెప్పు.

శ్రద్ధ—దేవీ మనసును గొడుకులు గూఁతులు మనుమలు మొదలగువారు మడియుటం బొడమునలమటపెల్లున నొడలువిడువ నిర్ణయించెను.

విష్ణుభక్తి—(ఇంచుకనవ్వి) ఇట్లయ్యేనేని మనమెల్లరము ధన్యులమేయగుదుము పురుషుఁడును బరమానందమునొందును. కాని యాదుర్మతి గతించుటయెట్లు.

శ్రద్ధ—ఇట్లు దేవి ప్రబోధుఁడుదయింపందలంపుగొనియుండ నతండు చిరకాలము శరీరముతోడ నుండఁగలఁడా.

విష్ణుభక్తి—మంచిదికానిమ్ము. ఆమనసునకు వైరాగ్యము జనింప వ్యాససరస్వతిని బంపుదము, అని వెడలిరి. ఇది ప్రవేశకము.

(తరువాత మనసు సంకల్పుఁడును బ్రవేశించుచున్నారు)

మనసు—కన్నీరుజాఱ హా! పుత్త్రికులార యెందుఁబోయినారు ప్రత్యుత్తరమిండు. రాగద్వేషమదమాన మాత్సర్యాదులగు పసిబిడ్డలారా! నన్నుంగవుంగలించుకొనుఁడు. నాయవయవములు నష్టములగుచున్నయవి. అయ్యో యెవ్వఁడును దిక్కుమాలిన ముదుకఁడనగు నన్నుఁదలంపఁడు. అసూయాదులగు కూఁతులెందుఁబోయిరి తృష్ణాహింసాదులగు కోడండ్రేమయిరి. అపుర వాండ్రనందఱను జెడు దైవమొక్కమాటుగానే నిర్భాగ్యుఁడనైన నాకు దూరముచేసెను?

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

చేతులును గాళ్ళు విలవిలపోఁగా.

శా. క్రమ్మున్హాలహలాసలమ్ముక్రియ ; మర్మమ్ముల్దహించున్ ; శరీ
రమ్మందుస్గడుమంటలన్నెఅపు ; సర్వమ్మున్నలంగించు మే
నమ్మా ; శోకపుఁజిచ్చు తెవ్వియడఁచు; న్వ్యామోహమందించు శీ
ఘ్రమ్మే ప్రాణములన్వెలాగ్చెడుబలాత్కారమ్ము ఘోరమ్ముగాన్.

అని సొమ్మసిల్లుచున్నాఁడు.

సంకల్పుఁడు—రాజా ఊఱడుమూఱడుము.

మనసు— తెప్పిఱిలి. ఆహా, రాణిప్రవృత్తియు నిట్టిదశలోనున్న సన్నూ అడింపదు.

సంకల్పుఁడు—కన్నిటితో త్రేఁడానేఁడును ప్రవృత్తి దేవి యెట్లువచ్చును. కుటుంబమందలిగోరములు చెవులఁబడఁబొడమునలజడి చిచ్చునపెడఁ దపగిలి యొడలువిడిచెను.

మనసు—హా, ప్రియురాలా! యెచ్చటనున్నావు. నాచెవులకుఁ బంధు వుగఁ బ్రత్యుత్తరమిమ్ము. ఓ దేవీ.

మ. కలలోనైననునీవునన్విడిచి సౌఖ్యంబంద ; వేనున్సుషు
ప్తులనిన్వీడి పరేతకల్పతనుగాంతు ; న్గిన్కదైవంబుని
న్దలఁగించె న్గడుదవ్వ ; మేననుసుఖుల్లాల్బున్మనం ; బేమనం
గలదాహామరణంబును న్గలుగునేకాంక్షించువేళన్గటా. 12

(మరల మూర్ఛిల్లుచున్నాఁడు.)

సంకల్పుఁడు—రాజా ఊఱడుము.

మనసు—ఊఱడి. ఇటుపై మనము మనవలదు. సంకల్పా? చితిపేర్చుము. సొదసొచ్చి యడలుటగ్గిఁ జల్లార్చుకొన్దును. అని నడుముకట్టుచు న్నాఁడు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

(తరువాత వ్యాససరస్వతిరంగముఁ బ్రవేశించుచున్నది)

సరస్వతి—నను విష్ణుభక్తి దేవిపనిచె. ఎట్లన. "సఖి సరస్వతీ! పొమ్ము. పుత్త్రమరణదుఃఖపరవశుఁడగు మనసునకు వైరాగ్యముపుట్టఁదగు తెలివిగలిగింపఁ బ్రయత్నపడుము." అని కనుకనంపులక్కై యాతనియొద్ద కేపోయెదను. (చేరి) నాయనా! యేమిట్లు కనుకనడలుచున్నావు. నీవు 'జన్యపదార్థములన్నియు ననిత్యములె' యని యిదివఱకే యెఱుంగుదువు. ఇతిహాసములలోని యుపాఖ్యానములు చదివితివి అల్లెకా.

ম. మనియున్గల్పశతంబు ధాతలునుజంభద్వేషి దేవాసురుల్
మనుముఖ్యుల్మునులున్మహాజలనిధుల్నష్టంబుగాఁగోట్లసం
ఖ్యనులోకంబునకెట్లుపుట్టెడు నెుశోకంబెచ్చు మోహంబుపొం
దినఫేనాభముపంచభూతమయమా దేహంబుపంచత్వముఁ.

కావునంబదార్థములనిత్యములని తలంపుము. పరబ్రహ్మమేనిత్యము. తదితరము సర్వము ననిత్యమునని యెఱుంగువాని దుఃఖములలంపవుగదా.

తే. గీ. బ్రహ్మమొక్కటియే సత్యవస్తు; వన్య
మదియెఱుంగమినున్నట్టులందెఁలోఁచు;
నదియె తానసి తలఁచెడు నతనికెపుడు
భ్రాంతిపొడమదు; దుఃఖసంబంధముడుగు. 14

మనసు—భగవతీ అడలు పెల్లునంగలంగిన నాయెదవివేకమునకే యెడమీయదు.

సరస్వతి—నాయనా! ఇది నెయ్యంపుఁజెడుగె, ఏమన నెయ్యమున నెల్లకీడులుమూఁడుననునీయంశము ప్రసిద్ధమే అవుఁగదా.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మ. విసవుందీవియవిత్తనంబువలె న్విత్తన్స్పియక్లేశముల్
వెసనెయ్యంబులపేరియంకురముఃబావిర్భూతమౌ ; వజ్రజన
హ్నిసద్వృగ్గర్భములందుఁబుట్టెడుఁ దుష్టాగ్నిప్రక్రియన్దేహదా
హిసహస్రాగ్రముఁ విషాదతదులెన్నే నందుఁ బెంపందెద్దుర్. 15

మనసు—దేవీ, కరమరసిన నిదియిల్లే. అయిన నలజడి చిచ్చునంగాలు నుసుఱులనిలిపికొనఁజాలను. అంతకాలమున నీవు గన్నులఁ బడనెంతయో పుణ్యములుఫలించినవి.

సరస్వతి—నీవాత్మహత్యకుఁ బ్రయత్నించితివి. ఈకార్యమును గడున నుచితము. మఱియు నీకుఁగీడుచేయు వీరికొఱకేల నీకింతవంత. ఇప్పుడాలోచింపుము.

శా. నీకొండ్రేనొనరించెనే శుభము పత్నీపుత్రవిత్తాదులం
దేకాలంబునవీనిచే నవరికే నెందైన మేల్గల్గెనే ;
ఘోకన్గోయును గీల్లు ; వీనికయి రేపున్మాపువ్యర్థమ్ముగా
శోకాయాసములంగృశింతురు నరుల్స్వోద్యంబులొశాభ్రమల్. 16

మఱియు.—

శా. ఎన్నేనిండినయేళ్లు దాఁటితివినీ ; వెన్నేగిరుల్మెట్టితీ ;
వెన్నేదుష్టమృగాటవుల్దిరిగితీ ; వేపాపముల్సేయలే
దన్నా ? దుష్ప్రభువక్త్రముల్దన మదమ్మన్గాటుకన్లాత్మనముల్
నిన్నీనీచులుచూడఁజేసిరి ; కటా ! నీగాసికిన్మేరయే.

మనసు—దేవీ ? ఇది సత్యమే, అయినను.

క. చనవునఁ బెనుచుట నెదలో, నొనర
మెలగునాత్మభవుల కుసుఱులకు బలె
స్దనరినవిరహముగాయము, లను రేపుచుఁ
గోయు నెఱఁకులఁ గఱుక్కనఁగాఁ. 17

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

సరస్వతి—నాయనా! నావారనుకొనుటవలన నీయజ్ఞానముగలుగును. ప్రమాణము నఖ్లేయున్నది.

క. పెనిచినకోడిని నాదను, కొనుటను
దినఁబిల్లి దానిఁ గొందలమగు; నా
దనుకొననియెలుకఁ బిచ్చుక, దినఁ
గలుగునెదుఃఖమట్టిదిగృహస్థులకుఁ. 18

కావున నన్నియనర్థములకు నిదానమగు మమత్వమును దునుమ నెల్ల విధముల యత్నము చేయవలయును, చూడు.

మ. తలఁ బేలాదిగఁబుట్టవెన్ని పురువుల్థాతిన్శరీరంబుల;
స్వాలిపుత్తుర్మయివానినేరుపున నవేళప్రమోదంబునం;
దెలువుల్మాసెనో; బిడ్డలంచిడుచు నెంతేఁబెద్దపేర్వానికే;
విలపింత్రెండఁగమేను, లాపదలనుద్వృత్తిన్వృథాజన్ములై. 19

మనసు—దేవీ యిదియిట్టిదియె కానిమ్ము. అయిన నీమమత్వమనుముడివి విడుదలయొనర్చుకొన ననువిపడదు. అవుగదా, మహాత్మురాలా! మొదటదానివిధము నవధరింపుము.

క. నిరతమునలవాటులచేఁ,
బురికొని సస్నేహసూత్రములఁ బెనఁగొను దు
స్తరమమతాపాశంబున,
కరయుదెమేలైనవెరవైదెన భగవతీ. 20

సరస్వతి—పసిబిడ్డా! పదార్థము లనిత్యములని తలంచుటయే మమతాలతనుగోయ మొదటియుపాయము, అఖ్లేకా.

మ. అవనింగోట్లకొలందినీకుఁబితృభార్యాపుత్రపౌత్రాత్మజా
ధవమాతామహమాతులశ్వశురసోదర్యాదులై రీమహా

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

భవమధ్యంబునఁగానఁ దత్క్షణికసంబంధమ్ముల న్వైద్యుతా
గ్నివిధాత్యుగ్రములంచు సారెకునెదస్గ్లీలించి యింపొందుమా. 21

మనసు—మహాత్మురాలా! నీయనుగ్రహమున నా యజ్ఞానమడంగిసది
య. కాని.

క. భగవతి, త్వన్ముఖహిమకర,
విగళిత విమలోపదేశ పీయూషములన్
విగతవిమోహమునామన,
మగుమలినముమరలనట్టియలజడియలలన్. 22

కావున దేవీ! యీయుమ్మలికమ్మను పచ్చిగాయమ్మున కౌషధమానతిమ్ము.

సరస్వతి—పుత్రికా! దీనికిమందు మునులుపదేశించియె యుండిరి.

క. అలుగులుదగులక పొడమియె
డలికీళులవ్రిక్కలించుటను నొంచెడు నీ
యలజడి తడిగాయములకుఁ 23
దలఁపకయుండుటయె యౌషధముప్రగడొందున్.

మనసు—అమ్మా! ఇది యిట్టిద కాని డెందమునివారింపఁ దరంబుగా
దు. ఏల.

తే. గీ. నారితంబయ్యుఁ జెందెడుఁ బరిభవంబు
సంతతంబగు చింతల స్వాంతమిందు
మండలము మాటిమాటికి మారుతాహ
తాభ్రశకలంబు లనుబోలె నక్కటకట. 24

సరస్వతి—తండ్రీ. విను. ఇది చిత్తవికారము. ఏదోయొక శాంతవస్తువు
నఁ జిత్తమునిలుపుము.

మనసు—అయిన ననుగ్రహింపుమమ్మా. ఏదిశాంతవస్తువు?

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

సరస్వతి—నాయనా! యిదిరహస్యము. ఏనవార్తులకుపదేశింప దోస
ము లేదు.

ఉ. అంబుదనీల దేహు మకుటాంగద కుండలహారధారిఁ బీ
తాంబరు నే సదాహరునిసాంబుఁ బ్రియంకరునేఁదలంచి, గ్రీ
ష్మంబున శీతలహ్రదము చాడ్పుననస్త సమస్త శోకమో
హంబగుబ్రహ్మమై స్వహితమానుఖమందుము సర్వకాలమున్.

మనసు—(ఆలోచించి. ఉచ్ఛ్వాసముతో) అమ్మా! అన్నివిధముల న
న్ను రక్షించితివి. (అనిపాదములం బడుచున్నాఁడు.)

సరస్వతి—నాయనా! నీహృదయమిపుడుపదేశము నోర్చునదియైనది.
కావున నిదియును వేరొకటి దెలిపెద.

మ. మృతినొందందమ తండ్రియైనఁ దనయుండేమిత్రుఁడేని స్ర్పణి
న్నతవకున్మును నెత్తిమొత్తికొని సంతాపమ్ముఁగాంచెంతొ దు
ర్మతు; లంతారస మస్తసారముభవారణ్యమ్మటన్మృత్తి శాం
తత హెచ్చించు విరక్తిదిట్టపఱుచున్దత్వాను భూతిన్ఘనన్. 26

(తరువాత విరక్తి ప్రవేశించుచున్నది)

విరక్తి—(ఆలోచించి)

మ. నవనీలాబ్జదళాంతరీతిఁ గడునన్నంబౌ పొరంగప్పికం
డ విధాత్రుండు సృజింపఁడేని మెయికండల్నెత్తురుర్గ్లంబయి
న్గవణంబున్గొనఁగాక కంకవృకముల్గాంక్షించి పైఁబడ్డ నిం
దెనఁడీరీతిని దోలుకోఁగలుగు నీ యేమానొ యీదేహముల్.

మఱియు నెల్లప్పుడు.

శా. యాతాయాతము లాదరించు సిరులుయ్యాలల్బలెన్, భోగసం
ఘాతమ్ముల్దుదికుంత ఘాతములె; యంగమ్ముల్విపద్రంగముల్

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ఖ్యాతంబర్థమనర్థ ; మాలువిషమా ; లౌలోకముచ్ఛోకమీ
నాతంకాధ్వమునందె సక్తులును నాత్మాసక్తులయ్యోజనుల్. 28

సరస్వతి—పుత్రకా. ఈవిరక్తి నిన్నుఁజేరవచ్చె. కావున నీమెనుమన్నింపుము.

మనసు—కూఁతురా విరక్తీ ! యెక్కడనున్నావు ?

విరక్తి—డగ్గఱే అయ్యా ! మ్రొక్కుచున్నాను.

మనసు—పుట్టగానే నీవునన్ను విడనాడితివి. నన్నుఁ గౌఁగిలించికొనుము.

విరక్తి—(అట్లుచేయుచున్నది.)

మనసు—తల్లీ ! నిన్నుఁ జూడఁగానే నాగొడవపొడవడంగినది.

విరక్తి—నాయనా ! ఇందుదుఃఖాతిశయమున కెడమేమియున్నది ? ఏల.

ఉ. దారినిబాటసారులకు, దారెడుమ్రాఁకులకేట, మింట న
ద్ధారుల, కబ్ధిబేరులకుఁ దారసపాటెడఁబాటు, లట్లెపో
దారునుదల్లిదండ్రులును దమ్ములునన్నలు నాలుబిడ్డలు
న్నేరుటమాటుటల్దెలియు శిష్టులకేమిట నేగిపుట్టుటల్.

మనసు—(ఆనందముతో) దేవి ! యీబిడ్డసెప్పినది యదార్థము. ఇపుడే.

శా. వారేక్రొంబరువంపుఁ బద్మనయన ; ల్వాల్లీతతుల్భృంగఘం
కారానందదలవ్వె ; వాయువులవే గంధాది సంపూర్ణముల్
ధీరంబౌమని సద్వివేకరవియుద్దీప్తిందమో నిష్ఠము
న్వారింపన్గను వానినెల్ల మృగతృష్ణాంభోధి వాస్తుల్యతన్. 30

సరస్వతి—ఆలోచించిననిదిసత్యమే. ఐనగృహాశ్రమస్థుఁడుస్వల్పకాలమైనను భార్యావియుక్తుఁడుగా నుండరాదు. కావున నేఁడు మొదలు నివృత్తియె నీకు ధర్మపత్నికాఁగలదు.

మనసు—(లజ్జతో) దేవిసెలవొసంగినట్లు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

సరస్వతి—శమదమసంతోషాదులగు పుత్త్రిలు, యమనియమాదులగు మంత్రులును నిన్ను సేవింతురుగాత. వివేకుఁడును నీయనుగ్రహమువలననే యుపనిషద్దేవితోడ యౌవరాజ్యసుఖ మనుభవించుఁగాక. ఈమైత్రిమొదలైన నలుగురక్కసెల్లెండ్రును మహాత్మురాలగు విష్ణుభక్తిచే నిన్నుఁ దేర్చుటకనుపఁబడిరి. వీరిని దయతో మన్నింపుము.

మనసు— దేవి సెలవుప్రకారము. అన్నియాజ్ఞలును దలపైనుంచికొనఁబడినవి. (అనిసంతోషముతో నడుగులకెరఁగుచున్నాఁడు)

సరస్వతి— ఈయమనియమాసన ప్రాణాయామాదులను జిరంజీవి ప్రేమమునఁ గనుగొనునది. వీరితోనె యాయుష్మంతుఁడు చక్రవర్తిత్వము నవలంబించుఁగావుత. నీవు స్వస్థపడిన క్షేత్రజ్ఞుఁడును స్వస్వభావము నాశ్రయింపఁగలఁడు. ఏల.

మ. అల దేవుండొకఁ డయ్యునబ్ధియలలం దర్కుండు నాబుద్ధి వృ
త్తులభిన్నుండవు, నిర్వికారుఁడును బొందున్జన్మవృద్ధిక్షయా
దులనిగ్గూఢుట, మించుటద్దమునఁ బ్రొద్దుంబోలె నానందమా
త్మలసించున్విడి వృత్తులెల్ల క్షణమాత్రింబెట్టా నీవుండినన్. 31

అదియటుండనిమ్ము. జ్ఞాతులకుదక మొసంగ నేటికింబోదము.

మనసు— దేవియానతిచ్చినట్లే. (అననందఱు వెడలిరి)

గద్య.

ఇది శ్రీమద్ద్వివేదివంశ మౌక్తిక శ్రీసోమనాథదేశిక ప్రసాద
సమధికతతత్త్వశాస్త్ర సనామక న్యాపరిణేత్రాకుండి
వేంకటాంతర్యాణిపుత్ర సీతారామాగ్రజ వ్యాస
మూర్తిశాస్త్ర్యాంధ్రీకృత శ్రీవ్యాసలింగేశ్వరా
ర్పిత శ్రీకృష్ణమిశ్రవిరచిత శాంతరసాసారప్ర
బోధచంద్రోదయ నాటకమున వైరాగ్య
ప్రాదుర్భావనామకము
పంచమాంకము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శ్రీ

ప్రబోధచంద్రోదయము.

షష్ఠాంకము.

(తరువాత శాంతి రంగము ప్రవేశించుచున్నది)

శాంతి—వివేకమహారాజు నన్నాజ్ఞాపించె. ఎట్లు. అమ్మా! నీ వెఱింగినదియె కదా యిది. ఏది.

మ. తనయుల్గామముఖుల్వినాశనముఁ బొంద, న్మోహమందన్లయ
మ్మును, వైరాగ్యమున న్మనమ్ము ప్రశమమ్ముం జెందఁ గ్లేశమ్ములై
దునునొక్క మ్మడిమాయ, బూరుషుడు నెంతో యాస్థ వేదాంతచిం
తనముం జేయఁగ సర్వదా దలఁచు దత్త్వజ్ఞాన సంపూర్తికై. 1

కావున నీ వతిత్వరితముగ నుపనిషద్దేవిని బుజ్జగించి నాయొద్దకుఁ దోడితెమ్ము. (అని.)

(తరువాత శ్రద్ధ రంగముచొచ్చుచున్నది)

శ్రద్ధ—ఆహా! బహుకాలమునకు నేఁడుగదా నిరుపద్రవమగు రాజభవనమును జూచుటచే నాకన్నులమృతము నించినట్లున్నవి. సరిగదా.

తే. గీ. నిగ్రహింతు రసాధుల నాగ్రహమున
నుగ్రులై, గౌరవింతు రనుగ్రహమున
సాధులశమాదులను జగత్స్వామిఁ గొలుతు
రతివిధేయతనను జీవులనవరతము.

శాంతి—(చేరి) అమ్మా యేమొమాటలాడుచు నెక్కడకరిగెదవు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శ్రద్ధ—(ఆహా బహుకాలమునకు నేఁడు మొదలగు గద్యముతో గీతిని జదువుచున్నది.)

శాంతి—స్వామియైన పురుషునకు మనసుపైఁ బూనిక యెట్టిది.

శ్రద్ధ—వధదండనము సేయవలయువానిపైనెట్టిదియో యట్టిది.

శాంతి—కావున నేమి సామియె సామ్రాజ్యసింహాసనము నలంకరించునా!

శ్రద్ధ—అవునిదియిట్లే, స్వస్వరూపమెడ తెగక యరసిన, దేవుఁడె యాత్మారాముఁడును జిదానందమయుఁడునగు?

శాంతి—దేవునకు మాయయందెట్టి యనుగ్రహముగలదు?

శ్రద్ధ—ఆగ్రహమని యడుగవలసియుండ ననుగ్రహమని యడిగెద వేమి? ఆయన ఇది సర్వానర్థమూలము, అన్నివిధములఁ దండింపఁదగినది యని తలంచుచున్నాఁడుగదా!

శాంతి—ఇట్లయిన నిప్పుడు రాజగృహమెట్లున్నది.

శ్రద్ధ—విను.

మ. అవునిత్యంబొకబ్రహ్మమీజగ మనిత్యంబంచు నీచింత భా
ర్య, విరాగంబొకఁ డాప్తుఁడౌ పరమమిత్రమ్ముల్యమాదు, ల్సహా
యవితానమ్ముశమాదు; లూఁడెమిదుమైత్ర్యాదు, ల్సఖీవన్ముము
క్షు, వధింపందగువారు మోహమమతా సంకల్పసంగాద్యరుల్. 3

శాంతి—ధర్మమునందు సామికెట్టిప్రేమము?

శ్రద్ధ—అమ్మాయి! వైరాగ్యసాన్నిధ్యముకలిగినదిమొదలు సామి యిహపరలోక సుఖములందత్యంతము ప్రీతిసేవిడఁజెను, ఆహేతువు చేతనే.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మ. భయముం జెందు నతండుపుణ్యఫలముల్స్వర్గాదులన్నన్వినా
శయుతింబాపనిదానయాతనలతో సామ్యంబుగా, నీశ్వరా
శ్రయముం జెందఫలంబు గాఢమగు ప్రాగభ్యాసముం బట్టియో,
మెయితాల్పుల్దనుఁజూచి నేర్చికొననో మేలెట్టిటో మేకొనుఁడా.

ఈధర్మమో, సామియాత్మారామత నెఱింగి తన్నుఁ గృతకృ
త్యునింగాఁదలఁచుచుఁ బూనికమానెను.

శాంతి—యోగవిఘ్నములతో నోడి పఱచి యెక్కడనో యడంగియు
న్న మహామోహుని వృత్తాంతమేమి.

శ్రద్ధ—అమ్మా? అట్లు దుర్దశను జెందియును మహామోహుఁడను జెడు
పీనుఁగు స్వామికాసగొలుపుటకు మధుమతియను నుపాసనాసిద్ధితో
నుపసర్గముల నంపెను. వానితలంపిది. సామివీనియందుఁ దగులుకొ
న్నను పనివచ్చింతనె సేయఁకపోవును. అని

శాంతి—అయ్యో, తరువాతఁ దరువాత.

శ్రద్ధ—తరువాత వారుసామిసన్నిధి కరిగి యొకయింద్రజాలము గాన్ప
డఁజేసిరి. అట్లెకా

చ. విను నూఱామడనుండి శబ్దముల నీవిన్నాణి; యావిర్భవిం
చును వేదాంగ పురాణభారతకథాశుంభ త్ప్రబంధార్థముల్
వినకుండన్; రచియించుసత్ఫణితి నెవ్వేఁగావ్యముల్శాస్త్రముల్
సనులోకమ్ములు మేరుభూధరలసత్ప్రానుస్థలుల్సూచెడ్డా. 5

మధుమతీప్రభావ గోచర దేశముంబొందినవాఁడు తదభిమాని దేవతల చే
నాసగొలుపఁబడుచున్నాఁడు. ఎట్లన అయ్యా! ఇచటఁ గూర్చుండు
ము. ఇందు జన్మమరణములులేవు. ఈనెలవు స్వభావసుందరము.
ఇదిగో వివిధవిలాసవిచిత్రవసనాసమానలావణ్యగణ్యలు పుణ్యాల

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

భ్యలు నగు విద్యాధరమత్తకాశినులు మఱువయు నెఱజాణతన ము ననుపమానములుగ మంగళప్రదములగు ముకురాదివస్తువు ల క్షాన్యాదులును గరారవిందముల నలంకరింప నిన్ను సేవింపవచ్చినారు. కాఁబట్టి రమ్మా. ఏలయన, ఇక్కడ.

మాలిని. పసిఁడియిసుక తిన్నెల్పాసిల న్బావు నేళ్ళన్
బసదుజిగిఁ బొగడ న్గాంచుపూఁదోఁటలందున్
బిసరుహముఖు లంచద్వేష లౌమోషలంగూ
డి సుఖము నిజపుణ్యోత్కీర్తితం బందుమయ్యా. 6

శాంతి—తరువాతఁ దరువాత.

శ్రద్ధ—కుమారీ! యామాటవిని మాయ యిదిమెచ్చఁదగుననియె, మ నస్సునుసమ్మతించె సంకల్పుఁడును గడునుత్సాహపడెచె, స్వామిస మ్మతి తెరువుపట్టినట్టెయయ్యె.

శాంతి—(దుఃఖముతో) అయ్యయో చీ చీ సామిమఱియు నీసంసారమ ను వలలోఁబడుచున్నాఁడా.

శ్రద్ధ—లేదు, లేదు, నిశ్చయము నిశ్చయము.

శాంతి—తరువాత నేమి జరగినది.

శ్రద్ధ—తరువాతఁ బ్రక్కనున్న తర్కుఁడు వారందఱను గోపపారవశ్యం బున గుడ్లెఱ్ఱఁజేసిచూచి సామింబలికె.

తర్కుఁడు—సామీ! యేమిట్లుమరలనీభోగంబులను పొలకవణంబుది నఁ గడునాసించు దుర్మంత్రులను కొంగలుతొంటిరీతినా చెడుభో గంబులను నిప్పులలోనిన్నుఁ ద్రోయుచుండ నెఱుంగకున్నావు. ఓ యయ్యా!

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ఉ. ఇప్పుడె దుర్భవాబ్ధిఁ దరియింపఁగఁ బట్టితి వీవయో నను
నెవ్వృపగున్నోడ; నయ్యయో, నిమేషమునస్మద మెచ్చికన్నుల
న్గప్పఁగ దానిఁ బోవిడిచి గ్రక్కున దూకఁగనడ్మకట్టెదీ
నిప్పుల యేటిలోపలికి నీదుమదిన్మరలింపుమీవడిఁ. అని 7

శ్రద్ధ—తరువాతనాతని మాటలువినుటంబట్టి, భోగములకొకదండమని
పలికి మధుమతిందిరస్కరించె.

శాంతి—మేలు మేలు నీవెచ్చటికేగెదవు?

శ్రద్ధ—స్వామి నన్ను శాసించె. "వివేకునిజూడఁ గోరెదను గావున
నీవుత్వరపడుము." అని. కాఁబట్టి నేను మహారాజునొద్దకరిగెదను.

శాంతి—మహారాజుచే, నుపనిషత్తును దోడితెచ్చుటకు నేనును సెల
వుపొందితిని కావునంగానిమ్ము. స్వామికార్యమిరువురమును సాధిం
తము అని వెడలిరి.—ప్రవేశకము ముగిసెను.

(తరువాతం బురుషుఁడు రంగముం బ్రవేశించుచున్నాఁడు.)

పురుషుఁడు—(ఆలోచించి ఆనందముతో) ఔరారా! విష్ణుభక్తి దేవి
మహాప్రభావము? ఏమెయనుగ్రహముననేను.

మ. కడవంగాంచితిఁ గ్లేశపంచకమునాగల్లోలము వ్రీడితి
న్నుడులన్ఘోరమమత్వతాపముల, బంధుస్త్రీసుహృద్గ్రాహము
ల్నెడెఁగోపంబను బాడబంబుడిపితిం చింతాలతాగ్రంథులు
న్నడలెన్సంసృతివార్థియద్దరిఁబడన్శక్యంబెనాఁ దోఁచెడిఁ. 8

(తరువాత నుపనిషద్దేవియు శాంతియు రంగముం బ్రవేశించుచున్నారు.)

ఉపనిషత్తు—సఖీ! అట్లుజాలిమాలిననన్నుఁ జిరకాలము పరభామినివ
లెఁ బరిత్యజించిన సామిమొగ మెట్లుచూతును?

శాంతి—దేవీ! అట్టికడగండ్లు వడినయొడయని నేలనిందించెదవు?

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ఉపనిషత్తు—చెలియా? సాటిలేని నాయోటమి నీవుగనుఁగొనవైతివి కావున నిట్లువక్కాణించెదవువిను.

మ. చెడుదైవంబున బల్మినన్నవరుదాసింజేసిక్షోఁజూడలే
దెడదందూరముగా వివేకుఁడపుడు; ద్వృత్తిస్మణుల్నల్గఁజే
కడియంబుల్వ్రీలుగంగఁగొట్టిరి బలాద్గ్రాహంబునంగొప్పవీ
డ్వడఁ జూడామణిపట్టిలాగిరి రసాభాసంబుగల్లెన్గదుఁ. 9

శాంతి—సఖియిదియంతయు మహామోహుని దుష్టచేష్టితము ఇందు దేవర నేరములేదు. వాఁడే కామాదులచే మనసుఁ బేరాసఁగొనఁజేసి వివేకుని నీకుదూరస్థు నొనరించెను. పెనిమిటి యాపదనొందిన సతనిమేలున కెదురుచూచుచుండుటయె యిల్లాండ్రకు సహజమైన సద్వృత్తము, కనుకరమ్మ, సంప్రేక్షణప్రియ సంభాషణముల మగనిమన్నింపుము, ఇపుడుపగతురు సంహరింపఁబడిరి. నీకోరికలు ఫలించినవి.

ఉపనిషత్తు—సఖి? యిపుడు నేను వచ్చుచుండ నేకాంతమునఁ గూతురు గీతయిట్లువాక్రుచ్చెను. పెనిమిటిని బ్రభువగుపురుషునిరువురను నీవుప్రశ్నములకుఁ దగునుత్తరములు నుడువుటచే మన్నింపుము అట్లయినఁ బ్రబోధోదయమగునని ఐననేనెట్లు గురువులకడ దిటము పూనుదును.

శాంతి—దేవీ? యాప్తురాలగు గీతవాక్యము సంశయింపక యవలంబింపదగినది. ఈయర్థము నె విష్ణుభక్తిదేవి వివేకునికిస్వామికినివివరించెను. కావునరమ్ము కనఁబడుటచే బెనిమిటిని భువనాదిపూరుషుని గారవింపుము.—

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ఉపనిషత్తు—అనుంగుఁ జెలిపలికినట్లు (అనినడుచుచున్నది)

తరువాత రాజును శ్రద్ధయు (రంగమును) బ్రవేశించుచున్నారు.

రాజు—అమ్మా? శ్రద్ధా? శాంతి ప్రియురాలగు నుపనిషత్తును గనుఁ గొనునా?

శ్రద్ధ—ప్రభూ? సెలవుపొందియె శాంతిబయలుదేఱినది ఆమెనెట్లు గనుఁగొనదు?

రాజు—ఎటువలె.

శ్రద్ధ—ఉపనిషద్వ్యోషతర్క విద్యవలన నెఱచిమందరమను నచలంబున మధుసూదనుని యాలయమునయున్న గీతాదేవియొద్దకుఁ జేరినదను నీవృత్తాంతమును విష్ణుభక్తిదేవి మున్నె తెలిపెను.

రాజు—తర్కవిద్యవలన భయమెట్లుకలిగినది?

శ్రద్ధ—స్వామీ? యావృత్తాంత మామెయె విన్నవింపఁగలదు. కాన దేవరరమ్ము. ఇదిగో సామి మీరాకనె తలంచుచు నేకాంతమున నున్నాఁడు.

రాజు—(చేరి) స్వామి? నమస్కరించుచున్నాను.

పురుషుఁడు—నాయనా యిదియక్రమమయిన యాచారము. ఏమన జ్ఞానవృద్ధుఁడవైనాకు జ్ఞానశరీరము ప్రసాదించిన వాఁడవగుటచే నీవేతండ్రివైతివి ఏల.

చ. అమరులుధర్మపుందెరువునందు వినిశ్చయమందలేక పూ
ర్వమడుగఁ బుత్రులందెలివి పట్టితగన్గ్రహియించివారు సం
భ్రమమునఁ బుత్రులార? తెలుపంబడు ధర్మపుహాఢియప్రమా
దమునవినుండటంచవితథంబు తదర్థముపన్యసింపరే. 10

కావున నీవును మాకుఁదండ్రిగా నుండుటయే ధర్మము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

శాంతి—దేవీ? ఇదిగో సామియు దేవరయును విజనస్థలమున నున్నా
రు. కావునం జేరబోవుము.

(ఉపనిషత్తుడగ్గఱుచున్నది) శాంతి సామీ? ఇదిగో నుపనిషద్దేవి పాద
ప్రణామ మాచరింపఁ వచ్చినది.

పురుషుఁడు—అట్లుకాదు అట్లుకాదు ఏల తత్త్వావబోధ దేహదాన
మున నీమెమాకుఁ దల్లెయైనది కాఁబట్టి యీమెయె నమస్కరింపఁ
దగినది. ఈమెను దల్లితోను బోల్పరాదు ఏల?

క. జననికి దేవికి రక్షణ
మునఁ గడునంతరము బంధమును దృఢపఱచు
న్జననియె, దేవియె దచ్ఛే
దనమున నానంద సాంద్రతం గలిగించున్. 11

ఉపనిషత్తు—వివేకునిజూచి నమస్కరించి దూరమునఁ గూర్చున్నది.

పురుషుఁడు—అమ్మా? సెలవిమ్ము. నీవీదినము లెచ్చటఁ గడపితివి.

ఉపనిషత్తు—సామీ?

మ. యతిగేహాంగణ శూన్యదేవ భవనప్రాంతంబుల న్మూర్ఖు లు
ద్ధతి, వాచాలతఁ జూపనీదినము లేదాటించితిన్

పురుషుఁడు—వారునీతత్త్వమే మెఱుంగుదురా?

ఉపనిషత్తు—ఎఱుఁగ రెఱుంగరు. కాని.

వారలిష్టత నాపల్కు నుద్రావిడీవచన మస్పష్టం బపార్థంబసం
గతముంబోల్చుచుఁ దత్సదర్థమెఱుఁగంగా లేరు మోహాంధులై.

కావున వారికి నావిచారణము పరధనాకర్షణమాత్రఫలమె.

పురుషుఁడు—తరువాతఁ దరువాత.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ఉపనిషత్తు—తరువాతనొకప్పుడు.

న్పరివారంబుగఁ గర్మకాండకలనప్రఖ్యాతసన్మార్గ నే
సరణింగాంచితి యజ్ఞవిద్యఁ ద్రిదివాంచత్సౌఖ్యసంపాదనిన్. 13

పురుషుఁడు—అనంతరమనంతరము.

ఉపనిషత్తు—పుస్తకములకట్టలు మోపించుకొనుచువచ్చుచున్న యీమె నాతత్వముఁ దెలిసికొనునేము అట్లయిన నీమెయొద్దఁ గొన్ని దినములు జరుపవచ్చునని తలంచితిని.

పురుషుఁడు—అటుపైనటుపై.

ఉపనిషత్తు—పిదపనే నామెయొద్దకేగితిని. ఆమెయుఁ గళ్యాణీ! నీకొర్కి యేమనినన్నడిగెను. తరువాతనేఁ బలికితిని అమ్మా, నేఁడుదిక్కుమాలిన దానను గానున్నాను. నీయొద్దనుండఁ గోరుచున్నాను. అని.

పురుషుఁడు—పైఁబై.

ఉపనిషత్తు—తరువాత నామె భద్రా! యేమిపనిచేసెదవనియడిగెను.

పురుషుఁడు—అటుమీఁద.

ఉపనిషత్తు—తరువాతనేను.

మ. వెలుఁగొందున్జగ ముద్భవించు, నిలుచు, న్విచ్ఛిన్నమౌ, దేనివెల్గుల దీపించుజగంబు, కారణసుఖాకూపారమున్నిత్య ని
శ్చలశాంతంబెది చేరుసూరి సకలైశ్వర్యం బునర్జన్మముం
బొలియింపన్దలఁగించి భేదపుఁ దమమ్ము న్మెత్తునా పూరుషున్. 14

అనినుడివితిని. తరువాత యజ్ఞవిద్య విమర్శించి వక్కాణించె.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మ. పురుషుం డెట్టులకర్త యీశ్వరుఁడగుఁ, మోక్షంబుగ ర్మావ్యయాఁ
బరమాత్మాత్మసుబోధమౌపనిషదబ్రహ్మంబు సంసారసం
హరణంబుం బొనరింపదండఱుశ తాబ్దాంతంబు కర్మంబులే
పరిపూర్ణంబుగఁ జేయుచు స్పృతుకు సంప్రార్థ్యంబు శాంతాత్ములై.

కావున నిన్నుఁ జేర్చుట మాకుమిక్కిలి లాభకరముగాదని తలంచెద, అయినం గర్తయు భోక్తయునగు పురుషునిమెచ్చుచుఁ గొంతకాలమిచటనుండఁగోరిన నూకేమి బాధకమున్నది?

రాజు—నవ్వుచు, అవురా, ధూమాంధకారమున మలినములగు చూడ్కులుగల యజ్ఞవిద్య యజ్ఞానము, కాఁబట్టియే యిట్లు కుశంకలచేఁ జెడినది.

ఉ. చుంబక సన్నిధిన్బలిమి సూదియచంచలమ్ముఁ జడస్వభా
వంబుచలించు, నట్లు ప్రభవస్థితి సంహృతు లీశ్వరేక్షణా
లంబిని మాయసేయు, నచలంబగు బ్రహ్మము సర్వకారి మా
యంబనిసేయఁ జూచుటనె యయ్యెనకర్తకునీశ్వరత్వముఁ. 16

కావునందమోంధులకె యిట్టియీదృష్టి. అజ్ఞానజన్యమగు సంసారమున జ్ఞానకార్యములగు కర్మములచే నడంపగోరు యజ్ఞవిద్య నిక్కముగ నంధకారము నంధకారముచేతనె దలఁగింపఁ దలంచుచున్నది.

అట్లైకా—

చ. భువనములేడు నెవ్వఁడు తమోమయము ల్పృవినశ్వరంబులా
త్మవిభ వెలుంగఁజేయు సతతంబును, వాని, నెఱుంగువాఁడె మృ
త్యువుదరియించి చేరును మఱ్ఱాండిక తెన్నరయంగలేదు దు
ర్భవజలరాశిదాఁటఁగ నపారసుఖాంబుధి నోలలాడఁగఁ. 17

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

పురుషుఁడు—తరువాతతరువాత.

ఉపనిషత్తు—తరువాత యజ్ఞవిద్య మరలనాలోచించి వాక్రుచ్చె, సఖీ, నీసాన్నిధ్యమున మాశిష్యులు చెడు తెలివినొంది కర్మలయందు శిథిలాదరులగుదురు. కాఁబట్టి నీవునీయిష్టమైనచోటికింబోవ ననుగ్రహింపుము.

పురుషుఁడు—ఆమీఁదనామీఁద.

ఉపనిషత్తు—తరువాతనే నామెనువిడిచి నడచితిని.

పురుషుఁడు—ఆపయి.

ఉపనిషత్తు—తరువాత బూర్వమీమాంసను

మ. ఫలభేదంబునఁ గర్మమేర్పడ, శ్రుతిప్రష్ఠప్రమాణంబుల
స్థలముజెంది, క్రమప్రదర్శిత విధానమ్ముల్పరత్రశ్రుత
మ్ముల సామ్యమ్మునవేద్యముల్బహువిధమ్ముల్సప్తతంత్వంగము
ల్వైలయం జేసెడు గర్మకాండ సహకృద్వికాంతినేఁజూచితిన్. 18

పురుషుఁడు—అనంతరమనంతరము,

ఉపనిషత్తు—తరువాతనే నామెనునల్లతావడిగితిని పిదపనామెయును గళ్యాణీ యేమిపనిచేసెదవని యడిగెను. తరువాత నేను “వెలుఁగెం దున్జగముద్భవించు” మొదలగు నాపద్యమె చదివితిని.

పురుషుఁడు—పయిఁబయి.

ఉపనిషత్తు—అనంతరము మీమాంసయనుచరులమొగములు గనుగొని పలికెను మనకుఁ బరలోకమున ఫలమనుభవింపఁదగిన పురుషుని సాధించుటచే నీయమవలస నుపయోగమున్నదియ కనుక కర్మములకుపయోగించు నీమె మనయొద్దనుండుఁగాక అని అచ్చటివారిలో నొకశిష్యుఁడిదియె యంగీకరించె. ప్రసిద్ధుఁడును మీమాంసాహృద

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

యాధిదైవసన్నిభుఁడునగు కుమారిలస్వామి వక్కాణించె దేవీ ఈమె కర్మాధికారియగు పురుషునిఁ దెలుపదు. ఇఁక నెట్టివానిననినఁ గర్తయుఁ భోక్తయుగానిపరమపురుషుని ఈయనకర్మములయందధికారిగాఁడుగదా తరువాతనొరుఁడువచించెలోకమందలి పురుషుఁడుగాకపరమపురుషుఁడొకఁడు గలఁడా? పిదపనతఁడు నవ్వి మరల నిట్లుపలికె కలఁడు, సరికదా.

మ. భువనవ్యాపృతిసాక్షి యొకఁడు, మహామోహాంధుఁడన్యుండు,వాసవలోకాదులు గోరునొక్కఁడొరుఁ డాస్వర్గాదులిచ్చు,న్క్రియావ్యవసాయంబున బద్ధుఁడొక్కఁడితరుండాజ్ఞప్తయా దేవుఁడేయవునేభావ్యము కర్మకర్తయన, సంగాపేతు నాపూరుషున్. 19

రాజు.—(సంతసముతో) మేలుమీామాంసక శిష్యమణీ! కుమారిలస్వామిా ప్రజ్ఞాశాలివాయుష్మంతుఁడవగుము.

మ. ఒకయశ్వత్థమహీరుహమ్మున సదాయుక్తులు్సపర్ణుల్సఖు
ల్పక్షికటుల్వాస మొనర్తు రిద్దఱు, సుపక్వమ్ముల్ఫలౌఘమ్ములం
దొకఁడే యాదటనారగించును దదన్యుండో భుజింపండుకు
క్షికడున్వెలిగెడు జ్ఞానమోదమయుఁడు న్సేవ్యుండునై యెప్పుడున్.

పురుషుఁడు.—పిదపఁ బిదప.

ఉపనిషత్తు.—తరువాత నేను మీామాంసనుపీడుకొని బైలుదేఱితిని.

పురుషుఁడు.—పైఁబై.

ఉపనిషత్తు.—తరువాతనే ననేకశిష్యులచేఁ గొలువఁబడు తర్కవిద్యలం గనుంగొంటిని.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మ. గణనాతీతవిశేషకల్పనములం గావించు నొక్కర్త దూ
షణమాత్రీచ్ఛల జాతినిగ్రహబుభుత్సాన్యాయ వాదోల్లస
త్ఫణితిశ్లాఘ్యయొకర్త నాత్మప్రకృతిం దద్భేదముల్సెప్పుచు
న్గణియించు నమ్మహదాదులొర్తు నిజసర్గప్రక్రియం దత్వముల్.

పురుషుఁడు——తరువాతఁదరువాత.

ఉపనిషత్తు——అటు నేను వారినిం జేరితిని వారునన్నుఁగనేనదియె వెలుఁగెం
దున్జగముద్భవించు ననుపద్యము చదివితిని అదివిని వారపహాసము
చేసి పలికిరి ఓసియేమి ప్రేలెదవే తంతువులవలనఁ బటమువలెఁ బర
మాణువులవలనఁ బ్రపంచముపుట్టును. ఈశ్వరుఁడు సాలీఁడువలెఁ గ
ర్తయె మఱియొకతెకినుకంబలికె ఆ, పాపాత్ములారా ? యీశ్వరు
నవికారియని వినశ్వరునిఁ జేయుచున్నావు కాదే ప్రధానమువలనం
బ్రపంచముపుట్టును.

రాజు——అహహ తర్కవిద్యలు బుద్ధిహీనులు ఇదియు నెఱుంగరు తెలి
యఁబడునవియ యన్నియు ఘటాదులవలె జన్యములుగానఁ బర
మాణువులును బ్రధానమును దంతువులఁబోలు కారణములనుట
యు విడువఁదగినదియె మఱియు.

మ. అవుఁగార్యంబనృతంబు గోచరము మాయాస్వప్నపాథస్సుధాం
శువియత్పట్టణ తుల్యమీజగముదోఁచు స్వప్రకాశుండు వి
ష్ణు వెలుంగంబడకున్న, మాల్యమునదారించురన్ శుక్తి రూప్యంబుఁబో
లి, వరజ్ఞానముగల్గనంచుచెన్నుఁ దల్లీలాత్త జన్మాదియై. 22

వికారశంకయో, ముద్దరాండ్రతలఁపుల పోలుపెయవును.

మ. అవికారంబు వినిర్మలంబనుది తానస్తప్రకాశాఢ్యమం
శవిహీనంబగు జ్యోతిచెందెడుఁ బ్రపంచంబుద్భవంబందనే

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

మి వికారంబు, వియత్తలంబుగను నేమేఘూళువిందీవర
ప్రవిభాస్వద్రుచి మాటిమాటికిని దోఃపన్విక్రియాలేశమున్.

పురుషుఁడు—మేలు మేలు ఈప్రజ్ఞాశాలి, విమర్శనము నామనసమలరిం చుచున్నది. ఉపనిషత్తునుగూర్చి. తరువాతఁ దరువాత.

ఉపనిషత్తు—తర్వాతవారందఱుంగినిసి యిట్లనిరి ఔరయిది ప్రపంచ విలయమున మోము౦జెప్పుచు నాస్తికులదారి పట్టినదిగాన దండిం పఁదగును. అని తరువాతఁగోపముతోనందఱును నన్నుదండింప నాయిత్తమైరి.

పురుషుఁడు—భయముతో, తరువాతఁదరువాత.

ఉపనిషత్తు—దరువాతనేను గడుఁదత్తరంబునం జని దండకారణ్యముం జొచ్చితిని తరువాత మందరధరాధరమ్ము సమీపమ్మున నిర్మింపఁ బడిన మధుసూదనుని యాలయమున కనతిదూరమున.

ఉ. చేకడియమ్ములన్విఱుగఁ జేసిరి నుగ్గుగరత్నరాజి, చీ
కాకొనరించి కొప్పుమణిఁగై కొనినంచనఁ జేసిలాగి, మై
కోకదొలంగ హారములుగోసిరి—
నేనట్టిది మొదలుగా దుర్దశనొందితిని.

పురుషుఁడు—తరువాతఁ దరువాత.

ఉపనిషత్తు—తరువాత దేవాలయమునుండిబయలు వెడలి, గదాపాణుల గుపురుషులుకడునిర్దయులైమర్దింప వెఱచివారందఱుకడలకడకడచిరి.

రాజు—సంతసముః నిన్నుమిాఱినవారిని విశ్వసాక్షియగు భగవం తుఁడు క్షమింపఁడుగదా.

పురుషుఁడు—హైఁబై.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ఉపనిషత్తు—అందెలుజాఱభీతినే

వాకొనసేర దూఁకితిని బ్రాణవిపత్తిని గీతయిక్కఱ్కఱ్. 24

అందుఁగూతుఁగుగీత యచ్చటికివచ్చిన నన్నుఁజూచి త్వరతో, అమ్మా ? అమ్మా ? అనికౌఁగిలించి కూర్చుండఁబెట్టికొనెను పిదపవృత్తాంతమం తయువిని యవియునిట్లనియెను. అమ్మా దీనికి నెడద నడలవలదు. ఎవరునిన్నెప్రమాణముచేసికొనక యిచ్చవచ్చినట్లాసురహృదయులై సంచరింపఁగలరో వారికీశ్వరుఁడె శాసకుఁడు ఆభగవంతుఁడె వారి నుద్దేశించి గీతయందానతిచ్చె.

తే. గీ. ఆర్యమార్గారులను నిరతాశుభులను
నన్నృతహింసాదిరతుల నాయధమనరుల
ఘోరసంసారముల హింసఁగూర్చు వ్యాఘ్ర
సింహముఖజాతులనె పుట్టజేయుమందు. 25

అని.

పురుషుఁడు—అభిలాషముతో, దేవీ ? నీయనుగ్రహమువలన నెఱుంగఁ గోరుచున్నాను ఈ యీశ్వరుఁడనవాఁడు, అని

ఉపనిషత్తు—కోపముతోఁబలె, తన్నెఱుంగని యంధతుల్యుని కేరు ప్రత్యుత్తరమీయఁగలరు.

పురుషుఁడు—సంతోషముతో, అవుర యీపరమేశ్వరుఁడాత్మయే ?

ఉపనిషత్తు—ఇదియిట్లెయవుఁగదా.

తే.గీ. నీకుభిన్నుండుకాఁడుసూ,నిత్యుఁడైన
పురుషుఁడీతండు నీవునాపురుషవర్య
కన్ననాన్యుండవా నీవనాదిమాయ
భేదమందితినది రవిబింబమువలె. 26

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

పురుషుఁడు—వివేకునితో, మహాత్మా ? దేవియుపదేశించినను జక్కఁగ నిశ్చయింపఁజాలను.

కం. భిన్నుండను దేహావ
చ్ఛిన్నుండను జననమరణశీలుండను నా
కెన్నడునీ దేవియనా
పన్నానందైకచిత్స్వభావంబెట్లో. 27

వివేకుఁడు—పదార్థముల యెఱుంగమివలన నీకీవాక్యార్థాజ్ఞానము.

పురుషుఁడు—ఆపదార్థజ్ఞానముకొఱకు నీవుపాయమానతిమ్ము.

వివేకుఁడు—ఇదిగోఁజెప్పెదను.

మ. ఇదితాఁగాననిమేను, ప్రాణము, మది, న్వీక్షించి వర్జించి, త్వం
పదలక్ష్యార్థమెఱుంగఁ దత్త్వమసి, సద్వాక్యమ్మునన్నాత్మలో
నుదితానందము దుర్భవాంధతమస ప్రోత్సారణమ్మన్వెలుం
గదిశాంతమ్మునన్తముద్దెలివి సత్యమ్మున్స్వయంభాతమా. 28

పురుషుఁడు—ఆనందముతో విన్నయర్థమంతయు నరయుచున్నాఁడు.

(తరువాతనిదిధ్యాసనము ప్రవేశించి పలికె.)

నిదిధ్యాసనము—పూజ్యురాలగు విష్ణుభక్తి దేవి నన్నాజ్ఞాపించె. ఎట్లన "అతిరహస్యమగు మాయభిప్రాయముపనిషద్వివేకులకుఁ దెలిపి నీవుపురుషునియొద్ద నుండునది అని (చూచి) ఇదిగో దేవి వివేక పురుషుల కనతి దూరముననున్నది. ఒద్దకేగెదను (చేరి ఉపనిషత్తు నుగూర్చి· ఆమెయె వినునట్లుగా) విష్ణుభక్తిదేవి సెలవిచ్చినది. ఎట్లన దేవతలు సంకల్పమె జన్మకారణముగలవారగుదురు· నేను ధ్యానమున నీవుగర్భిణివని యెఱింగితిని· నీకడుపునంగూరిరసంకల్పురాలగు విద్యయను కన్నియయును ప్రబోధచంద్రుఁడునున్నారు. అందువిద్య

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ను యోగజన్యయగు నాకర్షణవిద్యచే మనసునసంక్రమింపఁజేసి, ప్రబోధచంద్రునిఁ బురుషునకప్పగించి నీవును వివేకుఁడును నాయొద్ద కేతెంచునది" అని.

ఉపనిషత్తు—దేవి సెలవిచ్చినట్లె, యని వివేకునితో నెడలెను నిదిధ్యాసనము పురుషునిఁజేరుచున్నది. పురుషుఁడు ధ్యానముఁ గనుపఱుచుచున్నాఁడు.

(తెరలో) అవురవురా.

చ. బలితపువెల్గుదండల విభాసిల దిక్కులుమించువ్రాలె న
మ్ములుసెదరన్మనమ్మురవున్విదళించుచి దేసభృత్యుని
న్బలమునమోహుబ్రమింగివడి బాలతిరోహితయయ్యె, వీఁడెశ్రీ
విలసిలఁజేరుఁ బూరుషుని వేగమవేడ్కఁబ్రబోధచంద్రుఁడుఁ గా.

(తరువాతఁబ్రబోధచంద్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

ఉ. చెందినదేది! దూరముగఁజేసినదే! దుదయించెనేది! చే
టందినదేది! కూర్చినదియానెది! పొందినదేదివేరుపా
టిందిదియేదొలేనిదియయెప్పుడు నద్దెలివొందు యత్ప్రిభన్
డిందజగత్త్రియం,బతఁడనేమదితుండఁ బ్రిబోధచంద్రుఁడన్.

(నాలుగడుగులునడిచి) ఇదిగోఁబురుషుఁడు. ఈయనయొద్దకేగెదను) అట్లుజేసి. సామీనేఁబ్రబోధచంద్రుఁడను నమస్కరించుచున్నాను.

పురుషుఁడు—సంతోషముతో రమ్మ బాలకా! నన్నుఁగౌఁగిలించుకొనుము.

(ప్రిబోధచంద్రుఁడు అట్లానర్చుచున్నాఁడు.)

పురుషుడు—అనంతరముతో, ఓహోచీఁకటితుటుములు చెల్లాచెదరు చేయు తొలుసం జయమ్యె అగుఁగదా.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

చ. హతమొనరించి మోహతిమిరావరణముగ్ర, వికల్పనిద్ర ని
ర్ధుతముగఁ జేసి యెట్టకేఁడాకా దోఁచెబ్రిబోధసుధామరీచి,త
త్పతతవిభన్వివేకమతిశాంతులు శ్రీద్ధయమంబులోనుగా
సతేఁడసమస్తమీభువనమాపును నేహరినంచెఱింగితిక్.

మహానుభావురాలగు విష్ణుభక్తిదేవియనుగ్రహంబున నన్నివిధముల
ధన్యుఁడనైతిని.

ఉ. ఏనరుఁజేరఁబో, కడుగకేదియు, వాంఛఫలంబునందు లో
నూనక, పోవుచేవలనికొంండెను మూలకునొండె, శాంతత
న్బ్బానుచుశోకమోహభయముల్విడి, సంచితభావికర్మము
ల్వోనిడి,పొద్దువడ్డయెడలోగిలిగాముని నాదునిప్పుడే.

(విష్ణుభక్తి దేవి రంగముప్రవేశించి) సంతోషముతోఁజేరి . నిష్కంట
కుఁడవగునిన్ను జూడఁగంటిమిగాన బహుకాలమునకు మామనోర
ధములన్నియు సంపూర్ణములయినవిగదా.

పురుషుఁడు—దేవీ నీయనుగ్రహముననందరాని దేది (యనిపాదములంబ
డుచున్నాఁడు.)

విష్ణుభక్తి—(పురుషునిలేవనెత్తుచు) లెమ్మునాయనా? నీకింకనేమి యతి
శుభ మొనర్తును.

పురుషుడు—ఇంతకంటెను నాకెక్కువ మేలేమియున్నది, ఏల-

కం. బలమునవివేకుఁడరుల
నెలిచికృతార్థత్వమొందె నిరజస్కసము
జ్జ్వలసత్యచిత్సుఖమ్మగు
నెలవున నిలిపితివినన్ను నిష్ఠైతుదయక్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

అయిన నీభరతవాక్యము సత్యమగుఁగాక.

చ. కురియునుగాతకర్షకుల కోరికమీఱక వానలెప్పుడు,
న్నరపతులుర్విపాలన మొనర్తురుగాతమపాయదూరులై
పరములుమీపప్రసాదమునఁ బ్రహ్మమెఱుంగుట నిస్తమస్కులై
పరమమతార్తిపంకము భవంబనువార్ధిఁదరింతురుగావుతన్.

ఇది—శ్రీమద్ద్వివేదివంశమౌక్తిక శ్రీసోమనాథదేశిక ప్రసాదసమధిగత
తత్వశాస్త్రి సనామకన్యాపరిణేత్ర తాకుండి వేంకటాంతర్వాణిపుత్ర
సీతారామాగ్రజమయూర సూర్యశతక గంగాలహరీ
భామినీవిలాసాంధ్రీకర్తృ వ్యాసమూర్తిశాస్త్రిరచిత
శ్రీవ్యాసలింగేశ్వరార్పిత శ్రీకృష్ణమిశ్రప్రణీత
శాంతరసాసార ప్రబోధచంద్రోదయ
నాటకాంతిమ జీవన్ముక్తి నిరూపణ
నామక షష్ఠాంకాంధ్రము,
సర్వము సంపూర్ణము.

సుజనరంజనీ ముద్రాక్షరశాల, కాకినాడ 1911.

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

ప్రబోధచంద్రోదయము.

శుద్ధపత్రిక.

పుట.	బంతి.	ఒప్పు.
ముఖపత్రము	13	శ్రీ
1	9	మ్మ్రజ్జ
2	4	నటించు
	5	గోపాలుండు
	22	వచ్చినదానను
5	16	మచ్చరలఁబోలునపూర్వ
7	1	జ్వలతను
	4	తలఁపునిలఁ
9	12	అందఱు
10	10	కాముఁడహం
	13	నాకంటెఁబెద్ద
	16	స్వరసాత్యుద్ధత
	18	జెందదేలి
	24	అయ్యో
11	2	నీశు
12	7	తొయ్యలులను
	8	మనసు
13	15	భోగమ్ములఁగాని
	19	జిరా
14	1	గట్టువిడుపు
	5	లీడేజీనవి
	14	స్త్రీయాంథ్రికృత
16	6	భవిష్యత్థ్సినియర్ స్ఫు
	22	సన్న్యాసి
17	12	రోపవేశమునఁగుశాలి
	15	సన్న్యాసి
	22	వేల్పుఁ
18	17	ఊఱడించు
19	5	డగ్గఱు
	26	బరిత్యజించితిర్
20	6	కొనిసాంత్వముతో
21	5	నిన్నాఁడను
	6	వచ్చినాఁడను
	7	కిందఱిలోకము
	9	రాజధాని
	'1	గాశిరా
	13	ముట్టడించుటరా
	19	యసాధ్యను
22	9	యరుఁగుల్గఁడంబు
	11	రొల్లెదర్
23	16	తత్త్వములు
		పురుషార్థములు.
.4	8	కాంక్ష
25	11	మోహుఁడు.(చేరి)
	13	ఇదగోఁజా
		మొఱకుఁచున్నాఁడను
	17	కలికిమేలప్రతి
26	3	మాన్చి
	4	ఁబూన్చితినిందు
	6	పచరించుఁబౌరు
	12	పాఠనంబు
	15	ప్రబోధజన్మముకలుగు
27	9	విజిగీషులేమఱుట
	17	అసత్స్వాంగా
28	23	కామునివిడిచి

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

పుట.	బంతి.	ఒప్పు.	పుట.	బంతి.	ఒప్పు.
29	2	తర్వాతికార్యము	42	19	శాస్త్రవిషయ
30	5	ఘట్టంబుం	43	14	సర్వజ్ఞుఁ
	15	ర్తిభరితముల్ సదాచరణ		25	గనఁబర్చినాఁడను
31	3	తెలదోఁటలు	44	6	బదరజ్ఞనుతెల్ల
	5	కల్గినఁబోళమవార్త	45	23	న్మ్రలించు
	12	పితరయెవ్వఁడుగీటములం	46	9	కాపాలికుఁడా
		దుఖాశ్రితలిం	48	13	రోజలనశ్రిండల
34	1	దీనననుమాన	49	16	భృత్యుఁడనయినాఁడను
	7	ల్నడక్ జడనుపర్వఁగ	50	19	కల్లుతావి
	15	పుగఁ	51	21	త్తమరూపా॥సంప్రార్థనీ
	17	శరచ్ఛుభ్రాంశు		22	యమహాసిద్ధులు
	18	చిఱునవ్వ	52	18	కొన్నాఁడను
	22	బుట్టి	53	14	వినఁగంటిమి
35	5	నిభోరూ!	55	2	భైరవిమిశ్రింగకుండ
36	7	పడుచున్నాను	56	7	నన్నుఁగాఁగి
	10	ద్వివేది	57	14	దేఱినదానను
38	3	హానిఁజేయు	58	14	సారంబౌ
	4	ఇచ్చుటనచ్చుట		22	తత్త్వంబు
	9	నదు; ల్వనస్థ	59	22	సద్గంధ
	17	లంకనుదశాస్యుం	60	23	ములుకులు
			61	9	ద్వైపాయనో
39	2	ఏఁడీ		11	సశ్రివలాత్మల్చప
	12	గటికి		17	న్మ్రధువాసరమ్ముల్
	13	లంబుజ్వలంబుగానుండం			
	15	కావచ్చును	62	11	న్సైఁచు
	17	వీనిఁజూడ		12	పొగడికతో
	22	అర్హంతులకు		19	దాసిక్షమ
40	1	పరమార్థము	63	9	యమునిజేరుతు
	7	న్వలయునుదమతమదు	64	8	నేఁడును
	14	శ్రద్ధరంగముఁబ్రి		17	నీకొఁదద్వ
	17	ఊఱడుము		18	మద్వందఁగా
41	17	కెకుక-భూమిగృహ		20	నీకనార్జన
42	5	పదార్థములు		23	దాశ్రిఁచప్పళించు
	6	శుద్ధి॥లేఁడు॥కాఁబట్టి॥భిక్షు		24	రాబందుల్గశ్రిసించు

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

పుట.	బంతి.	ఒప్పు.
65	14	జైత్ర
66	12	భేరీ
	21	యారోహణమునసలం
67	9	వారాణసీ
	13	మలమేఘమ్ములమాడ్కిఁ
		బెకఁ ;
	22	ల్భ్రిమర॥న్నతించుచుర్
68	2	కృష్టాత్మ
	4	స్పదమా ముక్తికి. నిందు
		జాహ్నవిధరా
	15	సారథి
69	11	చీరుచుస్నేలవకర్తిమ్ములం
		గోటలర్
	13	దైత్యేంద్రునిం
	14	సంప్రేషితాకాల
	22	గరుణను
70	7	గంబమ్ములం
	10	లింపర్ఘనోరోజ పత్రా
		వళీ
	11	మ్ముల్విరాజిల్లు
	17	మణి
71	1	శ్రద్ధరంగము
	3	విరోధమున
	4	జాతంబగు కినుక
	7	యః యిక
	10	బంధులవినాశ
	16	గోయు
72	3	విడిచి
	5	అని. కానసే
	11	చున్నారు
	16	మెట్టిదో॥కుదుటఁ
73	8	విష్ణుభక్తి
	14	నాథమ్ములు
73	15	పెద్ద
	19	యిలుము
74	1	బెన్నత్త్ర
	2	ధ్వానముల్ భేరు
	14	మూడాటు
	16	ధారిణి
	18	ఘనసార
	23	సారాదు
75	1	తరువాతఁదరు
	3	మూడు
	12	నపుడేఁ
	16	తత్త్వ॥యర్థ
	21	బహుపథా
76	2	ఘవిదీర్ణోన్నత
		గల్భత్రి
	3	సవిచిత్రిత్రరసాస్ప గాం
		త్రి
	13	న్యాయాదిసహకృత
78	4	తెల్వి
79	19	భగవతీయడలుపెల్లునం
80	1	విత్తనమ్ములవలె
	23	రేఁపుచుఁ
81	13	ననువుపడదు.
83	14	న్ఠత్వా
	22	లాచరించు
84	12	సారులకుఁ
	20	స్థావార్ధి
85	10	గనుఁగొనునది
	20	సమధిగతతత్త్వ
86		షష్ఠాంకము
87	21	విడిచెను
88	12	న్న నుపనిషచ్చింతనె
90	3	దూఁక

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

పుట.	బంతి.	ఒప్పు.
90	16	నాఁగల్లోలములీవ్వడి
91	14	గూఁతురు
92	20	తెలివిఁబట్టి
	22	వినుండటంచవితథం
93	6	దల్లిరైనద
	9	పలుచు
	16	దాఁటించితిః
	17	తత్త్వమే మేనెఱుంగు
	19	పలుకనుదారి
94	2	మఁరురుచర్మాగ్ని సమి ద్ధృతమ్ముల జుహూను? జ్మ్రఖ్య
94	2	పాత్రిమ్ముల।ధ్వరములోస మములిష్టులుంబశులు నా సైఁబొండరీకాదులు।
	7	నాతత్త్వము
	12	కుకమాలినదిగా నున్నా ను
95	1	గర్మాప్యమా
96	1	నాతఁడరు
	3	శిథి
	9	తఁబూర్వ
	11	న్బలముంజెంది
	18	గనుఁగొని
97	3	భోక్తయుఁగాని
	11	మేలు మీమాంసక శిరో మణీ
97	15	సాక్షికడున్వెల్గెడు
98	2	దూషణమాత్ర
	3	యొక ర్త. యాత్మఁ
	6	అల్లై నేనుదత్త్వముల్
	13	హీనలు
	17	మాయాస్వప్నపాథ
	18	దోఁచున్న
	19	ద్రాఁదర్భశుక్తిరూ
	20	ప్యంబుఁబోలి॥ నందె చె డుఁ
99	3	శాలివిమర్శనము
	6	మోక్షముంజె
100	3	గూఁతు
	5	యదియు॥నెడఁద
	12	పుటఁజేయుచుండు
101	10	ఇది నేఁగాననిమేను,
102	18	అట్లునేసి
	22	ఆనందములో
103	5	మహానుభావురాలు విషు భక్తి
	12	నిన్నుఁ జూడఁగంటిమి గాన
	13	ధను
	16	యధికశుభ
104	2	గాతఁగర్షకుల
	7	తత్త్వ
	8	మయూరసూర్య

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 8110

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

Digitized By Siddhanta eGangotri Gyaan Kosha

CC-0. Jangamwadi Math Collection, Varanasi.

శ్రీ వ్యాసప్రణీతములు.

1 అనర్ఘరాఘవము ... ... 0-[illegible]-0
మురారినాటకమునకుఁ దెనుఁగు.

2 భామినీవిలాసము ... ... 0-[illegible]-0
పండితరాజశతకములకుఁ దెనుఁగు.

3 సూర్యశతకము ... ... 0-[illegible]-0
మయూరకవిసంస్కృతమునకుఁ దెనుఁగు.

4 ప్రబోధచంద్రోదయము 0-3-0
కృష్ణమిశ్రునాటకమునకుఁ దెనుఁగు.

5 ఋతుసంహారము 0-2-0
అచ్చ తెనుఁగు.

6 గంగాలహరి 0-1-6
పండితరాజకృతికిఁ దెనుఁగు.

వలయువారు
" ఆకుండి వ్యాసేశ్వరుఁడు
రాజమండ్రి
[illegible]పురం"
అని వ్రాసికొనవలయును.